PAGES.

Vol. X No. 4

28th July, 1972 (*Friday*) *6th Sravana*, 1894 *S. E*,

Oral Answer to Questions. .. 375

Short Notice Questions and Answers .. 407

Matter under rule 341 :

re : Ill-treatment of Girl students of Rosary Convent by the management 411

Presentation of Petition :

re : Non-sanctioning of H.R.A. etc., to college teachers of affiliated colleges in Telangana .. 413

Business of the House 414

Calling attention to matters of Urgent Public Importance :

re : Decision for the purchase of 'King Kothi' by the Housing Board 415

re : Non-payment of salaries to the employees of the 'Estate Establishment' in Nellore district .. 430

re : Prevalence of Malaria in certain places in Guntur district 431

Paper laid on the Table :

G.O. Ms. No. 706, Revenue (Endowment-III) Department, dated 26th July 1971 432

Paper laid on the Table in pursuance of rule 359 :

Letter No. R.S. 1/30/72-B, dated 15th June 1972 from the Secretary, Rajya Sabha together with (i) The Constitution (Twenty-eighth Amendment) Bill, 1972 (ii) Proceedings of Lok Sabha and Rajya Sabha. 432

Government Bills :

The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1972 (Passed) 432

Announcement :

re : Time limit for the receipt of amendments .. 470

Vol. X. No. 5

29th July 1972 (*Saturday*), *7th Sravan*, 1894, *S.E.*

Oral Answers to Questions 471

Short Notice Questions and Answers 525

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Thirty fourth Day of the Second Session of the

Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 23 th July, 1972.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker, Sri P. Ranga Reddy in the Chair.)

ORAL ANSWERS TO QUESTIONS

ABOLITION OF REFUGEE RELIF FUND ON CINEMA TICKETS

436—

*460 Q.—Sri M. Nagi Reddy (Gurajala):—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government have taken a decision to abolish the surcharge levied on Cinema Tickets in the name of Refugee Relief Fund;

(b) if so, the date from which the same will be abolished; and

(c) if not, the reasons for not abolishing the same?

The Chief Minister (P. V. Narsimha Rao):—(a) No, Sir.

(b) Does not arise.

(c) The Government of India have clarified that the levies imposed for raising revenues for relief of refugees will continue in 1972-73 in view of the fact that although a large number of refugees have returned to Bangla Desh, considerable amounts have still to be spent by the Government of India for their rehabilitation in Bangla Desh.

(శ్రీ ఎమ్.నాగిరెడ్డి:—సినిమా టికెట్స్‌మీదవేసే సెస్ అంతా బంగ్లాదేశంకిపయోగపడేటట్లు లేక ప్రభుత్వానికి చేరడానికి చాలా బదులుగా, మాల్ ప్రాక్టిసెస్‌తో అమ్ముకుంటున్నారు. ఎక్కువ భాగం కొంగ టికెట్స్ అంటే—తోపలికి పోయిన టికెట్స్ మరల బయటికి తీసుకువచ్చి యివ్వడం జరుగుతున్నది. బంగ్లాదేశ్‌కు ఉపయోగపడడంలేదు. చిన్న టికెట్స్ వారిమీద కూడ 10 పైసలు వసూలుచేస్తున్నది. అందుచేత యిది రద్దు చేయడానికి ఆలోచన చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—రద్దు చేయడానికి ఆలోచన లేదుగాని వారు చెప్పే పొరపాట్లు జరిగినట్లయితే వాటిని కట్టుదిట్టంగా జరగకుండా చూడడానికి ప్రయత్నం చేయవచ్చు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—కనీసం నేల టికెట్స్‌ను తగ్గించి గ్రేడెడ్ పద్ధతిమీద కుర్చీలు రిజర్వ్ వాటిమీద పెట్టడానికి ఆలోచిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇప్పుడు దీనిలో మార్పు చేసినాగాని అపార్థం చేసుకుంటారు. మంచిది కాదు. ఆ డబ్బు వారికి చెందేటట్లు, సరిగా వసూలు అయ్యేటట్లు అవకతవకలు జరగకుండా ఉండేటట్లు కట్టుదిట్టాలు చేసుకుంటాము.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—ఒక ఎమర్జెన్సీ సందర్భంలో చేశారు. ఇలాంటి పన్నులు సామాన్య ప్రజలమీద వేసేది దీర్ఘకాలంగా కొనసాగించడంవల్ల దానిమీద ఉండే అభిమానం కూడ తగ్గినట్లు అవుతుంది. అట్లా కాకుండా డబ్బు ఏదైనా యితరులమీద కొంత టాక్స్ వేయవచ్చు. సామాన్య ప్రజలమీద నిత్యం వేసే పద్ధతి పునరాలోచించి సరిచేస్తారా ?

Mr. Speaker :—How does the State Government come into the picture ?

Sri P. V. Narasimha Rao :—This was done at the instance of the Government of India. This is our own jurisdiction. We have written to the Central Government whether it is necessary to continue it hereafter. They have said that atleast till 1972-73 we will have to continue for the reasons already stated. So, it is not proper for us to tamper with it just now.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (గూడూరు) :—బంగ్లాదేశ్‌లో వారికి పునరావాసం కల్పించడానికి మనం ఎందుకు సహాయం కావాలి. మన దేశానికి వచ్చిన శరణార్థులను రక్షించడానికి పేదవారిమీద టాక్స్ వేయవచ్చుగాని తిరిగి బంగ్లాదేశ్‌కు పంపించాము, అక్కడ పునరావాసం కల్పించడానికిగాను యింకా కూడ టాక్స్‌లు వేయడం న్యాయమేనా ? ఈ విషయం కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు ఖచ్చితంగా అడగకూడదు ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఖచ్చితంగా వారు చెప్పిన భాషలో అడగడం మాకుయిష్టంలేదు. అది అడగడం మంచిదికూడకాదు. మేము అడిగాము. బంగ్లాదేశ్‌వారు ఎక్కడివారు అక్కడికి వెళ్ళిపోయారు గదా ? ఇంకా కొనసాగించడం అవసరమా ? దీనిని పునరాలోచించవలసిన అవసరం ఉన్నదా ? పునరాలోచించమంటారా ? అని అడిగాము. 72-73 వరకు, వారిపైన ఖర్చు యింకా మనది పూర్తికాలేదు. మనం వారికి అనేక విధాల యింకా సహాయం చేస్తూనే ఉన్నాము. ఇంతటితో అయిపోయింది అవడానికి లేదు. కాబట్టి దీనిని కొనసాగించడం మంచిది అని చెప్పారు.

శ్రీ పి. వి. కె. రావు (కాకినాడ) :—జోనల్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. అక్కడ బంగ్లాదేశ్‌వారు అక్కడికి వెళ్ళిపోయారు, వారికి మనం పన్ను వసూలు చేసి యివ్వడం అనేమాట మన ముఖ్యమంత్రిగారు రెయిజ్ చేశారా ? చెప్పారా ? ఇతర మంత్రులతో సంప్రదించారా ?

సంవత్సరం పొడుగునా పని కొరకడానికి చేసిన సహాయం అయితే అయి సరిపోయిందని భావిస్తున్నారా? ఇప్పటికి కరువు ఉన్నని ఆలోచిస్తున్నారా?

శ్రీ పి. వి. నరసింహారావు:—పనికి 11 రూపాయలు అయితే సరిపోదు. ఇది సగటు. ఈ లెక్క ఎట్లా సరిపోతుంది?

శ్రీ కోన ప్రభాకరరావు:—క్రాప్ వర్క్స్ నిలుపుదల చేయవలసిందిగా 26 వ తారీఖు ఆర్డర్ వేశారు. ప్రస్తుతం ఎక్కడా వర్షాలు లేవు అనే విషయం ప్రభుత్వానికి తెలుసునా? తెలిసినచో ఈ వర్క్స్ కంటిన్యూ చేయడానికి అడిషనల్ గా వర్క్స్ శాంక్షన్ చేయడానికి ఆలోచిస్తుందా?

శ్రీ పి. వి. నరసింహారావు:—మనం ఆ దశకే వస్తున్నాము. కొద్ది రోజులలో కేంద్ర ప్రభుత్వానికి వ్రాయవలసి ఉంటుందేమో రెండు మూడు రోజులలో వర్షాలు పడకపోతే. మళ్ళీ మనకు కరువు పరిస్థితులు ఆసన్నం అవుతున్నాయని వానికి వ్రాయాల్సి ఉంటుంది. దానిమీద చర్య తీసుకుంటాము.

Famine Relief Measures in Macherla Sub-Taluk

433—

* 1049 Q.—Sri M. Nagi Reddy:—Will hon. the Chief Minister be pleased to state:—

(a) whether the Govt. are aware of the fact that famine conditions are prevailing in Macherla Sub-taluq, Guntur District, due to drought;

(b) if so, the names of villages that are affected by famine condition; and

(c) the steps taken by the Govt. for providing famine relief in those villages?

The Chief Minister (Sri P. V. Narasimha Rao):—

(a) Yes, Sir. Drought conditions existed.

(b) A statement is placed on the Table of the House.

(c) Relief Works have been undertaken to provide employment to agricultural labour. Distress Taccavi Loans are being granted. Steps have been taken to relieve drinking water scarcity. Fair price shops were opened during 1971 to suppy subsidised Rice. Proposals for grant of remission of land revenue are under consideration

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

(Vide Answer to Clause (a) of L.A.Q.No. 451 (Starred) S.No. 437

LIST OF VILLAGES AFFECTED BY DROUGHT IN VINUKONDA TALUK DURING 1971-72

1. Remidicherla
2. Ayyannapalem
3. Gummanampadu
4. Garikapadu
5. Bommarajupalli
6. Kocherla
7. Vanikunta
8. Agnigundala
9. Mellavagu
10. Angadoor
11. Gudepalli
12 Chittapuram
13. Ipur
14. Puvvad
15. Mulakalur
16. Tripurapuram
17. Kondraprolu
18. Madamanchipadu
19. Perumallapalli
20. Talarlapalli
21. Vinukonda
22. Brahmanapalli
23. Surepalli
24. Duddapadu
25. Vittamrajupalli
26. Timmayapalem
27. Naragayapalem
28. Kondramutla
29. Dasullapalli
30. Uppalapadu
31. Venkupalem
32. Tellabadu
33. Veliatur
34. Vadlamgunta
35. Kanumulacheruvu
6. Gantlapalli
37. Perumpadu
38. Sankondapalem
39. Bollapalli
40. Narasarayanipalem
41. Chowtapalem
42. Koppukonda
43. Ravulpuram
44. Gandigantimala
45. Nayanipalem
46. Thana Anavaram
47. Andugulapadu
48. Sivapuram
49. Nuzendla
50. Chimmapuaram
51. Vetrayuni Appapuram
52. Pamidipadu
53. Kambhampadu
54. Putchanuthala
55. Inavolu
56. Mukkellapadu
57. Chintalacheruvu
58. Tangirala
59. Muthijapuram
60. Nelagangavaram
61. Peddavaram

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఈ స్టేట్ మెంట్ ప్రకారం 61 ఊళ్లు, దాదాపు తాలూకాలో మొత్తం గ్రామాలు కరువుకు గురి అయినట్లే వినుకొండ తాలూకాలో కనబడుతున్నది. వారికి పనులు కల్పించడానికి ప్రభుత్వం చేసిన సహాయం, ఎంత మొత్తానికి చేశారు ? ఏఏ పనుల క్రింద చేశారు ?

శ్రీ పి. వి. వరప్రసాదరావు :—ఈ తాలూకాలో 2,70,000 రూ.ది డిస్ట్రెస్డ్ తక్కావి యివ్వడం జరిగింది : Relief works to the tune of Rs. 9,17,200 were taken up for execution in drought affected areas toprovide employment to the agriculture labour.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—వినుకొండ తాలూకా జనాభా లక్ష పైన ఉన్నారు. రెండు లక్షల చిల్లర అప్పులు, 9 లక్షలు అంటే—మొత్తం 11 లక్షలు యిచ్చారు. లక్ష మందికి 11 లక్షలు యిస్తే మనిషికి 11 రూపాయలు యిచ్చారన్నమాట.

శ్రీ పి. వి. నరసింహారావు :—లేదు.

శ్రీ వంక సత్యనారాయణ (పెనుగొండ) :—బంగ్లాదేశానికి పోరాటం అయిపోయిన తరువాత కూడ సహాయం చేయవలసి వస్తే చేయవచ్చు. దానికో తప్పు ఏమి లేదు. బంగ్లాదేశ్ గురించి పోరాటం ఆయ్యేవరకు రుపాయను వేస్తామని ప్రామిస్ చేశాము పబ్లిక్‌గా, కాబట్టి అలాగా. పెంట్రల్ గవర్నమెంటు చెప్పినది. రాష్ట్ర గవర్నమెంట్ చెప్పినది. ఇప్పుడు సామాన్య ప్రజలమీద పడుతున్నది. మనం యితరత్రా సహకారం చేయవచ్చు గాని సామాన్యప్రజలమీద రుపాయను ఆపుచేయడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచించను ?

శ్రీ పి. వి. నరసింహారావు :—పోరాటం అయ్యేవరకు చేస్తామని ఎక్కడా అనలేదు. ఇది పాస్ కాకపూర్వమే పోరాటం అయిపోయింది. ఆ 14 రోజులు యుద్ధం అయిన తరువాతనే మనం యిది పాస్ చేశాము. పోరాటం ఎన్నాడు అయిపోతే అనాడు అపుతాము అనేమాట ఎన్నడూ చెప్పలేదు. ఆ ఉద్దానం లేదు. పోరాటం సందర్భంలో మనం వారికి సహాయం చేయవలసి ఉంటుంది. మనం కలెక్టు చేసిన ఎన్.డి.ఎఫ్. అంతా పోరాటం అయిపోయిన తరువాతనే. ఇప్పటికి చెక్స్ వస్తున్నాయి. మనం పంపిస్తూనే ఉన్నాము. అందుకని పోరాటానికి దీనికి ఈ విధంగా ముడిపెట్టడం కాదు. పరిస్థితులు మారినాయి కాబట్టి యింకా దీనిని కొనసాగించడం అవసరమా, 72-73 వరకు కొనసాగించడం అవసరం అని చెప్పారు.

DROUGHT RELIEF MEASURES IN VINUKONDA TALUQ.

437 —

*851 Q.—Sri M. Nagi Reddy :—Will hon. the Chief Minister be pleased to state

(a) the names of villages in Vinukonda taluk, Guntur District which were affected by drought in the year 1971-72; and

(b) the relief measures under taken by the Government for the drought affected villages ?

The Chief Minister (Sri P. V. Narasimha Rao):—(a) A statement in placed on the Table of the House.

(b) Drought Relief Works have been undertaken to provide employment to agricultural labour. Distress Taccavi Loans have been granted. Steps have been taken to relieve the drinking water scarcity Fair Price Shops were opened during the period from August, 1971 to December 1971 for supply of subsidised rice. Proposals for grant of remission of land revenue are under consideration.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

VIDE ANSWER TO CLAUSE (b) OF L.A.Q. No. 1049 (STARRED) S.No. 438

LIST OF VILLAGES AFFECTED BY DROUGHT DURING 1971-72 IN MACHERLA SUB-TALUK

1. Nagulavaram
2. Koppunur
3. Kothapalli.
4. Obulesunipalli
5. Dharmavaram
6. Durgi
7. Darvemula
8. Mutyalampadu
9. Rayavaram
10. Atmakur
11. Kolagutla
12. Mutukur
13. Polepalli
14. Potlaveedu
15. Uppalapadu
16. Veldurthy
17. Srigiripadu
18. Gottipalla
19. Kaadlagunta
20. Gundlapadu
21. Mandadi
22. Ratnamallipadu
23. Damerapadu
24. Kottapullareddipuram

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ప్రభుత్వం దయతలచి శిస్తులు ఆపుదల చేసినా, లాండ్‌మార్ట్‌గేజ్ బ్యాంక్‌వారు యింటిలో ఉన్న పశువులను కూడ జప్తు చేస్తున్నారు. అది ఆపుదల చేస్తారా ?

ఇప్పటికే వర్షాలు లేవు. వర్షాలు రావాలని తిరుపతి కూడ పోయి వచ్చి కష్టపడుతున్నారు, బోడిగుండు కూడ చేయించుకొని. వర్షాలు వచ్చే దాకా అయినా రిలీఫ్ వర్క్స్ కంటిన్యూ చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—వర్షంకోసం నేను ఏమో చేస్తున్నానంటున్నారు. నేను ఏమి చేయలేదు. వర్షం కొరకు మనమందరము కలిసి ఏమైనా చేయవలసి ఉంటే ఒక రిజల్యూషన్ పాస్ చేద్దాము. లాండ్‌మార్ట్‌గేజ్ బ్యాంక్ సంగతి నాకు తెలియదు. నేను కనుక్కుంటాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఆ మినిష్టర్‌గారికి యిచ్చాను. అక్కడి వారు మాకు గవర్నమెంట్‌కు సంబంధం లేదు. మేము చేసేది చేసేదే అని ఆంటున్నారు. బత్తిన సుబ్బారావుగారు వ్రాసినాగాని వారు ఒప్పుకోవడం లేదు. కాబట్టి ముఖ్యమంత్రి గారు జోక్యం కలుగజేసుకోవాలి.

శ్రీ పి. వి. నరసింహారావు :—నేను కనుక్కుంటాను. లోన్ వీయర్స్ అని లోన్ కలెక్షన్స్ కూడ దీనిలో కలిపినట్లు నాకు జ్ఞాపకం అసలు వారికి స్పెసిఫిక్‌గా యిచ్చారో లేదో నేను కనుక్కుంటాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—వారిదగ్గర మంచి ఉత్తరం వచ్చినా కూడ మేము ఆపేది లేదు అన్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు :—వారి పరిస్థితి యిందుకు భిన్నంగా ఉంటుంది. వారు కమక వసూలు చేయటపోతే మళ్ళీ యివ్వలేదు. ప్రైవేట్‌బ్యాంక్ నుంచి వచ్చేది రాదు. ఈ పరిస్థితులన్నీ ఉంటాయి. కనుక నేను కనుక్కుంటాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—ముఖ్యమంత్రిగారు యూ ఎర్. ఎం. ఏస్ విషయం కనుక్కుంటాము అన్నారు. వారు నా ఏరియాలో కూడ మెషిన్స్ ఎత్తుకుపోయారు; గరువులు ఎత్తుకుపోయారు; ఫామిలీస్‌తోసహా ఎత్తుకు పోయి ఆ బ్యాంకుల దగ్గర పెట్టేశారు; అక్కడ వారు ఉపనాసాలుంటున్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రిగారు వెంటనే గట్టి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—నేను తెలుసుకుంటాను.

RELIEF TO THE FIRE VICTIMS OF HARIPALEM

439—

*1053 Q.– Sri M. Nagi Reddy:—Will hon. the Chief Minister be pleased to state ;

(a) whether a fire accident occurred in the month of May 1972 at Haripalem, Yalamanchili Tq. Visakhapatnam Dt.,

(b) if so, the particulars of the loss of life and property sustained in the said accident; and

(c) the steps taken by the Government to provide relief to the victims ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇందులో ముందు మేము పంపించిన ఆన్సర్ ఏదోరకంగా వున్నది. దానిని నేను మార్చాను. మొదట పంపించినప్పుడు ఆన్సర్ ఫ్లాట్‌గా 'నో' అని వచ్చింది. తరువాత విషయాలు కనుక్కుంటే ఏప్రిల్ 25 వ తేదీన జరిగినదని వచ్చింది. అందువల్ల దానిని మార్చాను. (a) A fire accident occured on 25th April 1972 and not in the month of May as mentioned in the question.

(b) 273 residential houses and 48 extensions were gutted. Two pesons died. There was no loss of cattle.

(c) An amount of Rs. 15 050 was sanctioned by the Collector of Visakhapatnam towards cash relief to 271 victims at the rate of Rs. 50 each and to 48 victims at the rate of Rs. 25 for reconstruction of the gutted houses. As this was a major fire accident causing substantial damage to the village a special grant of Rs 1,000 was sanctioned by the Collector as per G.O. 521 Revenue dated 22-4-60. For distribution of clothing to the poor and worst affected victims a special amount of Rs 200 was sanctioned for disbursment to the surviving family members of the two deceased from within the funds available with the Collector.

శ్రీ యం. నాగిరెడ్డి :—ఇప్పుడు మన ప్రభుత్వం ఇట్లా తగలబడిపోయినవారికి వంద రూపాయలు యిస్తామని అంటున్నదిగదా. వారికి యాభై రూపాయలే యిచ్చారు. ఒకవేళ అది అంతకుముందే జరిగినా, యిప్పుడయినా మిగతా యాభైరూపాయలు యివ్వడానికి చర్య తీసుకుంటారా ? ఇద్దరు చనిపోయారు. వారికి చెరొక రెండొందల రూపాయలు అంటున్నారు. అది పంచిపెడతారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—చేస్తాం.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్నం-2) :—మే లో కాలిపోతే బాగానే వుంది. మే కి ముందు కాలిపోయిన వారు దురదృష్టవంతులు. ఆ జి ఓ ను కూడ యీ సంవత్సరం నుంచి ఎవరయితే ఎక్కువ నష్టానికి గురి అయినారో వారికి.....

మిస్టర్ స్పీకర్ :—అడిషినల్ రూ. 50 లు యివ్వడం విషయం కన్సిడర్ చేస్తామన్నారు.

శ్రీ పి. సన్యాసిరావు :—అక్కడ కాగితం యిచ్చినప్పటికి, ఆ డేట్ కాకముందు యిస్తామన్నప్పటికి, యింతవరకు కలెక్టరు ఆఫీసులో యాక్షన్ తీసుకోలేదు.

Ill-Health due to Cement Dust

410—

* 514 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether the Government are awa e of the fact that the Cement dust coming from Ramakrishna Cement Factory at Macherla is spreading over the entire town and causing ill-health to the public of the said town:

(b) whether the Government will get the matter examined atleast now; and

(c) whether the Government will take suitable action against the management of the said factory to control dust ?

The Minister for Health and Medical (Sri Mdoh Ibrahim Ali Ansari) :—(a) No, Sir.

(b) & (c) Instructions have been issued to the Director of Medical and Health Services to get the matter investigated by the concerned District Medical and Health Officer if it is considered that the cement dust is causing ill-health to the public, to initiate action under Section 4 of the Public Health Act to abate the nuisance.

శ్రీ యం. నాగిరెడ్డి :—ఇది చాలా రోజులనుంచి ప్రభుత్వంవద్ద కరెస్పాన్ డెన్స్‌లో వుంది. ఎప్పుడడిగినా యిదే జవాబు చెబుతున్నారు. ఈ సిమెంట్ డస్టు—రైల్వేకాలనీ, పి. డబ్ల్యు. డి. కాలనీ, ఆర్ట్సు అండ్ సైన్స్ కాలేజీ వీరంతా కూడా కిటికీలు తలుపులు వేసుకుని వుండవలసిందే. యింకోరకంగా వుండడానికి వీలులేకుండా వుంది. బిల్డింగ్సుపై రెండు మూడంగుళాల మందం డస్టు పేరుకుంటున్నది. ఎంత ఇన్ హెల్త్ చెప్పడానికి వీలులేదు. ఇప్పటికైనా తీవ్రమైన చర్యలు తీసుకుంటారా ?

Sri Mohd. Ibrahim Ali Ansari :—We have already addressed the D. M. S. to take necessary action if it is found that it is creating a health hazard.

శ్రీ యం. నాగిరెడ్డి :—If it is a fact అంటున్నారు. ఇది ఫాక్టు. రైల్వే, పి. డబ్ల్యు. డి., ఆర్ట్సు కాలేజి, రెండు మూడంగుళాల మందాన డస్టు పేరుకుంటున్నది. తలుపులు తెరవడానికి వీల్లేదు.

శ్రీ మహమ్మద్ ఇబ్రాహిం-అలి అన్సారీ:—హెల్తు విషయంలో ఇన్‌జూరియస్‌గా వున్నదని లేదు, హెల్తు ఇన్‌జూరియస్‌గా వుంటే మేము యాక్షన్ తీసుకుంటాము.

KABARASTHAN (GRAVE YARD) TO MUSLIMS OF GANDHIGRAM, ETC. VILLAGES

441 —

* 590 Q.—Sri P. SanyasiRao :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether the muslims residing in the villages of Gandhigram, Malkapuram and Sriharipuram etc., of Visakhapatnam Municiptlity have submitted any representations to the District Collector requesting to provide a grave yard (Kabarsthan) ;

(b) whether any site has been selected for the provision of the Kabarsthan ;

(c) if not, the reasans for the delay ?

Sri Mohd. Ibrahim Ali Ansari:—(a) No, Sir. But a Memorandum signed by some Muslims living around Malkapuram and Gajuwaka was presented to the Tahsildar, Visakhapatnam.

(b) Land in S. No. 43/1 of Pedagantyada has been selected for this purpose, but it may not be possible to provide the site as a burial ground as it is required for a road leading to the site of the Visakhapatnam Steel Plant.

(c) Does not arise.

శ్రీ పి. సన్యాసిరావు :—వారు ఎక్కడ పాతి పెట్టాలి ? చచ్చిపోయినవారికి కూడ స్థలం చూపించకపోతే ఎట్లా ? స్టీల్‌ప్లాంట్ గురించి యివ్వడానికి వీలేదు అంటున్నారు. బ్రతికివున్నవారికి ఇళ్ళ స్థలాలు ఎట్లాగూ చూపించలేకపోతున్నారు ; చచ్చిపోయినవారికి మూడడుగుల స్థలమయినా చూపించలేరా ?

శ్రీ మహమ్మద్ ఇబ్రహిం-అలి అన్సారీ :—చచ్చిపోయినవారికి, వేరే బాగా చూపిస్తే కన్సిడర్ చేస్తాం.

శ్రీ పి. సన్యాసిరావు :—ఇది చాలా ముఖ్యమైన విషయం. మొత్తం అయిదారువేల కుటుంబాలు వున్నాయి. హిందువుల దగ్గరగాక, వారికి వేరేచోట ఉండాలి. స్మశానం వారికి స్వర్గం. మంత్రిగారు కూడ ముస్లిములే. వారి వారి గురించి కూడా మంత్రిగారు ఎందుకు ఆలోచించరు ? వారు అక్కడ పాతిపెట్టనివ్వరు. అయిదు మైళ్ళదూరం తీసికెళ్ళాలి.

శ్రీ మహమ్మద్ ఇబ్రాహిం-అలి అన్సారి :—వేరే బాగా ఎక్కడయినా చూపిస్తే కన్సిడర్ చేస్తాం.

శ్రీ పి. సన్యాసిరావు :—రెండు మూడు జాగాలు చూపించాము. స్టీల్ ప్లాంటు రావడానికి అయిదు సంవత్సరాలు పడుతుంది. ఈలోగా అక్కడ పూడ్చి పెట్టడానికి ఆ స్థలం ఎందుకు యివ్వగూడదు ?

శ్రీ మహమ్మద్ ఇబ్రాహీం-అలి అన్సారీ :—అది యివ్వడానికి వీల్లేదు. వేరే జాగా చూపిస్తే కన్సిడర్ చేస్తాం. ముస్లిమ్స్ కూడ అక్కడ ఎక్కువగా లేరు.

శ్రీ పి. సన్యాసిరావు :—మంత్రిగారు ఆ ప్రాంతం చూడలేదు. అక్కడ మొత్తం అయిదారువేల కుటుంబాలు వున్నాయి.

మిస్టర్ స్పీకర్ :—ఆల్టర్‌నేటివ్ సైట్ చూపిస్తే వారు ఫిన్‌ఎన్ చేస్తామంటున్నారు. మీరు ఆల్టర్‌నేటివ్ సైట్ చూపించామంటున్నారు.

Sri Mohd. Ibrahim Ali Ansari: They pointed out a particular survey number, that is 43/1; it is coming under the road which is proposed to the Steel Plant. If any alternative site is pointed out we will certainly consider.

Mr. Speaker :—Who should point out?

Sri Mohd. Ibrahim Ali Ansari:—They will have to point out because they want a particular area.

Mr. Speaker :—You can ask the authorities to find out an alternative site.

Sri Mohd. Ibrahim Ali Ansari :—I will do it, Sir.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—స్మశానాల శాఖ కూడా ఇబ్రహీం అలి అన్సారీగారికి యిచ్చారా ?

(జవాబు లేదు)

A. G's Staff Working in Pay and Accounts Office

442—

*1317 Q.—Sri A. Sreeramulu (Eluru) :—Will the hon. Minister for Finance be pleased to state :

(a) the categorywise number of employees of the Office of the Accountant General working on deputation in the Pay and Accounts Office, Hyderabad ;

(b) their percentage in the total strength of the Pay and Accounts Office ; and

(c) the total amount of deputation allowance paid to them during 71-72.

The Minister for Finance (Sri A. Bhagwanta Rao) :- (a) Categorywise number of employees:

(i)	Asst. Pay & Accounts Officers	3
(ii)	Superintendents	30
(iii)	Upper Division Clerks	201
(iv)	Lower Division Clerks	71
(v)	Peons	4
	Total :	309

(b) 59%.

(c) The total amount of deputation allowance paid to them during 1971-72 is Rs. 35,054 50 paise.

REDUCTION OF PUNISHMENT TO THE PRISONERS DURING SILVER JUBILEE OF INDEPENDENCE

443—

* 1507 Q.—Sarvasri P. Sreerama Murthy (Nagarikatakam) and Ch. Parasurama Naidu (Parvathipuram):—Will the hon. Minister for Home be pleased to state:

(a) whether the State Government is considering to reduce the punishment of the prisoners in Andhra Pradesh in connection with the celebrations of Silver Jubilee of Indian Independance on 15-8-1972;

(b) whether the State Government is also considering to reduce the term of imprisonment of the prisoners (who are undergoing punishment) in connection with the Centenary Celebrations of Sri Tanguturi Prakasham Pantulu; and

(c) whether the State Government is also considering to reduce the term of punishment of prisoners in connection with the Centenary Celebrations of Sri Aurvindo?

The Minister for Home (Sri V. Krishnamurthy Naidu):—(a), (b) and (c) No, Sir.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—ప్రకాశంగారు ముఖ్యమంత్రి అయినప్పుడు మొత్తం ఖైదీలనందరినీ విడుదల చేశారు—ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు, కిమీసం, ఆయన శతజయంతి ఉత్సవాలన్నప్పుడు—ఆయనపై ఎంతో ప్రేమాభిమానాలు ఒలకబోస్తున్నారు పేదికలపైన; ఆచరణలో ఎందుకిట్లా చేస్తున్నారు?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:—ఈ ప్రశ్నపై నేను యిదివరకు అన్సర్ చేశాను. మీకు తెలుసు—దీనికొక కమిటీ వుంది—ప్రకాశంగారి సెంటినరీ సెలెబ్రేషన్స్ కొరకు ముఖ్యమంత్రిగారు చేర్‌మన్‌గా వున్నారు. ఆ కమిటీ నుంచి రికమెండేషన్స్ ఏమీ యింతవరకు రాలేదు. రెండవది—ఇండిపెండెన్స్‌డే సిల్వర్ జూబిలీ గురించి—యిది ఆలిండియా లెవెల్‌లో తీసుకోవలసిన పాలసీ. ఆలిండియా లెవెల్‌లో ఏమైనా తీసుకుంటే దానిని ఫాలో అవుతాం.

శ్రీ వై. వెంకట్రావు (పేమూరు):—ఇది చాలా ముఖ్యమైన విషయం. నాగార్జునసాగర్ వాటర్స్ రిలీజ్ చేసినప్పుడు, చాలా సందర్భాలలో ఇచ్చారు. ఇప్పుడు కూడ చాలా లాంగ్‌టర్మ్ అండర్‌గో అయిన వారి విషయం కన్సిడర్ చేయవచ్చుమ గదా. ఆరబిందో సెంటినరీ, ప్రకాశం సెంటినరీ చాలా జరుపుకుంటున్నాం. ఈ సందర్భంలో తప్పనిసరిగా కన్సిడర్ చేయాలి. తిరిగి రికన్సిడర్ చేసి, ఆలోచన చేస్తారా

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:—కమిటీ నుంచి ఏమయినా రికమెండేషన్స్ వస్తే తప్పకుండా కన్సిడర్ చేస్తాం.

Sri Ch. Parasurama Naidu :—It is a common practice on Independence Day to grant some sort of compassion to the prisoners. So, will the Chief Minister kindly consider this matter? Prakasam Centenary Celebrations and also 25th year of Independence both of them are syncronised and it is a matter of joy for all the people of And'ra Pradesh. Let the Chief Minister allow the prisoners also, those who are not charged with violent charges, share the joy

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఆగస్టు 14వ తేదీన మిడ్‌నైట్ సెషన్ పెట్టాలనికూడా మన ముఖ్యమంత్రిగారికి ఉద్దేశం ఉన్నది. ఇక్కడ మనం సమావేశం అయ్యే సందర్భంలో అక్కడ ఖైదీలను విడుదల చేయడమో, శిక్ష తగ్గించడమో ముఖ్యమంత్రిగారు సానుభూతితో పరిశీలించి ఒక ప్రకటన చేస్తే బాగుంటుందని నేను అర్థిస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—8 రోజులక్రితం నేను యీ విషయం తెచ్చాను. లెటర్సుకూడా ఖైదీలనుంచి వచ్చినవి—వారికి అందజేశాను. ఆ ఖైదీల నుంచి, వారి భార్యలనుంచి, రిలేటీవ్స్ నుంచి ప్రతిదినమూ లెటర్సు వస్తున్నాయి. వారు వేడుకొంటున్నారు. ఏదో పొరపాటులు చేసినవారు యీ నాడు వారు రియలైజు అవుతున్నారు. పెద్దపెద్ద డాకూస్‌నే వదిలిపెడుతున్నాము. వీరు ఏదో పొరపాటు చేశారు కాబట్టి—ప్రకాశం పంతులుగారు వారి హయాములో రెండువేల మందిని ఒక్కనాడే వదిలినట్లుగా కూడా మనకు తెలుసు. ముఖ్యమంత్రిగారు ఇంత కఠినంగా ఉండడం మంచిదికాదు. ఒక స్త్రీగా, మదర్లీ ఎఫెక్షనుతో నేను వారిని కోరుతున్నాను—ప్రకాశంగారి సెంటినరీ జరుపుకున్నాము, స్వాతంత్ర్య రజితోత్సవం చేసుకొంటున్నాము—కాబట్టి వారిని విడుదల చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker:—In view of the Lady's request, are you going to say any thing?

Sri P. V Narasimha Rao :—Number of Lady prisoners in the State is not very much. About Male prisoners, we shall consider at the appropriate time.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—నేను ఒక్క లేడీస్ గురించే కాదు, మేల్ మెంబర్సు గురించికూడా చెప్పాను.

Forcible Collections from the Ryots by the Forest Department Employees

444—

*765 Q.- Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Forests be pleased to state :

(a) whether the Government are aware of the fact that the employees of Forests Department, instead of giving permits, are forcibly collecting Rs. 20/- per baron from the ryots, who are growing tobacco in Bhadrachalam agency, for getting the dried wood from the forest which is required for curing tobacco in barons;

(b) if so, the action taken by the Government thereon ; and

(c) whether the Government will take necessary steps, atleast in future for issuing permits to bring tae dried wood?

The Minister for Forests (Sri S. Suryanarayana Raju):—(a) No, Sir.

(b) Does not arise.

(c) According to the existing system, fuel required by Tobacco barns is supplied through the Forest Contractors' Agency. No provision exists in the Rules for supply of fuel direct to the Tobacco barans from Reserved Forests and hence the question of issuing permits by the Forests Department does not arise.

ఎ. తెలియదు.

బి. ఉత్పన్నం కాదు.

సి. ప్రస్తుతం ఉన్న వ్యవస్థ ప్రకారం పొగాకు బారెన్సుకు కావలసిన ఇంధనం అటవీ కాంట్రాక్టర్సు ద్వారా సరఫరా చేయబడుతున్నది. రిజర్వు అడవుల నుంచి పొగాకు బారెన్సుకు నేరుగా ఇంధనం సరఫరా చేయడానికి ప్రస్తుత నియమాలలో లేదు. అట్టి అవకాశం లేదు. అందువల్ల అటవీశాఖ పర్మిట్సు జారీ చేసే విషయం ఉత్పన్నం కాదు.

(శ్రీ ఎం. నాగిరెడ్డి :—ఇతర పద్ధతులద్వారా ఫారెస్టు డిపార్టుమెంటు నుంచి ఎంతైనా తెచ్చుకోవచ్చు. కానీ ఎండు కట్టె తెచ్చుకోడానికి పర్మిట్ యిచ్చేటట్టయితే వారికి చౌకగా ఉంటుంది. ఎండుకట్టె తెచ్చుకోడానికి పర్మిట్స్ యిస్తారా?

(శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—రిజర్వు అడవులనుంచి పొగాకు బారెన్సుకు ఎండుకర్ర సరఫరా చేయడానికి నియమావళిలో ఎట్టి అవకాశంకూడా లేదు. అందు చేత అటవీ శాఖ సిబ్బందితో బారెనువారికి పర్మిట్స్ జారీచేయించే విషయం ఉత్పన్నం కాదు. భద్రాచలం ఉత్తర, దక్షిణ డివిజనుల రెండింటికీ పొగాకు బారెనులకు మొత్తం సీజనుకు బారెను ఒక్కంటికీ 15—20 టన్నుల ఇంధనం కావలసివుంటుంది పై అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని భద్రాచలం డివిజనులో 11 ఇంధనముల కూప్పు దక్షిణ డివిజనులో 5 ఇంధనముల కూప్పు కేటాయించబడినాయి. ఈ కూప్పు నుంచి పొందిన ఇంధనాన్ని కాంట్రాక్టరుల సంస్థ బారెనుదారులకు సరఫరా చేస్తుంది. వేలంలో పాటలు తీసుకొనే కాంట్రాక్టరులు ఒప్పందంలోని 7 వ షరతు క్రింద బారెనుదారులకు కర్ర సరఫరా చేయవలసివున్నది. పై పద్ధతి సంతృప్తికరంగా పని చేస్తున్నందువల్ల ఎట్టి మార్పు అవసరమని భావించడం లేదు. రక్షిత దృష్ట్యా బారెనుదారులకు అడవులనుంచి ఎండు కర్ర తీసుకొనిపోవడానికి పర్మిట్సు జారీ చేయడం వాంఛనీయం కాదు.

(శ్రీ ఎం. నాగిరెడ్డి :—వాంఛనీయం అవుమన్నా, కాదన్నా, ప్రభుత్వానికి డబ్బు రావడం లేదు కానీ ఫారెస్టు డిపార్టుమెంటువారు కాజేస్తున్నారు. వీరు కట్టె తెచ్చుకుంటున్నారు. కాల్చుకుంటున్నారు. అందువల్ల పర్మిట్సు యిచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—వారు జనరలుగా మాట్లాడితే లాభంలేదు. ఫలానవారు ఫలానవిధంగా తెచ్చుకుంటున్నారు అని చెబితే శిక్షిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఫలానివారని మేము ఎట్లా చెప్పాలి? మాకు తెలియదు. ఆయన పదవిలో వున్నారు కాబట్టి వారికే తెలియాలి. ఫారెస్టు నుంచి ప్రతిదినం కట్టెపోతున్న సంగతి ఆయనకు కూడా తెలుసు. ఫలాన మనిషి అని చూపించడం మా డ్యూటీయా? ఆది వారి డ్యూటీ.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—నేను లంచాలు తీసుకొనేవారిని పట్టుకోడానికి ఉండ లేదు. గౌరవసభ్యులకు కూడా ఆ బాధ్యత ఉన్నది కనుక ఏ ఆఫీసరు ఎవరి దగ్గర లంచం తీసుకున్నారో చెప్పమని వారికి మనవిచేస్తున్నాను.

BURNING OF FOREST ON BHADRACHALAM ROAD

445—

*142 Q.—Sri D. Venkatesam (Kuppam):—Will the hon. Minister for Forests be pleased to state :

(a) whether it is not a fact that the entire Forest at Bhadrachalam Road is being cut and burnt as charcoal all along the road; and

(b) whether prior permission was obtained for burning the forest for charcoal from the D. F. O., concerned ?

Sri S. Suryanarayana Raju:—(a) No, Sir.

(b) Does not arise.

ఎ. లేదు.

బి. ఉత్పన్నం కాదు.

SITE FOR CONSTRUCTION OF HOUSES AT MADDILAPALEM

446—

*625 Q—Sri M. Nagi Reddy:—Will the hon. Minister for Housing and Accomodation be pleased to state:

(a) whether it is a fact that the Housing Board has decided to provide 100 acres site to the Visakhapatnam Town Planning Trust at Maddipalem for the construction of houses;

(b) if so, whether the site has been acquired;

(c) the number of houses proposed to be constructed in each type of category; and

(d) the probable date by which the construction work will be completed ?

The Minister for Housing and Accomodation (Sri L. Laxman Das):—(a) No, Sir. But it was decided that 100 acres of land aequired

by Town Planning Trust, Visakhapatnam at Maddilapalem will be handed over to Housing Board for construction of houses at Visakhapatnam by the Housing Board.

(b) The site has been acquired by Town Planning Trust and possession of the said land has not been given to Housing Board yet.

(c) The following are the particulars of houses for construction :

(A) Low Income Group Houses :

(1) 482 houses for economically Weaker Sections of the Society.

(2) 525 houses for Low Income Group.

(B) Middle Income Group Houses :

(1) 376 Independent houses.

(2) 106 Flats (ground and first floor one unit).

(d) This scheme is under preparation and it proposed to finance the scheme by obtaining loan from Housing and Urban Development Corporation Ltd., New Delhi. The work will be started at Maddilapalem after the scheme is approved by the Housing and Urban Corporation and loan assistance sanctioned.

శ్రీ పి. సన్యాసిరావు :—టౌను ప్లానింగు ట్రస్టు గజం ఎంతకు కొన్నారు? ఇప్పుడు యివ్వవలసినవారికి ఏ రేటు ప్రకారం యిస్తున్నారు?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—లాభం లేకుండా—టౌను ప్లానింగు ట్రస్టుకు ఎంతకు కిట్టిందో అంతే తీసుకుంటున్నాము.

శ్రీ పి. సన్యాసిరావు :—అదే సూత్రం అందరికీ ఎందుకు వర్తింపచేయకూడదు? ఇప్పుడు యిచ్చేవారికి కొన్న ధరకే యిస్తున్నామని చెప్పారు. టౌను ప్లానింగు ట్రస్టు గజం 3—4 రూపాయలకు కొని 18 రూపాయలకు ఆమ్మినట్లుగా మాకు తెలుసు. కొన్నధరకే యితరచోట్ల కూడా యిస్తే ప్రజలకు లాభసాటిగా వుంటుంది కదా. అందరికీ యీ సూత్రం ఎందుకు అమలు చేయలేదు?

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—స్థలం కొని దానిని డెవలప్ చేసి ఆ ఖరీదు దానిపైన వేసి అమ్ముతున్నారు. అందులో లాభం తీసుకోవడంలేదు.

MAKING PERMANENT OF THE LABOURERS OF RAMAKRISHNA CEMENT FACTORY, MACHERLA

447—

*330 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Labour be pleased to state :

(a) the number of casual or temporary labourers working in Ramakrishna Cement Factory, Macherla, who have not been made permanent, through they worked for 240 days in a year ;

(b) whether the workers Union of Ramakrishna Cement Factory has submitted any petition to the Labour Department requesting to make them permanent ; and

(c) if so, the steps taken by the Government ?

The Minister for Labour (Sri T. Anjaiah):—Sir, answer to (a) (b) and (c):—The Ramakrishna Cement Factory workers Union is not a recognised Union. The Ramakrishna Cement Employees Union, in their Letter dated 1-6-72 raised a demand of confirmation of 28 workers. The Management are considering the demand. Even though the workers are yet to be confirmed, they are reported to be getting all the statutory benefits like Provident Fund, a year's contribution bonus, etc.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— మంత్రిగారు చెప్పిన సమాధానం సరైనది కాదు. 240 రోజులకు సంబంధించి కన్సిడర్ చేస్తున్నాం అన్నారు కాని అది చాలా రోజులుగా ఉంటున్న విషయం. అక్కడ వేటిని అమలు చేయడం లేదు. ఇప్పుడైనా అమలు చేసేట్లు వెంటనే పర్మనెంటు అయ్యేట్లు చర్య తీసుకుంటారా ?

శ్రీ టి. అంజయ్య :— మంచిది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—వేజి బోర్డు నిర్ణయాలు కాని ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్ క్రింద వచ్చేవి కాని అక్కడ సక్రమంగా అమలు కావడం లేదు. ప్రభుత్వం వారు వెంటనే ఆలోచించి కాసన సభ్యులతోను ట్రేడ్ యూనియన్ నాయకులతోను అక్కడ పరిస్థితులు ఎట్లా ఉన్నాయో విచారించడానికి ఒక కమిటీ ఏర్పాటు చేస్తారా ?

శ్రీ టి. అంజయ్య :— అది కూడా మేము ఆలోచిస్తున్నాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి : పర్మనెంటు చేయాలంటే ఎన్ని సంవత్సరాలు పనిచేయాలి ?

శ్రీ టి. అంజయ్య :—కొన్ని ఫ్యాక్టరీలలో ఒక సంవత్సరం కొన్ని చోట్ల రెండు మూడు సంవత్సరాలు ఉంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న వారినే 240 రోజులు పని చేస్తే పర్మనెంటు చేయకుండా ఉన్నప్పుడు ఈ విధంగా ప్రైవేటు వారికి చెప్పడానికి ప్రభుత్వానికి మోరల్ రైట్ ఏమి ఉంది ?

శ్రీ టి. అంజయ్య :—వాటర్ వర్క్స్, బిల్డింగ్స్‌లోని కొంతమంది వర్కర్స్‌ను కవ్‌ఫరం చేయాలని చెప్పాం. అక్కడ ఉండే ఆఫీసర్లు ఒప్పుకున్నారు. కొంత మంది వర్క్ చార్జెడ్ అని సంవత్సరాల తరబడి ఉంటున్న వారున్నారు. దీనిని పాలసి మాటర్‌గా తీసుకుంటాము.

VENKATAGIRI CLUSTER SCHEME

448—

*281 Q.—Sri Nallapareddi Sreenivasul Reddi:—Will the hon Minister for Power and Women Welfare be pleased to state ;

(a) reasons for the abnormal delay in electrifying the villages under Venkatagiri Cluster scheme in Nellore District;

(b) when will Gollapalli, Nernoor and Kommaneturu be electrified under this scheme; and

(c) the steps taken by Andhra Pradesh State Electricity Board to speed up the work of electrification of all villages under Venkatagiri cluster scheme?

The Minister for Power and Women welfare (Smt. B. Jayaprada):-

(a) Out of 77 villages programmed under the cluster scheme for Venkatagiri taluq, Nellore district 45 villages were electrified upto the end of 1971-72. The scheme was phased for a period of 4 years and the execution of works was taken up only in 1971-72 after receiving the first instalment of loan in that year is such there is appreciable progress in execution of the scheme and there is no delay in electrifying the villages.

(b) Gollapalli, Nernoor and Komaneturu villages are tail end villages of the feeder and hence they cannot be taken up unless the enroute villages are electrified. However those villages are expected to be electrified during the current financial year.

(c) In order to speed up the electrification of villages under the Venkatagiri scheme, a sub-station at Venkatagiri was energised on 31-8-1972.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఆ 22 గ్రామాలను మార్చి లోపల పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తారా ;

Smt B. Jayaprada :—It is phased over 4 years. It is being taken up and Rs. 36 lakhs has been spent on that. The remaining villages have to be taken up in a phased programme of four years.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఆ 22 గ్రామాలకు ఎంత డబ్బు ఖరు చేయబోతున్నారు ;

శ్రీమతి బి. జయప్రద :—మొత్తం ఖర్చు రు. 89.78 లక్షలు తీ మీ-ముకు.

శ్రీ ఒ. వెంకట సుబ్బయ్య (వెంకటగిరి) :—అగ్రికల్చర్ కనెక్షన్స్ ఇచ్చే టప్పుడు చాలా ఆలస్యం చేస్తున్నారు. ఎగ్రిమెంటు ఐన తరువాత బిల్లు వెంటనే కూడా రావడం లేదు. ప్రభుత్వం ఏమైనా వలహాలు ఇస్తారా ;

Smt. B. Jayaprada :—I will make a note of it.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—క్లస్టర్ స్కీమ్ కిందఎలక్ట్రిసిటీ ఇచ్చిన చోట్ల వీధిలైట్లు వేసి వదలి వేస్తున్నారు. అగ్రికల్చర్ లోడ్స్ ఎందుకు ఇవ్వడం లేదు ?

శ్రీమతి బి. జయప్రద :—వీధి లైట్లు చేసి మా ని వే యు వే దు. As per the date available, services covered are—3,750 domestic 12,050 commercial; 75 industrial 2,100 agricultural and 15,000.

శ్రీమతి టి. ఎన్. అసమూయమ్మ (తంబల్లపల్లి) :—క్లస్టర్ స్కీములు రాయలసీమలో కొన్ని చోట్ల శాంక్షన్ ఐనవి అక్కడ ఒక గ్రామానికి 30-40 హామ్లెట్స్ ఉంటాయి. మైన్ విలేజికి ఎలక్ట్రిసిటీ ఇచ్చి తరువాత రివెన్యూ విలేజికి వెళ్ళిపోతున్నారు. అందువల్ల 40 హామ్లెట్సున ఎత్తుకోడం జరగడం లేదు. అటువంటి హామ్లెట్స్ విషయం కూడా ఆలోచిస్తారా ?

శ్రీమతి బి జయప్రద :— చెకప్ చేసినప్పుడే hamlets are also getting included. I do not know how it has happened and any way, I will get it verified.

TRANSPORT OF LIQUOR

449—

* 191 Q—Sri D. Venkatesam :—Will the hon. Minister fo Excise be pleased to state :

(a) whether it is a fact that the liquor manufactured in the Government distillaries was transported to various centre in the State through private agencies during 1965 to 1971;

(b) if so, the names of those agencies and the rate allowed pe K. M. to those agencies; and

(c) whether this policy was not followed during 1967-68 if so the reasons therefor ?

The Minister for Finance deputised the Minister for Excise and answerd the question (Sri A. Bhagavantha Rao):—Yes, Sir. Liquor was transported to various centres in Telangana area through private agencies during the Excise years 1965-66 to 1967-68 and till the end of November, 1968 in the year 1968-69.

(b) A statement is placed on the table of the House.

(c) The above policy was followed during 1967-68 also.

STATEMENT SHOWING THE NAMES OF AGENCIES AND THE RATE ALLOWED PER LITRE TO THOSE AGENCIES

(Vide answer to clause (b) of the L.A.Q. No. 191 (Starred) S. No. 4497)

District	Year 1965–'66	
	Name of the tenderer whose tender accepted.	Approved commission of B. L. on the liquor quantity fixed for the District
1. Nizamabad	Sri L. Prakash Lingam	2 paise
2. Medak	,, L. Prakash Lingam	1 Paise for 61 ltrs.
3. Mahboobnagar	,, Bansi Prasad	1 paise for 255 ltrs.
4. Hyderabad	,, D. Shankaraiah	2 paise
5. Warangal	,, Gopilal	5 paise
6. Khammam	,, Chagenlal	½ paise
7. Nalgonda	,, M. Satyanarayana	1 paise for 255 ltrs.
8. Karimnagar	,, B. Balaiah & ,, M. Baza Goud	7 paise
9. Adilabad	,, K. Rangaiah	1 paise for 10 ltrs.
	YEAR 1966–67	
1. Nizamabad	Sri V. Santaiah	1 paise for 325 ltrs.
2. Medak	,, P. Sreeramulu	1 paise for 451 ltrs.
3. Mahboobnagar	,, Sham Rao	1 paise for 617 ltrs.
4. Hyderabad	,, Y. Baburao	1 paise for 617 ltrs.
5. Warangal	,, P. Jagannadham	1 paise for 100 ltrs.
6. Khammam	,, D. Ramulu	1 paise for 302 ltrs.
7. Nalgonda	,, K. Narasimhulu	1 paise for 617 ltrs.
8. Karimnagar	,, M. Satyanasayana	1 paise for 11 ltrs.
9. Adilabad	,, C. Ramaiah	1 paise for 200 ltrs.

(1)	(2)	(3)
	YEAR 1967-68	
1. Nizamabad	Sri J. Pentaiah	1 paise for all ration
2. Medak	,, A. Srisailam	1 paise for 328500 Lts
3. Hyderabad	,, Shankar	1 paise for 152878 Lts.
4. Mahboobnagar	,, K. Janardhan Rao	1 paise for 570437 Lts.
5. Warangal	,, P. Damodar	1 paise for 595009 Lts.
6. Khammam	,, J. Antilal	1 paise for 801000 Lts.
7. Nalgonda	,, M. Shankariah	1 paise for 571796 Lts.
8. Karimnagar	,, K. Prahlad Rai	paise for 180000 Lts.
9. Adilabad	,, K. Rangaiah	aise for whole ration
	YEAR 1968-69	
1. Nixamabad	Sri Ahmed	1 paise for 570143 Lts.
2. Medak	,, Ahmed	1 paise for 324951 Lts.
3. Hyderabad	,, Narsingh Bhan Singh	1 paise
4. Mahboobnagar	,, L. Prakash Lingam	1 paise for all ration
5. Nalgonda	,, L. Prakashlingam	1 paise for all ration
6. Khammam	,, M. Ramanarsiah	1 paise for whole ration
7. Warangal	,, V. Subba Rao	1 paise for 630789 Lts.
8. Karimnagar	,, M. Satyanarayana	2 paise
9. Adilabad	,, D. Tirupataiah	1 paise for 856356 Lts.

Government entrusted transport, storage and supply of liquor to the shop keepers in the districts of Telangana area with effect from 1-12-1968 to the Chief Executige Officer, Government Power Alcohol Factory who was incharge of transport till e end of August, 1971.

శ్రీ డి. వెంకటేశం :—ప్రైవేటు ఏజన్సీకి ఇచ్చినట్లు స్టేట్‌మెంటు పెట్టారు. 1-12-68 నుంచి చీఫ్ ఇంజనీరుగారికి ట్రాన్స్‌పోర్టు సిస్టం ఇచ్చాము. ప్రైవేట్ ఏజన్సీకి ఇచ్చిన దానిలో లాభం ఉందా ? చీఫ్ ఇంజనీరుగారికి ట్రాన్స్‌పోర్టు ఇచ్చిన దానిలో లాభమైనదా ?

శ్రీ ఎ. భగవంతరావు :—చీఫ్ ఇంజనీరు కాదు. Chief Executive Officer Government Power Alcohol Factory వారికి 1968 నుంచి అప్పగించాము. తరువాత ప్రభుత్వమే తీసుకున్నది. ప్రవేటు ఏజన్సీకి ఇచ్చినందు వల్ల లాభమా, ఇందువల్ల లాభమా అంటే ఆ ఫిగర్స్ ఇక్కడ లేవు.

శ్రీ డి. వెంకటేశం :—తెలంగాణా ఏరియాకు ఈ ఏర్పాటు చేసారు. ఆంధ్ర ఏరియాకో ఏమైనా ప్రైవేటు ఏజంట్సుకు ఇచ్చారా ? లేక చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకే ఇచ్చారా ?

శ్రీ ఎ. భగవంతరావు :—ఇది తెలంగాణాలోనే వచ్చింది. ఆంధ్రలో 1970 లో ప్రొహిబిషన్ స్క్రీవ్ ఐనచనుకుంటాను. స్క్రీవ్ ఐన తరువాత 1971 నుంచి ప్రభుత్వమే తీసుకున్నది.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—స్టేట్‌మెంట్‌లో అయిదవ ఐటంలో వరంగల్లుకు సంబంధించి Gopilal అనే కంట్రాక్టరుకు 5 పైసలు కమిషన్ ఇస్తున్నట్లు ఉంది. ఆదిలాబాదుకు సంబంధించి బజాగోడుకు 7 పైసలు ఇస్తున్నారు. మిగతాపి మూడు పైసలు అట్లా ఉన్నవి. ఎందుకు ఇంత తేడా వచ్చింది ?

శ్రీ ఎ. భగవంతరావు :—ఆ కమిషన్ ఎట్లా నిర్ణయించారో, ఎందుకు ఎక్కువ ఉందో, ఇన్‌ఫర్మేషన్ లేదు.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :—చాలా దూరాలకు ట్రాన్స్‌పోర్టు చేస్తున్నప్పుడు క్లీన్ కాకుండా పాడు కాకుండా డైల్యూట్ కాకుండా ఉండడానికి ఏమి స్టెప్స్ తీసుకున్నారో తెలియజేస్తారా ?

శ్రీ ఎ. భగవంతరావు :—ప్రవేటు ఏజన్సీలకు ఇస్తేవే ఆ రకంగా జరుగుతుందనే అభిప్రాయంతో ప్రభుత్వమే ఈ పనిని తీసుకున్నది.

Sri Ch. Parashuram Naidu:—Even in Government agency, కొన్ని ప్రికాషన్స్ ఎక్కడైనా అవసరం. వల్లిక్ అండర్‌టేకింగ్స్‌లో కూడా ఫెయిల్యూర్స్. మాల్‌ప్రాక్టీసెస్ లేకపోలేదు. ఏమి ప్రికాషన్స్ తీసుకుంటున్నారు ?

Sri A. Bhagavantha Rao :—We have strictly instructed the officers not to resort to any kind of these mal-practices. If there are any such things, we will certainly take action.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అధ్యక్ష. వల్లొండ జిల్లాలో సత్యనారాయణ అనే వ్యక్తి ఒక పైనకు 250 లీటర్లు ట్రాన్స్‌పోర్టు చేయడానికి అంగీకరించడం ఎట్లా అతనికి రెమ్యునరేటివ్ అవుతుంది ? పవ్వంతో కాంట్రాక్టు తీసుకున్న దానికి కారణం ఏమిటి ?

శ్రీ ఎ. భగవంతరావు :—నష్టంతో తీసుకున్నారనుకోవడం లేదు. యాజ్ పర్ ది అగ్రిమెంట్ బిట్వీన్ ది పార్టీస్ అండ్ ది ఎక్సయిజ్ డిపార్టుమెంట్ ఈ రేట్స్ ఫిక్సప్ చేశారు.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధనపేట) :—ఒక పైసకు 255 లీటర్లు సప్లయి చేయడానికి ఏ విధముగా వీలవుతుంది ? లారీ ఎట్లా రెమ్యూనరేటివ్ అవుతుంది ? కామన్ సెన్సుతో ఆలోచిస్తే అది పాసిబుల్ కాదు. అడల్టరేషన్‌కు ఒప్పుకున్నట్లా ?

Sri A Bhagavantha Rao :—It is an agreement between the private agency and the Excise department.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అగ్రిమెంట్ అయినా రెమ్యూనరేటివ్ కావాలి కదా ?

శ్రీ ఎ. భగవంతరావు :—లాభమో నష్టమో తేల్చుకోవలసినది అగ్రీడ్ పార్టీస్. ఇక్కడ మనం క్వశ్చన్ చేయడం ఎందుకు ?

శ్రీ వి. శ్రీకృష్ణ :—వచ్చే నష్టాన్ని పూడ్చుకునేందుకు అడల్టరేషను చేస్తున్నారా ?

మిస్టర్ స్పీకర్ :—ఇది ట్రాన్స్‌పోర్టుకి కదా ?

శ్రీ వి. శ్రీకృష్ణ :—ట్రాన్స్‌పోర్టు కిట్టుబాటు కాకుండా టరమ్సు అఫ్ ది అగ్రిమెంట్ చేసినప్పుడు అడల్టరేషన్ తప్ప ఎట్లా వీలవుతుంది ?

Sri A. Bhagavantha Rao :-There is a presumption that he may have to resort to illicit practices. I don't deny that it is the reason why the Governmenet has taken.

మిస్టర్ స్పీకర్ :—ఒకటి అర్థం కాకుండా ఉంది. ఒక పైసాకు 10 లీటర్లు, ఒక పైసాకు 3 లక్షల చిల్లర లీటర్లు అన్నారు. ఏమిటది ?

Sri A Bhagavantha Rao :-I have gone through all these things. I could not find any thing in the explanatory note supplied to me.

M. Speaker :—So, you are in the same difficulty.

Sri A. Bhagavantha Rao :—Yes, Sir.

శ్రీ టి. పురుషోత్తమరావు :—మంత్రిగారు వాటిని అనుమతిస్తున్నారా ?

(జవాబు యివ్వలేదు.)

శ్రీ డి. వెంకటేశం :—ఖమ్మంలో అరపైసకే 255 లీటర్లు తీసుకువెళ్ళుతున్నారన్నారు. ప్రభుత్వం మాల్ ప్రాక్టీసులను చెక్ చేయడానికి ఏమి చేశారు ? ప్రభుత్వం స్వయంగా దీనిని తేకవ్ చేసినప్పుడు ఎలా మాల్ ప్రాక్టీసులను చెక్ చేస్తారు ?

శ్రీ ఎ. భగవంతరావు :—ఏదయినా మన వ్యాపారం చేస్తున్నప్పుడు బాగానే చేస్తున్నామనే ప్రిజంప్షన్ ఉంటుంది. పెంటు పప్పంటు బాగా ఉందని సర్టిఫికేటు యివ్వడంలేదు. అటువంటివి జరిగితే స్ట్రిక్టుగా యాక్షను తీసుకుంటాము.

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ :—ఆర్.టి.సి. బస్సులలో చెక్ చేయడానికి ఆఫీసర్సు మధ్యలో చెక్ చేస్తుంటారు. అదే విధముగా దీనిని చెక్ చేయడానికి అరేంజిమెంట్సు ఉన్నాయా ?

Sri A. Bhagavantha Rao :—I take the information and find out what is necessary.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షి, పారాను ఒక చోటనుంచి మరొక చోటికి తీసుకుపోతున్నప్పుడు మధ్యలో క్రాగకుండా తీసుకుని వెళతారా ?

శ్రీ డి. వెంకటేశం :—ప్రాక్టికల్‌గా చూస్తున్న విషయం చెబుతున్నాను. ఇండియన్ ఆయిల్‌వారు పెట్రోలు పంపించేటప్పుడు దానిలో క్రమంగా కిరసినాయిల్ కలిపినందువల్ల చివరకు వచ్చేసరికి ఆఖరు బంకులో కిరసనాయిలే ఎగుబతుంది. ఆదే విధంగా యిక్కడ కూడా జరిగితే క్రాగేవారి హెల్తు పాడవుతుంది. కనుక అడల్టరేషను జరగకుండా చూస్తారా ?

శ్రీ ఎ. భగవంతరావు :—క్యాబినెట్ సబ్‌కమిటీ ఆన్ ఎక్సయిజు ఉంది. దానిలో I will see that this matter is thoroughly discussed and necessary action taken.

శ్రీ సి. వి. కె. రావు :—క్రాగేవారు పాడయిపోకుండా చూస్తారా ?

(జవాబు లేదు.)

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షి, క్రాగేవారి ఆరోగ్యం పాడయినా ఫరవా లేదుకాని దీనిలో బ్లాకు మార్కెట్టు పెంచాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా ?

శ్రీ ఎ. భగవంతరావు :—లేదు. ఎందుకుంటుంది ?

శ్రీ వి. శ్రీకృష్ణ :—ప్రభుత్వం ట్రావ్‌పోర్టు చేకవ్ చేసినప్పుడు ప్రయాణీకులు వారికి యిచ్చిన దానికంటె లాభసాటిగా ఉందా లేదా ?

శ్రీ ఎ. భగవంతరావు :—పబ్లిక్ కమిటీలో ఈ విషయం కూడా రెఫ్యూ చేసి లాభం పొందడానికి ఏమి చెయ్యాలి అనేదాని గురించి we take a decision about it.

FILLING UP OF TEACHERS'S VACANCIES IN MANGALAGIRI SAMITHI

150—

*986 Q.—Sri V. Krishna :—Will the hon. Minister for Education and Cultural Affairs be pleased to state :

(a) whether 15 vacancies of Teachers posts occured in Mangalagiri Samithi due to the retirement of teachers in June 1971;

(b) whether the Director of Public Instruction sent instructions not to fill up the posts ;

(c) whether such vacancies occur red in other Samithies in the State; and

(d) whether the Government has taken any decision so far to fill up such vacancies?

The Minister for Home deputised the Minister for Education and answered the question (Sri V. Krishnamurthy Naidu):—
(a) Yes, Sir.

(b) Instructions not to fill up the posts were issued by Government and not by the Director of Public Instruction.

(c) Yes, Sir.

(d) Yes, Sir.

శ్రీ వి. శ్రీకృష్ణ :—పోస్టు ఫిల్‌అప్ చేస్తున్నారో లేదో పరిశీలిస్తున్నారా; వేకెన్సీస్ అన్నీ కూడా ఫిలప్ చేస్తున్నారో లేదో పరిశీలిస్తున్నారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—ఫిలప్ చేయాలనే డైరక్షను మొన్న మొన్ననే యిచ్చారు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఒక సంవత్సరం వేకెన్సీస్ ఉండికూడా అట్టేపెట్టారు. కాండిడేట్స్ వెయిటింగ్ లిస్టు ఉంది. వేకెన్సీస్ ఎప్పటికప్పుడు ఫిలప్ చేస్తున్నారో లేదో రిపోర్టు తెప్పించుకుని పర్‌స్యూ చేస్తున్నారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—రిజెర్వు కావడంవల్ల మొట్టమొదట వేకెన్సీస్ అరైజ్ అయినటువంటివి 37 సెకెండరీ గ్రేడు పోస్టులు, 359 హయ్యరు గ్రేడు పోస్టులు. వీటిలో 74 హయ్యరు గ్రేడు ఫిలప్ అయినవి. మిగతావి ఫిలప్ కావడం లేదు. వాటిని ఫిలప్ చేయాలని ఆర్డర్సు యిస్యూ అయినవి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—కేవలం యిన్‌స్ట్రక్షన్సు యివ్వడం కాదు. ఒక సంవత్సరం వేకెన్సీస్ అట్టేపెట్టారు. అందుచేత మాండేటరీగా చెప్పి ఎప్పటికప్పుడు రిపోర్టు తెప్పించుకుని పర్‌స్యూ చేస్తున్నారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—కొంత డిలేకు కారణం ఏమిటంటే సూపర్‌యాన్యుయేషన్ పీరియడును 55 సంవత్సరాలనుండి 60 సంవత్సరాలు చేయాలని టీచర్స్ కొంతమంది రిట్ పెటిషన్ వేసినారు. అది ఉన్నంతవరకు కొంత స్టాగ్నేటు అయినది. రిట్ పిటిషను తరువాత సూపర్‌న్యూమరరీ పోస్టు క్రియేటు చేయండి తెలంగాణానుండి కొంతమంది వచ్చినారు. తరువాత ఎప్పుడైతే రిట్ పిటిషన్సు డిస్మిసు అయినవో అప్పుడు అరైజ్ అయిన వేకెన్సీస్‌ను ఫిలప్ చేసి పర్‌ప్లస్ టీచర్స్ అందరిని రెగ్యులర్ వేకెన్సీస్‌లో ఫిలప్ చేసి మిగతా ఉంటే ఆ వేకెన్సీస్ డి.ఇ.ఓ. పర్టిఫికేట్సు తీసుకుని ఫిలప్ చేయడానికి పర్మిషను యివ్వడం జరిగింది.

శ్రీ వై. వెంకటరావు :—అధ్యక్ష, ఇది మంగళగిరి సమితిలోనే కాదు. అన్ని సమితులలో వేకెన్సీస్ చాలా ఉన్నాయి. విద్యాబోధన పొందడానికి స్టూడెంట్సు కూర్చోవడమే గాని బోధించడానికి టీచర్సు లేరు. స్ట్రెంగ్తు ఉన్నచోట కూడా 1-2

టీచర్స్‌తో గతుపుతున్నారు. విద్య కుంటుపడుతున్నది. అందుచేత వేకెన్సీస్‌ను ఫిల్ చేయడానికి యిన్‌స్ట్రక్షన్స్ యిస్తారా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—చెప్పకుండా యిస్తాం.

ఆఖరికు ఒక క్లాజులో మూడు సంవత్సరాలలో ప్రాజెక్టు పూర్తి కాకపోతే పూర్తి కాకపోవడానికి ప్రభుత్వానిదే బాధ్యత అని రుజువైతే 25 పర్సంటు, 55 లక్షలు కాష్ ఇస్తాము అన్నారు. ఈ విధంగా ఏ కంట్రాక్టరుకైనా ఇవ్వడం ఉంటుందా? ఈ విధంగా ప్రభుత్వం డబ్బు కంట్రాక్టర్లకు ధారాదత్తం చేసి ఈనాడు నాగార్జునసాగరు ప్రాజెక్టుకు ఎలాట్‌మెంట్ మూడున్నర కోట్లు కోత పెట్టారు. దీనిని సమగ్రంగా దృష్టిలో పెట్టుకోవాలి. గుండ్లకమ్మ ఎక్విడక్టు క్రింద 82 లక్షలైతే, ఎక్సెస్ మూడవ వంతు ఐతే, ఎన్ని లక్షల దుబారా ఐనదో చెప్పమనండి. గోదావరి బారేజికి సంబంధించి ఆఫీసర్లను ట్రాన్స్‌ఫర్ చేసారు. ఇంక్వైరీ ఉంది. 35 లక్షలకు లెక్క చెప్పమనండి. పరిశ్రమల డిపార్టుమెంటు గురించి చెప్పాను అనుకోండి. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కార్పొరేషను క్రింద రెండు లక్షలు తిన్నారు. మొన్ననే బైటపడింది. రికార్డు మొత్తం దొరక్కుండా చేసి ప్రభుత్వమునకు చిక్కకుండా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అడ్డం వచ్చిన ఆఫీసరును తొలగించడానికి ప్రయత్నం జరుగుతోంది. మొత్తం ఎంత నష్టమైనదో పరిశీలించండి. ఖాదీ బోర్డుకు 67 లక్షలు బకాయి లున్నాయి. వసూలు చేయరు. ఇంకా 27 లక్షలు తిరిగి వారికి ఇస్తారు. ఎంతమంది తిన్నారో? మంత్రులు, కాంగ్రెసు అధినేతలు, వారి బంధువులు, చుట్టాలు పక్కాలు — ఎన్నికలలో వారి వారి నియోజక వర్గాలలో ఎంతెంత ఖర్చు చేసారో చెప్పమనండి. అబ్కారీ బకాయిలు 7 కోట్లు ఉంది. దానిని వసూలు చేయండి. ఎలక్ట్రిసిటీ విషయం చెబుతాను. గరివిడి వద్ద రెండు కంపెనీలు ఉన్నాయి. సిస్టర్ కన్‌సర్న్స్. మంత్రిగారు సమాధానం చెబుతూ 24 లక్షలకు 4 లక్షల ఇన్‌స్టాల్‌మెంటు ఎత్తివ్వను తీసుకుని మిగతాది పేజ్డ్ ప్రోగ్రాంలో వసూలు చేసుకునేట్లు కనెక్షను ఇచ్చాము అన్నారు. 108 లక్షలు బాకీ ఉందని హైకోర్టులో క్లెయిం చేసిన తరువాత అది ఏ విధంగా 24 లక్షలకు దిగిపోయిందో బోర్డువారిని చెప్పమనండి. ఒకటిన్నర కోట్లు మరొకరు బాకీ ఉన్నారు. లక్షలపైన ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఎంతమంది బాకీ ఉన్నారో లెక్క తీయండి. వాటి వసూలు చేయండి. ఇక 28 పర్సంటు పిల్‌ఫరేజి. పిల్‌ఫరేజి లేకుండా జాగ్రత్త పడితే, టాప్ హెవీ ఎడ్మినిస్ట్రేషను తగ్గిస్తే, ఎంత మిగుల్చు కోగలమో చూడండి. పంట పండించుకునే రైతుకు, దీపాలు పెట్టుకునే వారికి, చిన్న పరిశ్రమల వారికి పెంచి మొట్టికాయలు మొట్టి వసూలు చేయవలసిన అవసరం ఏమిటి? ఇప్పటికే వారి బిరుపు తడిసి మోపైదై క్రుంగి పోతున్నారు. రిపైరైన సూపరింటెండెంటుపైన లీగల్ ఎడ్వైజరుపైన దుబారా మానుకోవాలని చెబుతున్నాము. కో-ఆపరేటివ్ స్టోర్సు విషయం అదొక పెద్ద భారతం. ప్రతి సంవత్సరం జరుగుతున్నది. చెప్పుకుంటే సిగ్గు. రూ. 1,20,00,000 లు డిస్ట్రిక్టు మార్కెటింగ్ సొసైటీలు 18 లక్షలు, 16 లక్షలు తినేశారా లేదా. మూడు సంవత్సరాలమీది ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దానిమీద ఎంక్వయిరీ చేశారా? యాక్షను తీసుకున్నారా. రీ-రైట్ చేశారా. ఇవన్నీ లెక్క వేసుకున్నప్పుడు రైతులమీద వేయవలసిన అవసరం కనిపించదు. ఇటువంటి దుబారా నివారించకుండా పోషకుల్లు తరహా సమాజ నిర్మాణం. దళిత జాతుల సముద్ధరణ ఇలాంటి కబుర్లు చెప్పడం వట్టి బూటకం తప్ప మరొకటి

కాదు. అన్నింటికంటె వికృతంగా ఉన్నది రాఫెల్స్. ఇక్కడ చర్చకు వచ్చింది. 4 లక్షల రూపాయలను రీ–రైటు చేయడానికి శక్రెటరీ, ఐ. ఎ. యస్. ఆఫీసరును అప్పాయింట్ చేసే అతడు ఫైలు పూర్తిచేసి రీ–రైటు చేయడానికి ప్రయత్నం చేస్తుంటే ట్రాన్స్‌ఫరు చేసి 4 లక్షల రూపాయలను భక్షించి ప్రభుత్వ కుమ్మక్కుతో చేసిన దానిని లెక్క వేస్తే ఏ రకంగా దుర్వినియోగం అవుతున్నదో తెలుస్తుంది. ఈ దుబారా తగ్గిస్తే ప్రజలమీద పన్నులు వేయవలసిన అవసరం కనిపించదు. ఆహార సమస్యమీద చౌక డిపోలు 10 లక్షలు పెట్టి ప్రతి గ్రామానికి ఆహార పదార్థాలు సప్లయి చేయాలి. రైతులకు కల్తిలేని ఎరువులు సక్రమంగా సరఫరా చేయాలి. డ్రాట్ కండిషన్సు ఉన్న ప్రాంత ప్రజలను ఆదుకోవాలి. వెనుకబడిన రాయలసీమ, తెలంగాణా, శ్రీకాకుళం విశాఖ ప్రాంతాలకు సహాయం చేయాలి. నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయడానికి పరిశ్రమల నిర్మాణం జరగాలి. ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలి. కరప్షను మీద చాలా జాగ్రత్తగా బందోబస్తుగా ధైర్య సాహసములతో ప్రభుత్వం వ్యవహరించి ఈ డబ్బు చక్కగా రాబట్టుకోగలిగితే రాష్ట్రంలో అభివృద్ధికి కావలసిన డబ్బు వస్తుంది. సామాన్య ప్రజల మీద పన్నులు వేయవలసిన అవసరం ఉండదు. ఆగస్టు మాసములో పన్నులు వేయాలనే అభిప్రాయం ఉంటే ఆ కాగితాలు చించి జేబులో పెట్టుకోండి. పన్నులు వేయకూడదు వేస్తే చాలా ప్రతిఘటన వస్తుందని హెచ్చరిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎ. వీరప్ప :—అధ్యక్ష, అప్రాప్రియేషను బిల్లును ఆమోదిస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు మీద నిన్న జరిగిన చర్చలో డబ్బులు లేక అస్మీ జాతీయం చేసుకోలేదనే దృక్పథంతో మాట్లాడినారు. అదేకాకుండా కొన్ని ప్రాంతాలలో తీసుకోవడం, కొన్ని ప్రాంతాలలో తీసుకోకపోవడం వల్ల కొంతమంది అసంతృప్తిపడడం కొంతమంది నిరుత్సాహపడడం జరిగింది. ఒకవేళ వారు ఆదాయం కావాలంటే సీరా సొసైటీల మాదిరి తీసుకుని లీజ్ సిస్టం ఎందుకు అమలుపరచకూడదు? రెండు మూడు సంవత్సరాలు ప్రయివేటు ఓనర్సు తీసుకుని ఎంతో మొత్తం వచ్చేదానికి అవకాశం ఉంటుంది. అందుచేత జాతీయం చేసుకుని వాటిని నడపడంవల్ల నష్టం వస్తుందని ఏవయితే అనుకుంటున్నారో వాటిని లీజుకు యిచ్చే సిస్టం ఆలోచిస్తారా. అందువల్ల ప్రభుత్వానికీ లోటు ఉండదు. పెద్ద ఆదాయం, సీరా సేల్సుకంటె పెద్ద ఎత్తున లాభదాయకంగా ఉంటుంది. అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించవచ్చు. అనెంప్లాయిమెంటు కూడా చాలావరకు తగ్గించ వచ్చునని సలహా యిస్తున్నాను. ట్రాన్స్‌పోర్టు విషయంలో అనేక నష్టాలు వస్తున్నాయన్నారు. ఎక్కువ వేసేజి జరుగుతున్నది. రెండు సంవత్సరాలు నడవవలసిన బస్సు ఆరునెలలలో కండెమ్స్ అయిపోయే పరిస్థితి ఉంది. జాగ్రత్తగా చేసుకోనందు వల్ల, వేసేజి ఉన్నందువల్ల అటువంటి బస్సులను సూపర్‌వైజ్ చేయడంలోగాని అన్యాయాలు జరుగుతున్నాయి కాబట్టి ఆ రకంగా నష్టాలు వచ్చేదానికి అవకాశం ఉంటుంది. అదేకాకుండా అక్కడ సరిగా సూపర్‌వైజర్స్ సూపర్‌విజిన్ చేయక పోవడంవల్ల చెకింగ్ చేయనందువల్ల చాలావరకు డబ్బు దుర్వినియోగం అవుతోంది. ఇటువంటి లోటుపాట్లవల్ల చాలా నష్టం జరుగుతున్నది. ఉదాహరణకు ఒక బస్సు మీద ఒక పులిసి ఎన్నో లక్షలు సంపాదించవచ్చు. ఆదే బస్సును ప్రభుత్వ

స్వాధీనంలో నడిపితే ఎంతో నష్టం వస్తున్నదంటే ఎంత దుర్వినియోగం అయి పోతున్నదో తేటతెల్లంగా కనిపిస్తుంది. కాబట్టి వేస్టేజ్‌ని స్టాప్ చేసి దుర్వినియోగం అవుతున్నదానిని నిర్మూలించాలి. వాటిని జాతీయం చేసి లీజ్‌కు యిచ్చాలని నేను సూచిస్తున్నాను. పంచాయత్‌రాజ్ విషయంలో హై-పవర్ కమిటీ రిపోర్టు రావాలి అంతవరకు ఏ విధమైన నిర్ణయమూ తీసుకోడానికి వీలు లేదంటున్నారు. పంచాయత్ రాజ్ అబాలిష్ చేయాలావద్దా అనేది వారు చెప్పాలనేది చాలా సబబైన విషయం కాదు. ఇప్పుడు మొత్తం అసెంబ్లీ అంతా కూడా పంచాయత్‌రాజ్‌ను రద్దు చేయాలి, డైరెక్టు ఎన్నికలు కావాలనే నినాదం ఉంది. డైరెక్టు ఎన్నికలు డెమోక్రాటిక్ సిద్ధాంతం. అలాంటప్పుడు ఒకరి సలహాగాని హై-పవరు కమిటీ నజెస్టు చేయాలని అనుకుంటే డిమోక్రాటిక్ విధానానికి విరుద్ధమైన భావం. అదేకాకుండా మొత్తం పంచాయత్‌రాజ్ నిర్మూలిస్తే తప్ప సోషలిస్టు సమాజానికి పునాదులు ఏర్పడవు అనేది గమనంలోకి తీసుకుని పంచాయత్‌రాజ్‌ను అబాలిష్ చేసి డైరెక్టు ఎన్నికలు జరగాలి. అప్పుడు ఎక్కువ వేస్టేజి తగ్గుతుంది. అనేకమైన అనవసరం ఉద్యోగాలను ఆపుచల చేయడానికి వీలవుతుంది. ఎలక్ట్రిసిటీ విషయంలో మెమోరాండం యిచ్చుకున్నాం. రేటు ఎక్కించడం చాలా అన్యాయం. వెంటనే ఎక్కించిన రేటును తొలగించాలని మనవి చేస్తున్నాను. ఫ్యామిను ప్రాంతాలకు రిగ్సు యిచ్చే విషయంలో రాయలసీమ డెవలప్మెంటుకు కేటాయించిన మొత్తంలో రూ. 1,21,00,000 ది రిగ్సు కొనడానికి ఉపయోగించినారు. వాటిని ఆంధ్ర ప్రాంతంలో ఉపయోగిస్తున్నారు. అనంతపురం జిల్లాకు ఒక రిగ్గు కూడా పంపించకుండా ఆంధ్రకు ఉపయోగిస్తున్నారు. ఆ విధముగా రాయలసీమ డెవలప్మెంటుకు యిచ్చిన మొత్తం దుర్వినియోగం అయినది కాని సద్వినియోగం కాలేదు. రాయలసీమలో పని చేసినప్పుడు సద్వినియోగం అవుతుంది గాని వేరే ప్రాంతాలలో తీసుకుని పోతే వ్యర్థం అవుతుంది. రాయలసీమ డెవలప్మెంటుకు 21 లక్షల చిల్లర యిచ్చామన్నారు. కనీసం 21 బురిగెలు కూడా అక్కడ లేవు. అక్కడ సద్వినియోగం కాకుండా వేరే ప్రాంతాలకు ఉపయోగించడానికి సమ్మగం పన్నినట్లు అర్థం అవుతుంది. అందుచేత వెంటనే రిగ్సును అనంతపురం జిల్లాకు పంపించాలి. ఆ రిగ్సు అన్నీ రాయలసీమకు తరలించినప్పుడే రాయలసీమ డబ్బును వాడుకున్న నేరం నిష్కృతి అవుతుంది. ఎక్సయిజు డిపార్టుమెంటులో మొన్న చెప్పాను. వాటిని కో-ఆపరేటివ్ సొసైటీలకు యిచ్చి వాటి అభివృద్ధికి తోడ్పడాలని మనవిచేస్తున్నాను. కదిరి ప్రాంతమంతా కరువుకు గురి అయినది. అక్కడ కరువు పనులు ప్రారంభించాలి. అప్పులు పుట్టడము లేదు. కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు ఇవ్వడం లేదు. ఇంకొక చోట పుట్టడము లేదు. లాండ్ రిఫారమ్స్ తెమ్మన్న ఈ ట్రాన్సిటరీ పిరియడ్‌లో ఎవరిని నమ్మి అప్పు యివ్వడము లేదు. ఈ పరిస్థితులలో బ్యాంకుల ద్వారా అప్పు యిప్పించే సౌకర్యాన్ని కలుగచేసి తక్షణమే ఆదుకోకపోతే అక్కడి ప్రజానీకానికి చాల అన్యాయము జరుగుతుంది. ఆ ప్రాంతాలవారు వలస పోయే పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల తక్షణమే కదిరి ప్రాంతములో కరువు

పనులు ఆరంభించడము, అప్పులు యిప్పించే దానికి వనరులు కల్పించడము, ఎరువులు సప్లయికి జాగ్రత్త తీసుకొనడము అవసరమని మనవిచేస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی ۔ مسٹر اسپیکر سر ۔ بعض مسائل ایسے ہیں جنہیں اس ایوان میں زیر بحث لانا ضروری ہے ۔ ان مسائل کا تعلق اقلیتوں سے ہے ۔ جمہوری حکومت میں جہاں ہر شخص کو مساوی حقوق ملنے چاہئیں اور ایک فرد کو جو اقلیت سے تعلق رکھتا ہو اوسکے حقوق کی پوری پوری نگہبانی ہونی چاہئے ۔ ہماری ریاست میں یہ روایت نہیں جسکے تحت جہاں مسلمانوں کو پوری پوری مراعات دی گئی تھیں لیکن حالیہ کچھ عرصہ سے ہم دیکھ رہے ہیں ایسا نہیں ہورہا ہے ۔ مجھے بڑے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ محکمہ مال میں اس وقت ایک بھی مسلمان نہیں ہے ۔ رکن مال کی حیثیت سے ایک بھی مسلمان نہیں ہے ۔ حیدرآباد شہر میں چاروں حلقہ کے اے ۔ پی ۔ سیٹ میں سے ایک بھی مسلمان نہیں ہے ۔ بلدیہ میں روایت چلی آرہی تھی لیکن بلدیہ کو ڈزارلو کیا گیا اور ایک اسپیشل افسر وہاں مقرر کیا گیا وہاں بھی کوئی عہدہ دار مسلمان نہیں ہے ۔ اس طرح سے جو ناانصافیاں مسلمانوں کے ساتھ کیجارہی ہیں اون کے متعلق ہم کو بڑی تشویش ہے ۔ شہر کے اون مقامات میں جہاں مسلمانوں کی آبادی زیادہ ہے وہاں تعمیری کام نہیں ہو رہے ہیں ۔ لاکھوں روپیہ بجٹ میں رکھا جاتا ہے لیکن اسے صرف نہیں کیا جاتا اور ختم سال کے بعد اوسکا ہیڈ تبدیل کر کے اسے دوسرے کاموں میں صرف کردیا جاتا ہے ۔ اس تعلق سے کئی مرتبہ نمائیندگی کیگئی لیکن خاطر خواہ نتائج نہیں نکلے ۔ ہاوزنگ بورڈ کے تعلق سے میں یہ کہونگا ہاوزنگ بورڈ کی جانب سے پانچ چھہ برس پہلے بعض زمینات اکوائر کی گئی تھیں نوٹیفیکشن بھی جاری کیا گیا لیکن چھہ برس گزرنے کے بعد اون زمینات کو حاصل نہیں کیا گیا ۔ قانون کے لحاظ سے تین برس کے بعد دعوی کرسکتے ہیں ۔ اب نہ تو آپ زمینات حاصل کرتے ہیں اور نہ ہی ان زمینات کے لینے سے انکار کرتے ہیں ۔ اگر آپ اون زمینات کو حاصل کرلیں تو لوگ نقصان سے بچ سکتے ہیں ہاوزنگ بورڈ میں جو بھی نئے اراکین آتے ہیں وہ نئی نئی زمینات خریدتے ہیں جس سے شبہہ ہوتا ہے کہ ہاوزنگ بورڈ میں کرپشن بڑھ گیا ہے ۔

حکومت کی جانب سے سیاسی مصیبت زدگان کو مدد دیجاتی ہے ۔ میں کہونگا کہ مجلس اتحاد المسلمین کے وابستہ سیاسی مصیبت زدگان کو بھی مدد دیجائے ۔ کیونکہ سب سے پہلے مجلس اتحادالمسلمین نے حضور نظام کے زمانہ میں ان الملک کا نعرہ بلند کیا تھا کہ شہنشاہ نظام نہیں بلکہ عوام ہیں ۔ انہوں نے بھی اس زمانہ میں مصیبتیں اٹھائی ہیں اسلئے اونکو بھی مدد ملنی چاہئے ۔ یہ عجیب و غریب بات ہے کہ ایک ہی پارٹی کے سیاسی مصیبت زدگان کو مدد دیجاتی ہے ۔ میں یہ بات بھی عرض کرونگا کہ آج سے تین چار برس پہلے بھائی رام مورتی نائیڈو یہاں کے میئر تھے ۔ آج وہ اپنی

آنکھوں سے معذور ہوگئے ہیں۔ اون کے بیوی بچے مصیبت میں ہیں میں کچھ دیر پہلے اون سے لابی میں ملاقات کیا تھا۔ میرے دل میں اونکے دیکھنے کے بعد کافی دکھ ہوا۔ میں یہ پوچھونگا کہ آپ نے اون کے لئے کیا انتظام کیا۔ آخر وہ آپ کی ہی کی ہی پارٹی کے ہیں۔ وہ مصیبت و مشکلات جھیل رہے ہیں۔

لیانڈسیلڈ بل لایا جارہا ہے۔ اس تعلق سے مسلمانوں میں بڑی بے چینی پیدا ہوگئی ہے۔ محکمہ مال کے عہدہ داروں کو صاف طور پر ہدایتیں دیگئی ہیں کہ مسلمانوں کو ایک ہی خاندان تصور کیا جائے۔ اور اونکی زمینات لیجائیں۔ اس تعلق سے گورنمنٹ کو اقدام کرنا چاہئے۔ آئی۔ اے۔ ایس۔ عہدہ داروں میں آج ایک بھی مسلمان نہیں ہے۔ ہاوزنگ بورڈ میں ایک بھی مسلمان نہیں ہے۔ اس طرح پبلک سرویس کمیشن میں ایک بھی مسلمان نہیں ہے۔ گذشتہ تھوڑے سے عرصہ میں یہ تبدیلیاں عمل میں آئی ہیں۔ اس سے پہلے یہ کہ ہاوزنگ بورڈ میں مسلمانوں تھے۔ پبلک سرویس کمیشن میں بھی تھے۔ لیکن آج اچانک یہ تبدیلیاں آئی ہیں جو ہماری سمجھ سے باہر ہیں۔ میں سمجھتا ہوں کہ منسٹر صاحب اس سے متعلق تشریح کرینگے۔ سابق میں ۲۵ ہزار تک کے جاگیر داروں کو وظیفہ دیا جاتا ہے۔ لیکن اب ان لوگوں کو وظیفہ نہیں دئے جارہے ہیں۔ جو جاگیر دار۔ زمیندار اور انعام دار تھے۔ وہ بیروزگار ہوگئے ہیں۔ اس لئے آپ جو زاید زمینات حاصل کررہے ہیں۔ اون میں سے (۵۰) فیصد زمینات ان لوگوں کے لئے مقرر کئے جائیں۔ تاکہ اونکو روزر فراہم ہوسکے۔ میں چاہونگا کہ اس کی تائید میں نہیں ہوں لیکن اونکا ایک جاگیردار کالج تھا جسکو پبلک اسکول میں بدل گیا ہے۔ یہ کالج جاگیرداروں سے نی روپیہ دوپیسہ لیکر بنایا گیا تھا۔ لاکھوں روپیہ اوس پر خرچ کئے گئے لیکن آج اونہی کے بچے فٹ پاتھ پر زندگی گزارنے کے لئے مجبور ہیں۔ اونکے پاس پیسہ نہیں ہے۔ اونکے متعلق گورنمنٹ کو کچھ نہ کچھ کرنا چاہئے۔ سشن ججس۔ مجسٹریٹ اور ڈی۔ ائی۔ جی۔ افسر میں ایک بھی مسلمان نہیں ہے مسلمانوں کے تعلق سے پہلے جو رویہ اختیار کیا جاتا تھا۔ وہ افسوس ہے کہ اب ختم کردیا گیا۔ بینکس کو نیشنلائز کیا گیا۔ بینکس رکشا والوں کو قرض دینے کے لئے تیار ہیں لیکن پولیس کی جانب سے لائسینسس اجرا نہیں کئے جارہے ہیں۔ اس کی وجہ سے یہ ہے کہ اسمیں زیادہ تعداد مسلمانوں کی ہے۔ ٹھیک ہے۔ رکشا چلاتے ہیں اگر رکشا نہیں چاہتے تو موٹرین دلا دیجئے۔ یہ افسوس ناک بات ہے مسلمانوں کے تعلق سے ایسا رویہ اختیار کیا جارہا ہے۔ ہم مسلمان کا نام لیکر یہاں آئے ہیں ہم اون کے ووٹ لیکر یہاں آئے ہیں ہم چاہتے ہیں کہ اونکے ساتھ پورا پورا انصاف ہو انکے ساتھ جو انصافی ہورہی ہے اوسکو ختم کیا جائے۔

Smt. N. Vijayalakshmi (Tuni):—Mr. Speaker, Sir: In regard to the appropriation Bill. I would like to bring to the notice of Government some important problems in my constituency.

In Tuni Taluk the main sources of irrigation are River Thandava and Pumpa Project, supplemented by 153 minor irrigations tanks. and a few borewells. The Thandava Reservoir Project which is of imperative need for over 153 villages of this Taluk is not completed so far. So, most part of my Taluk is denied the benefit constantly subjecting the area to the continuous drought conditions.

Under Pampa Reservoir Project 8 villages are at present served for the ayacut standerdised with reference to the former ayacut only. Even though there is scope for bringing additional ayacut in some more villages under this Project, the Government is delaying the matter Consequently the agriculturists are deprived of the behefit. Therefore I request the Government that active steps have to be taken in this regard.

Within the cycle of every 2 or 3 years this Taluk is being affectedby acute drought conditions since all irrigation sources are rainfed. To alleviate the farmers from this constant grip of famine conditions in the Taluk the Government should immediately rush up and provide at least three rigs for sinking deep bore wells in almost every village which is not being covered by Pampa Reservoir scheme. This would not only solve the lack of irrigation potential but also supplement the acute drinking water problem which is being faced continuously in the summer season every year and also the current season.

Sir, another point is the Taluk is predominantly habited by the backward classes like Yadavas in the entire Kona belt, fishermen in the ehtire coastal belt and others who come under agricultural labour purely dependent upon daily labour under agriculture sector during agricultural operations only. Hence there is absolute need for creating employment for this hidden unemployed agricultural sector by starting some useful communications in the Konda area and coastal belt which are of imperative need to develop the infrastructure of the Taluk by rapid economic and social development of these long neglected and backward people.

I also request the Government for the formation of road from Addaripeta, Danavayapeta, Vakadvripeta, K. Perumallapura and special repairs to road from Chintakayalapeta to Mondi Kong Bridge, estimated at Rs. 6 ,000 which would not only serve as feeder roads for fish transport but could more effectively trap the sea and other potential abutting the road besidesleaving the commercial needs and creating employment to the people of Kona area. The construction of a bridge at Badavagedda at K. A. Mallavaram, estimated at Rs. 1.50,000. Another bridge across Kandi on Rowthoulapadu Kotanaderu Road estimated at Rs.1,25,000, another nubmersible Bridges across Thupakai Gedda, on Krishnapuram, Jilladupalem Road, estimated at Rs. 50,000 are vital needs of our Taluk to connect the respective State and National Highways, which were given up even though sanctioned sometime back in G.O.Ms. No. 210 dt. 12-3-66 by Planning and Local Administrative Department. Even though this

Taluk is selected for implementation of crash programme it is unfortunate that adequate grants are not allocated to this continuously drought-affected area.

Even though several land acquisition proposals for the benefit of the scheduled castes are sponsored and proposed by the Samithi, they were not sanctioned so far. So, while taking up this aspect the provisional house sites to all economically backward classes including the agricultural laboures should be taken up simultaneously.

One more point, Sir. Even though banks are nationalised and much is talked about processing of loans for agricultural development it is a pity that in fact this benefit had not reached this drought affected taluk.

The reason is also learnt to be that each Commercial Bank has been given a prescribed area nearby its District Branch with the result none of the natinalised banks had adopted our Tuni Taluk under the scheme and consequently the needy and poor Agriculturists who are subjected to high rates of interest are deprived of this benefit. Therefore, I request the Government to see that each of the Nationalised Banks be assigned for agricultural developme it in each taluk or Samithi area and process loans to the needy agriculturists with the assistance of the Block personnel to ensure proper and timely supply of credit.

Sir, the last point which I would like to mention is the primary need of the day in my Taluk is to wipe out the acute scarcity conditions of food and water. Rice is being sold at Rs. 1·70 per kg. and unless Fairprice shops, at least one for village at a subsidised rate are started besides creating employment to the labour by taking up adequate drought relief works for radically solving the acute drinking water problem facing almost every village by deepening the drinking water tanks and sinking deep borewells and commencing road works, the starving and thirsty labour of my taluk will have to face serious consequences.

Therefore, I request the Government to take immediate action and fulfil the grievances of my people.

Sri C. Parasuram Naidu :—Government have asked for Rs. 640 crores for expenditure in the name of the welfare of the people of Andhra Pradesh and we have readily granted it. We have also levelled criticism and pointed out several lapses. My good friend Sri krikrishna has just now quoted chapter and verse to show how the entire administration in all its varied phases and in all its various activities is corroded with corruption. My good friend, the hon. Deputy Chief Minister, has admitted that there is corruption, deep and penetrating the entire society and, therefore, it is also reflected in the conduct of Officers and that he will take necessary steps for the purpose of eradicating it. I doubt it very much. The very attitude of the Treasury Benches is no guarantee, is an indication otherwise and appears to be "speak what you like, speak however loud you like, we shall go on sitting eternally in this House and do what we like". But there is a higher judgment, and I would request the hon. Members of the Treasury Benches to act.

In this connection I have to express my serious doubt regards the promises of eradication of corruption. The vital org for the eradication of corruption is the Police Department. We ha given them Rs. 3 crores and with all this what is the record. Lea alone the record. A fact which has not been answered though it h been brought to the notice of the House, though it has been brou g to the notice of the Chief Minister, is that this vital Department f the eradication of corruption is presided over by a Gentleman wl has been condemned by the High Court, which has condemned hi in no uncertain terms. The condemnation is unqualified ar obsolute. Such candemnation has been brought to the notice of th House but we do not know why the Ministry has not been acting.

Sri V. Palavelli (Chandavaram) :— Point of order, th judgment which the hon. Member has been referring to was alread discussed on the floor of the House and that should not be raised aga in and again because there is no need for it. Further, this is no correct because Rule 316 says : –

"A member while speaking shall not—

* * * *

reflect upon the conduct of persons in high authority unless th discussion is based on a substantive motion drawn in proper terms.'

Mr. Deputy Speaker :- He is only referring to the judgment.

Sri V. Palavelli :—That was already discussed and we cannot go on discussing it time and again.

Mr. Deputy Speaker :- The hon. Member will let me know how I can stop a Member from speaking on a judgment of the High Court which is not sub judice.

Sri V. Palavelli :—We have already discussed the judgment on the floor of the House and he cannot discuss it again.

Mr. Deputy Speaker :- He is only making a reference and not discussing it.

Sri V. Palavelli :—According to Rule 316, if we wants to make and reference he should bring it in the form of a motion.

Ch. Parasuram Naidu :- I make no aspersion on my own. I am only referring to the judgement ofthe High Court.There is what is known as neat and clean administration. 640 crores of rupees have been entrusted to them for expenditure in the name of welfare of the people of Andhra Pradesh. This amount is to be spent with responsibility, without corruption and we have to be assured that it will have to be done without corruption. And we have here before us,staring in our face a person who has been condemned outright by the High Court of Andhra Pradesh in the following terms. The conduct of the gentleman is vitiated—the conduct of the member of the Housing Board. I am referring to the conduct. It may happen that this gentleman is a member of the Housing Board at that time. It is to the conduct of an office-bearer that I am referring to "Vitiated by

and improper considerations in the discharge of his official duties as a functionary of the Housing Board of Andhra Pradesh ..

Mr. Deputy Speaker :—I think your reading all about that is not necessary.

Sri Ch. Parasuram Naidu :—In 10 minutes, I will close, Sir. I am quoting from page 13, para 2 of the judgement. If any body is in doubt, I am referring to page, verse and letter. Let the gentlemen take the responsibility for this and state : "We know that this gentlemen is condemned and we have placed him as the head of the police administration". I will be very happy. Let the public of Andhra Pradesh know it : know very well that there is here in the midst of this government a person known to have been condemned by the High Court for illegal consideration, for having behaved with highest disregard for propriety and good conduct—that gentleman has been placed in the Cabinet. Let them say : We have placed him. Do what you like." They are welcome to say that. On the other hand, I am here issuing a challenge.

ఒక గౌరవ సభ్యుడు , —ఆన్ ఎ పాయింట్ ఆర్డర్, సర్, ఆయన చెప్పినదే చెబుతున్నారు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : —సభ్యునికి ఆవకాశమున్నది, మాట్లాడుతున్నారు. How do I come into the picture to stop him ? Under what rule or procedure should I stop him, until it is derogatory or some thing against the parliamentary procedure ?

Sri Ch. Parasuram Naidu:—Neat and clean administration is the concern of every body. It is the concern of Minister also.

Mr. Deputy Speaker :—I would like to request you to confine yourself in not insinuating anybody ;

Sri Ch. Parasuram Naidu :—I am confining myself to that. No insinuation. I will never insinuate. Absolutely one point. I will never insinuate. I think all my speech will be Constitutional, reasonable, logical and with all propriety. It can never be otherwise.

This gentleman has got disgrace not only upon himself, Sir, but among the entire field of public functionary. The High Court was provoked to make this statement: "For this woeful state of affairs, the non-official members of the Housing Board must be held responsible."

Mr. Deputy Speaker :—Please do not read from it. If you want to say any thing other than from it you may say. The judgement is there. Every body knows about the judgement. If you go on reading the judgement, I think....

Sri Ch. Parasuram Naidu :—I am not reading the judgement. I am just taking one vital sentence as authority for my speech. I do not know how I am provoking any body.

Sir, it is not merely apprehension of possible failure of justice. There are concrete instances. The Sub-Inspector of Police, Parvathipuram has been transferred to Vijayanagaram just before this

gentleman had assumed office. I am giving a concrete instance. The moment this gentleman had assumed office, he has been brought forward to Parvathipuram and posted. He is on the move for promotion. Next time, another Sub-Inspector of Police whose black record is well known has been transferred as Circle Inspector and posted to Srikakulam. Just now the Srikakulam Circle Inspector has been transferred and things of this type had taken place. My good friend, hon. Mr. Chenchu Lakshmuna Naidu, M. L. A. with all responsibility, supported by a number of sarpanchas has presented a memorandum to the hon. Chief Minister of Andhra Pradesh requesting an enquiry, that a reign of terrorism has been imposed on Bobbili taluk. Is it not the concern of all of us? Today, I am in opposition benches. Tomorrow I may be on Treasury Benches. So, it is the concern of eveay body, to object to this kind of thing. This gentleman, M.L.A. has come forward and stated that a regin of terrorism is prevailing; five people had been got arrested merely because they had the audacity to vote aginst his brother in a motion of no confidence. These are the charges which I am making I can challenge him to put me in a court of law. Either he shall resign from his office, or I shall resign. I am waiving my parliamentary privilege. Let him come forward. This gentleman has gone out during my speech. Knowing that I am going to move in the House he went away He ought not to have gone. With full responsibility he should have answered to this House, having known that these points are going to be raised.

Sir, I now bring to your kind notice, the high traditions of public functioning that were established in Andhra Pradesh, in India and in Britain. Recently we have the great and glorious example of Madling of Britain who had resigned his office of the Chancellor of Exchequer. When he was in the opposition, out of office, his name was linked with a small firm. And that firm had gone bankrupt and in the bankruptcy proceedings, the name of Mr. Maudling had been mentioned. That gentleman has set a high tradition. resigning from the office merely because on his name a cloud had been cast. But, here, Sir, when the High Court condemns, severely passes strictures, it is no concern of ours. In this very House there was an example of a Chief Minister of Andhra Pradesh who, merely because, there was only a mention, mere remark for taking over of the buses, mere remark of discrimination, that gentleman has resigned his office as Chief Minister of Andhra Pradesh and set an example to the whole of India. We have also the other high tradition. It is a very good thing It is an invaluable property that India must possess. The great Lal Bahadur Sastri had resigned because during his regime there were successive railway accidents. There was Dr. Shanmukham Shetty, the first Finance Minister of India, who, following the footsteps of Dr. Dalton, the Chancellor of Exchequer of Britan, merely because there was a small leakage of the budget these two had resigned. With these glorious traditions before us should we, like leeches, stick on to office? Is there no limit to our ambition? I am not talking of the other Ministers. That may kindly be noted. Here is a particular case where the Judiciary has pronounced beyond all reasonable doubt, unquestioened unqualified and this gentleman does not have the gutts to face this House.

My good friend says: 'Oh,this point has been said a number of times' The mere fact that this has been spoken a number of times is no reason at all for this to be once for all tackled. I challenge either the hon. Finance Minister or the hon. Chief Minister to come forward and state: We know this. Only the other day I had this argument. While he was not Minister this gentleman was condemned as a public functionary. If the argument is very flilppant, I cannot understand because a convict of yest rday cannot be a person who can sit on the thrown of Andhra Pradesh today. That sort of a thing is a very strange argument. Here, for one thing this gentleman has been condemned. Sir, I don't mind if he were any other man. But this gentleman is responsible for a neat and clean administration of Andhra Pradesh, for good utilisation of Rs. 640 crores and that gentleman is still continuing. A memorandum had been presented by all all the Legislators of Sri kakulam District, by all the M. Ps of Srikakulam district, by the Z. P. S. Chairman- – all of us put together had written and signed a memorandum alleging serious and corrupt charges. What is the reasonability of this Administration, Sir ? Should they not enquire into it ? Let the hon. Minister enquire whether telephones hadbeen put to Puri and Bhuvaneswar when a no confidence motion has been moved against his brother When Mr. Chenchu Lakshmu Naidu and 40 others had gone to Bhuvaneswar, this gentleman had the adaucity of telephoning to the I· G. P at that place and utilise his services for the purpose of arresting the sarpanches. Is this a conduct, Sir, that is really tolerable, is this a conduct that we should acquise in? On the other hand, I request them to squarely face this issue and come forward and tell us: "Well, does not matter whatever happend, however bad this man my be, however condemned this man may be, we don't care, we don't care for the judicial pronouncement, we have no respect for the parliamentary traditions, we go on in our own way, we have in our midst a most corrupt man, what can you do, get away?" Let them come. I will go to the people and the people will answer.

శ్రీ జి. కోటయ్య (చీరాల):—అధ్యక్ష, మన భగవంతరావుగారు ప్రవేశ పెట్టిన అప్రోప్రియేషను బిల్లును సమర్థిస్తున్నాను. యీ బడ్జటు సమావేశములో అనేక పద్దులు మనం ఆమోదించాము. రోడ్డు ట్రాన్సుపోర్టు మంత్రిగారు బహ్మలవయిన 2 కోట్ల 60 లక్షల రూ.లు నష్టంతో ఉన్నాయన్నారు. అది విచారకరమయిన విషయం. ఆంధ్రదేశంలో ఆర్.టి.సి. బస్సులు 12 జిల్లాలలో ఉన్నాయి. 2473 బస్సులు మొత్తం ఉన్నాయి. హైదరాబాదులో 400 బస్సులు ఉన్నాయి. రాష్ట్రం మొత్తంపయిన ఉన్న 2 కోట్ల 60 లక్షల రూ.ల లాస్‌లో మన ట్విన్ సిటీస్‌లో హైదరాబాదు సికింద్రాబాదులలో నడిచే 400 బస్సుల మీద సంవత్సరానికి 130 లక్షల రూ.లు నష్టం ఉంది. ఇది విచారకరమయిన విషయం. మఫసల్ జిల్లాలలో వచ్చే లాభాలు దాన్ని రిప్లేస్ చేస్తున్నాయి. ట్రాన్సుపోర్టు మంత్రిగారు యీ విషయం గమనించాలి. సిటీ ట్రాన్సుపోర్టులో ఉన్న పొరపాటు ఏమంటె టికెట్సు సరిగా అమ్మరు. మధ్యలో దిగిపోయేవారి నుంచి టికెట్సు తీసుకుని తిరిగి అమ్మకారు. ఇటువంటి అన్యాయాలు అక్రమాలు ఆరికట్టి నష్టం రాకుండా చూచే బాధ్యత ఆర్.టి.సి అధికారులపయిన ఉన్నది.

తరువాత చీరాల–ప్రకాశం జిల్లాకు చీరాల మునిసిపాలిటి ప్రధానమయినది. భారత దేశానికి బొంబాయి ఏ విధంగా గేట్ వే ఆఫ్ ఇండియాగా ప్రసిద్ధి గాంచినదో అదే విధంగా ప్రకాశం జిల్లాగా ఏర్పాటు చేసిన జిల్లాకు చీరాల కూడా గేట్ వె ఆఫ్ ఇండియాగా ప్రసిద్ధి గాంచినది. పూర్వం చీరాల పేరాల అనేవి రెండు గ్రామాలు ప్రత్యేక పంచాయితీలుగా ఉండేవి. 42 లో ఆంధ్ర రత్న పేరుతో విడతీశారు మునిసిపాలిటి అయిన తరువాత పార్కు స్థలము మునిసిపాలిటికి వచ్చింది. దక్షిణం వయిపు నాలుగు షాప్స్ కట్టారు. పార్కు ఇజ్ లాంగ్ షేపులో ఉన్నది. ఉత్తరంగా ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి విగ్రహం ఉంది. ఒక డయాస్ కూడా ఉంది. ఆ పార్కులో పౌరులు విశ్రాంతి తీసుకోవడానికి 15-20 బెంచీలు కూడా ఉన్నాయి. ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి విగ్రహానికి దక్షిణంగా నాలుగు షాప్స్ ఉన్నాయి. అక్కడ ఉన్న ఖాళీ స్థలము ఎవరూ ఉపయోగించరు. అక్కడ మూత్ర విసర్జన చేసి స్థలము పాడుచేస్తున్నారు అందువలన అక్కడ 24 షాప్సు కట్టాలని టౌన్ ప్లానింగు డెవలప్ మెంటు వారికి ప్లాను పంపించాము. వారు అప్రూవ్ కూడా చేశారు. పర్మిషన్ కూడా ఇచ్చారు. ఆ షాప్సువలన మూనిసిపాలిటికి సంవత్సరానికి సుమారు 40 వేల రూ. లు ఆదాయం వస్తుంది. ఆ విధంగా షాప్సు కట్టి నట్లయితే ఆదాయం పెరుగుతుంది ఆ ప్రాంతం చూడడానికి సుందరంగా వుంటుంది. మూత్ర విసర్జనచేసే స్థలము పాడుచేయడానికి వీలుకాకుండా ఉంటుంది. దానిపయిన ఇటు వంటి పనికి పూనుకుంటె ఆరోపధాలు వేసుడం మంచిదికాదు. దీనిపయిన క్రితం రోజు వాదోపవాదాలు ఎన్నోచేశారు. వాటి పూర్వాపరాలుచూచి ఏ పరిస్థితులలో షాప్స్ కట్టడానికి పూనుకొన్నారో చూచి మునిసిపాలిటికి లాభంవస్తున్నదా లేదా అనేది ఆలోచించి మాట్లాడాలి. అవన్ని చూచి మునిసిపాలిటికి ఆర్థికవనరులు చేకూరగలవనే షాప్సు కట్టడానికి పూనుకున్నారని మనవిచేస్తున్నాను. పెండర్సుకూడా పిలిచారు. సూపరింటెండింగ్ ఇంజనీరుగారు పెండర్సు అప్రూవ్ చేసి మునిసిపల్ ఇంజనీరుఅధీనంలో యీపని చేయిస్తున్నారు. యీ షాప్సు పూర్తి అయినట్లయితే ఆ ప్రాంతం చూడడానికి సుందరంగా ఉంటుంది. చీరాల అభివృద్ధి చేయడానికి చేస్తున్నపనియిన నిరాధార మయిన నిందలు వేస్తున్నారు. అది సరియిన పద్ధతికాదు. ఆ కాంట్రాక్టరు అప్రూవ్డు కాంట్రాక్టరు. 12 వేల రూ. లు డిపాజిట్ కూడా కట్టాడు మేము 60 శాతం ఇస్తామన్నాము, 40 శాతం మునిసిపాలిటీవారిదగ్గర నిల్వవుంటుంది. యీ విధంగా చీరాల మునిసిపాలిటివి సుందరంగా చేయడానికి మునిసిపాలిటికి ఆర్థిక వనరులు చేకూర్చడానికి ప్రయత్నిస్తుంటె మా వయిన నిందలు వేసి ఆ పని ఆపుచేయాలని మునిసిపల్ మంత్రి గారిని కోరడం అన్యాయమని ఆపని ఆపుచేయవద్దని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

వై. వెంకట్రావు :–అధ్యక్షా, 650 కోట్ల రూ. లు కన్సాలిడేటెడ్ ఫండుల్లో నుంచి అప్రాప్రియేట్ చేయడానికి బిల్లుతెచ్చారు పరిపాలలో ఉన్న కరవు నుగురించి వివరించడం కష్టం. ప్రతివారు వీతి విజాయితి గల నిర్మలమయిన పాలన కావాలని కోరుకుంటారు. అటువంటి పాలన మనకు లేదు. ముఖ్యంగా దైనందిన అవసరాలను కానలసిన ఆహారదాన్యాల పరఫరా విషయంలో ప్రభుత్వం విఫలమయింది. అనేక

సందర్భాలలో ధరల పెరుగుదలగురించి చెప్పాము. ధరలు అదుపులో పెట్టలేదు. నిరుద్యోగ సమస్య నిర్మూలించలేదు. అనేక విషయాలగురించి శ్రీకృష్ణగారు వివరంగా చెప్పారు. వ్యవసాయం విషయంలో అధికోత్పత్తి సాధించాలని చెబితే ఫెర్టిలైజర్సు కొరత ఉండని చెబితే మంత్రిగారు శ్రద్ధతో అన్ని కొరతలు తీరుస్తామన్నారు. కాని ఎవరికి అందడం లేదు. అసెంబ్లీలో ఇచ్చిన అస్యూరెన్సులవల్ల రయితులకు లాభం లేదు. అగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషను ఫంక్షనింగుగురించి చాలామంది విమర్శించారు. బుల్‌డోజర్సు హైర్ ఎక్కువగా ఉందని చాలమంది సభ్యులు ఆ హైర్ తగ్గించాలని కోరినారు. పెస్టిసైడ్సు గురించి ప్లాంటు ప్రొటక్షను గురించి చాలామంది సభ్యులు చెప్పారు. అనేక సందర్భాలలో క్రాప్ అండ్ కాటిల్ ఇన్సురెన్సు స్కీము తీసుకోవాలని కోరినాము. కాని అది ఇంతవరకూ జరగలేదు. ఇరిగేషను. డ్రయినేజి గురించి చెప్పాము సిమెంటు లైనింగు కావాలని వాటర్ ఎక్కువగా ఉండడానికి వీలు ఉంటుందనేది చెప్పాము. అటువంటి వాటికి ఫండ్సు ప్రొవైడ్‌చేసి అధికోత్పత్తికి ప్రయత్నించాలి. దుబారా ఖర్చులు తగ్గించాలి. యీసందర్భంలో ఎలక్ట్రిసిటి రేట్సు పెంచాలని నిర్ణయించారు. ఒకపారం చారిఫ్‌కు ఒకపైస పెంచినందువలన టామిల్ నాడులో రయితులు ఉద్యమం లేవదీసి ప్రదర్శనలు చేశారు, మనకు నాలుగు పైసలు పెంచారు. ఎనిమిది పైసలనుంచి పన్నెండు పైసలు 12 పైసలనుంచి 16 పైసలు పెంచడానికి నిర్ణయించారు. అది మంచిది కాదు. ఆ రేట్సు సవరించాలి లేకపోతే సత్యాగ్రహ ఉద్యమం వస్తుందని మనవి చేస్తున్నాను. కోపరేటివ్ ఫంక్షనింగు గురించి శాసనసభలో రోజు విడిచి రోజు అయినా వస్తున్నది. ఏ రీతిగా నడుస్తున్నదని. ప్రతి సొసైటీలోను దుబారా జరుగుతున్నది. స్ట్రీమ్‌లైన్ చేస్తామని చెబుతున్నారు. కాని పని జరగడం లేదు. తరువాత యిటు కవ్‌మ్యా మర్సుకు అటు ప్రొడ్యూసర్సుకు లాభం ఉండేట్లు మిల్క్ డెయిరీ మాత్రం చక్కగా జరుగుతున్నదని చెప్పక తప్పదు. 10 కోట్ల రూపాయలు యిస్తే 40 లక్షల రూపాయలు లాభం చూపించారు. అది కార్పొరేషను చేస్తే యింకా సౌకర్యం కలిగి ప్రొడ్యూసర్సుకు, కన్‌స్యూమర్సుకు లాభం ఉంటుందని మనవిచేస్తున్నాము. ఇండస్ట్రీస్‌లో చాలా దుబారా జరుగుతున్నది. ఖాదీ బోర్డు ఫంక్షనింగు కూడా కోపరేటివ్స్ ఫంక్షనింగులా ఉంది. ఖాదీ బోర్డులో యివ్వడం తప్ప రికవరీ అనేవి లేవు మినిస్టరు వెంగళరావుగారు కూడా దానిని గురించి ఒప్పుకోక తప్పలేదు. వైయిన్ లెవ్ స్టీలు కోటాలను గురించి ఇంకా అనేక సందర్భాల గురించి ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. అవన్నీ దృష్టిలో పెట్టుకొని చూడాలని కోరుతున్నాము. తరువాత అన్ ఎంప్లాయిమెంటు గురించి కూడా చెప్పాలి. చాలా వర్వేవెల్‌లో పోస్టులు ఉన్నవి కూడా చేసుకోవడం లేదు. ఇప్పుడు సబ్లిక్ వర్వేసు కమిషనులో చైర్మన్‌ను వేసుకోవలసి ఉంది. కాని ఆ చైర్మన్‌ను యింతవరకు వేయలేదు. అందువల్ల కొన్ని ఉద్యోగాలు ఆగిపోతున్నాయి. విజయవాడ ఎమ్. ఇ. ఎలక్ట్రిసిటీ వర్కర్సులో చాలా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నారు. వాటన్నీ కూడా త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాము. తరువాత పబ్లిక్ అండర్ టేకింగ్సు ఉన్నాయి. వాటిలో లోకల్ వాళ్ళను తీసుకుంటామని చెబుతున్నారు. ఈ ప్రాంతంలో ఆంధ్రులకు

వేస్తామని చెప్పారు. కాని అది జరగడం లేదని మనవిచేస్తున్నాను. సర్వీసెస్‌లో బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు సంబంధించిన జి. ఓ లను సరిగా అమలు పరచడంలేదు. కాబట్టి తప్పనిసరిగా అమలు జరపాలి. అన్ని సర్వీసులలోను అమలు జరపకపోతే యీ జి. ఓ లు పాస్ చేసి లాభం లేదు. ఇంప్లిమెంటేషను లేకపోతే లాభం ఏమిటి? సర్వీసెస్‌లో ఒక డిపార్టుమెంటులో మెరిట్ అంటారు, ఒక డిపార్టుమెంటులో సీనియారిటీ అంటారు. ఇంకో డిపార్టుమెంటులో ఇంకో రకంగా అంటారు. అలా కాకుండా కామన్ ఏదో ఒకటి పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. కోస్తాల్ ఆంధ్రకు సంబంధించినంతవరకు ఆంధ్రాస్ హావ్ బీన్ రాబ్‌డ్ అని చెప్పక తప్పదు. కారణం ఏమంటే—గవర్నమెంటు ప్రింటింగ్ ప్రెస్‌లో 2,000 మంది తెలంగాణా ఉద్యోగులుంటే 250 మంది ఆంధ్రులున్నారు. అట్లాగే కోఆపరేటివ్ ఫ్యాక్టరీస్‌లో చూస్తే 191 తెలంగాణాకు యిస్తే 40 మాత్రమే ఆంధ్రులకు యిచ్చారు. అలాగే ఎలక్ట్రిఫికేషనులో చూస్తే—తెలంగాణాలో ఎన్నో విలేజెస్ ఎలక్ట్రిఫైడ్ అయితే కోస్తాల్ ఆంధ్రకు ఏమీ లేవు. అందుకని కోస్తాల్ ఆంధ్రకు డెవలప్‌మెంట్ బోర్డును ఒకటి ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. ఆ ప్రాంతంలో కూడా చాలా వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయని ప్రభుత్వానికి కూడా తెలుసు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఆర్థికశాఖా మంత్రిగారు తప్పకుండా చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. ఎన్. వి. ప్రసాదరావు :—అధ్యక్ష, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశ పెట్టినటువంటి అప్రోప్రియేషను బిల్లును నేను హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. ఈ సందర్భంలో కొన్ని సమస్యలను పరిశీలించవలసినదిగా తమద్వారా వారిని కోరుతున్నాను. ఇప్పుడు ఉన్న పరిస్థితి దృష్ట్యా మన రాష్ట్రమంతా కూడా యించుమించు కరువుకి గురి అయింది. పల్లె ప్రాంతాలలో ఉన్న వ్యవసాయ కూలీలకు ఆక్కడ రైతాంగం ఎప్పుడూ కూలీగా ధాన్యం యిస్తూ ఉండేవారు. ఇప్పుడు బస్తా ధాన్యం 70 రూపాయలు అమ్మడంవల్ల ఆ రైతాంగమంతా ఆ వ్యవసాయ కూలీలకు డబ్బు యిస్తున్నారు. ఈ డబ్బు పట్టుకొని దుకాణాలకు వెళితే అక్కడ వారికి బియ్యం దొరకడం లేదు చౌక డిపోలు యివ్వడంలేదు. ఈ పరిస్థితులలో పల్లెప్రాంతాలలో బాగా కరువు వచ్చి తీవ్ర సంక్షోభానికి గురి అవుతాయేమో. అందుచేత తగినటువంటి చౌక డిపోలను నడిపేటట్లు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా మా జిల్లాలో బారేజి, డ్రెయినేజి పన్నులు కట్టడానికి రైతాంగం యిబ్బంది పడుతున్నారు. ఈ యిబ్బందులలో రెవిన్యూ పన్నులు కొంత కట్టి కొంత కట్టకుండా ఉండడం జరిగింది. వ్యవసాయపు పనులకు దుక్కు దున్నుకుంటూ ఉంటే రెవిన్యూ అధికారులు పశువులను తోలుకొని పోయి జప్తు చేసే వేలంవేయడం జరుగుతున్నది. అందువల్ల వ్యవసాయపు పనులకు ఆటంకం కలుగుతున్నది. కనుక ఆ పన్నులను కొన్నాళ్ళపాటు నిలుపుదల చేయించాలని కోరుతున్నాను. మన ప్రభుత్వంవారు హరిజనులకు కట్టించేటటువంటి గృహాలు చాలా చిన్నవిగా ఉన్నాయి. నిజం చెప్పాలంటే ఎదిగిన పిల్లలు, భార్య భర్తలు ఒక గదిలో నివసించడం చాలా బాధాకరమైనటువంటి విషయం. ఇప్పుడు అప్పుగా యిస్తున్నటువంటి 1,800 రు. లకు బదులు 3,000 రు.లు ఇచ్చి ఇంకొక గదిని అదనంగా చేస్తే అందరికి అనువుగా వుంటుంది. కాబట్టి అలాచేయాలని

కోరుతున్నాను. హరిజనులమీద అనేక రకమైనటువంటి అ్యాచారాలు జరుగుతున్నాయి. ఇటువంటి వాటిమీద లక్షణమే చర్యలు తీసుకోవడానికి అనువుగా ఒక ప్రత్యేకమైనటువంటి కమిషనును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. చిన్న చిన్న గ్రామాలలో కూడా దేవస్థానం ట్రస్టు బోర్డులు ఉన్నాయి. ఆ ట్రస్టు బోర్డులలో హరిజనులకు అవకాశం కలగడం లేదు, కాబట్టి వాటిలో కూడా హరిజనులకు ట్రస్టు బోర్డు మెంబరుగా తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ మార్కెటింగు సొసైటీలలోను, కోఆపరేటివ్ బ్యాంకులలోను హరిజనులకు ఎప్పుడూ స్థానం లేదు. అవసరం అయితే బైలాస్‌ను మార్చి హరిజనులకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఇప్పుడు ఎలక్ట్రిసిటీ కూడా అన్ని ప్రాంతాలకు లేదు. అన్ని ప్రాంతాల మాట ఎట్లా ఉన్నా హరిజనుల వాడలలో ఎక్కడా లేదు. ఈ విషయంలో పంచాయతీలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. అందుచేత ఈ హరిజన వాడలకో ఎలక్ట్రిసిటీని తప్పనిసరిగా ఏర్పరచాలని అవసరమైతే పంచాయితీలకు సరైన ఇన్‌స్ట్రక్షన్సు యివ్వాలని కోరుతున్నాను. తరువాత త్రీ సంక్షేమం గురించి ఒక విషయం చెప్పాలి. హరిజన త్రీల వరకు యిది విస్తృతపరచలేదు. కొన్ని కులాలకు సంబంధించినంత వరకు ఈ సంక్షేమం జరుగుతున్నది. ఇది హరిజన త్రీలకు కూడా విస్తృత పరచాలని నేను కోరుతున్నాను. గ్రామాంతర రోడ్లు నిర్మాణం చేయాలి. అలా చేయకపోతే ఒక గ్రామంనుంచి యింకొ గ్రామానికి పోవడానికి అవకాశం లేకుండా పోతున్నది. ఏ గ్రామంలో ఏమి జరుగుతున్నది తెలియకుండా ప్రజలు బాధపడుతున్నారు. కాబట్టి రోడ్ల నిర్మాణం చేయాలని నేను కోరుతున్నాను. తరువాత పరిశ్రమలను—యంత్రాగారాలు, కర్మాగారాలు మొదలైనటువంటివన్నీ కూడా జాతీయం చేసుకొని అందులో కార్మికులకు భాగస్వామ్యం కల్పిస్తే ఉత్పత్తి పెరుగుతుంది, వాళ్ళకు ఉపాధి కలుగుతుంది. కనుక కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని కోరుతున్నాను. పంచాయితీలలోకాని, సమితులలోకాని, మునిసిపాలిటీలలోకాని ఉపాధ్యాయుల బదిలీలు అనేవి చాలా అన్యాయంగా ఉంటున్నాయి. ప్రాథమిక ఉపాధ్యాయులను గురించి చెప్పాలంటే చాలా విచారకరమైన విషయం. పంచాయితీలలోకాని, సమితులలోకాని, మునిసిపాలిటీలలోకాని ఏ ఉపాధ్యాయుడైనా ముఖ్యంగా హరిజనులకు నష్టం కలుగుతున్నది. ఎందుకంటే—ఏ ఉపాధ్యాయుడైనా ఏ వర్గానికి చెందకుండా నాకు ఎందుకని మెదలకుండా ఊరుకున్నా అకవిని బదిలీ చేసి నానా రకాలుగా యిబ్బందులు పెడుతున్నారు. బ్రతుకు అంతంత మాత్రంలో ఉన్నటువంటి పరిస్థితులు వాళ్ళవి. పాఠాలు చెప్పకుండా నాయకత్వానికి ఎవరైతే తిరుగుతూ ఉంటారో వాళ్ళు మాత్రం స్థిరంగా ఉంటారు. విద్యార్థులకు బాగా పాఠాలు చెప్పే ఉపాధ్యాయులను మాత్రం దూరంగా బదిలీ చేయవద్దని కోరుతున్నాను. మన ప్రియతమ నాయకుడు అయిన నెహ్రూగారి పేరెట్టి యీ నిర్మాణం చేస్తున్నటువంటి ప్రాజక్టులలోని కార్మికులను యేదో యీ ఆర్థిక బిల్లు ఉందని యీ రిట్రెంచ్‌మెంట్ చేయడం జరుగుతున్నది. దీనివల్ల కార్మికులు జీవనోపాధి లేక చాలా బాధపడుతున్నారు. మన ఇందిరాగాంధీ గారి వివాదం గరీబ్ హటావో అని యీ దారిద్ర్యం నిర్మూలించాలని ఉన్నప్పుడు కొంతమంది దరిద్రులకు వాళ్ళకు ఉపాధి

లేకుండా చేస్తున్నామంటే మనమే వాళ్ళను దరిద్రులుగా చేస్తున్నాము కనుక ఆర్థికెంట్ మెంట్ చెంటనే ఆపివేసి వాళ్ళను తిరిగి వాళ్ళ ఉద్యోగాలలో ప్రవేశపెట్టేటట్లు చేయాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కె. మంగతాయారమ్మ (కైకలూరు) :— అధ్యక్ష, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన యీ బిల్లును బలపరుస్తూ రెండు ముఖ్య విషయాలను మాత్రమే చెప్పదలచుకొన్నాను. బియ్యం ప్రత్యేక ధరల మాట యేమిటి ? రైతు నష్టపడిపోకుండా చూడాలి. పేదసాదలకు బలహీన వర్గాలకు బియ్యం అందుబాటులో ఉండేటట్లు చూడవలసిన బాధ్యత మనది, ఈ వర్గాలవారు మనమీద యెంతగానో ఆశ పెట్టుకొని ఉన్నారు. పట్టి మాటలతో గాక మనం చేతలతో చేసి వారిని ఆదుకోవలసిందని చెబుతున్నాను. అది జరిగేది యెప్పుడు ? ధరలను అదుపులో పెట్టండి. చౌక డిపోలను పెట్టించి వాటిద్వారా తినడానికి పనికివచ్చే బియ్యాన్ని మాత్రమే అందచేయించండి. ఒక విషయం మాత్రం చెబుతాను. మా ఎం.ఎల్ ఏ లది రోజువారీ ఉద్యోగం. వీరి విషయం కాదు, ఎస్.ఎస్ ఎల్.సి తప్పినవారు మాటకాదు, బి ఏ లు ఎం.ఏలు క్లాసులు తెచ్చుకొన్నఇంజనీయరింగ్ యూనివర్సిటీ పట్టభద్రులు విషయం ఒక ఉదాహరణ చెబుతాను-కాలేజీలో చేపలవృత్తి వడ్డీ కులస్థులు బి. ఇ. మెకానికల్ సెకెండ్ క్లాస్ తెచ్చుకొన్నారు. పాపం వాన్ ఇయి 6 సంవత్సరములు అయింది. ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్ చుట్టూ ఉద్యోగంకోసం తిరుగుతూనే ఉంటారు. శ్రీ కె. ఎల్. రావుగారు యేదో చెబుతూనే ఉంటారు. వారి గతి యేఁటి ? ఆఫీసర్ల చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఉంటారు. జాబ్ ఓరియంటల్ ఎడ్యుకేషన్ చాలా పెద్దమాట. ఒన్ జాబ్ ఫర్ ఒన్ ఫామిలీ మాట రోజూ వింటూనే ఉన్నాము. గౌరవనీయులైన ఆర్థిక శాఖామాత్యులు అనగాని గారు సరసులు, సహృదయులు, వెనుకబడిన వర్గానికి చెందిన వారు. వీటికి పరిష్కార మార్గం సాధిస్తారా ? మరల ఓట్లు 5 యేళ్ళకు అంటారా. మన్నించండి నా ఆవేదన బయటపెట్టాను. నాకు యీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ సి. వి. కె. రావు :— ఈ అప్రోప్రియేషన్ బిల్లు ద్వారా ప్రజల సొత్తును అపహరించడానికి పూనుకుంటున్నామని చెప్పవలసి ఉంటుంది. ఇది అప్రోప్రియేషన్ కాదు మిస్‌అప్రోప్రియేషన్ అనడం కూడా వాడుక అయిపోయింది. డెమక్రసీ అన్నప్పుడు యెంత అపహ్యాసంగా జరుగుతున్నదో దీనిని బట్టి రుజువు అవుతుందేమో నని భావిస్తున్నాను. ఇప్పుడు అధికారపార్టికి చాలా బలం ఉన్నది. ఏమి చేసినా చెల్లిపోతుంది. ఎంత డబ్బు దాచివేసినా, ఎన్ని కోట్ల రూపాయలు అప్పు చేసినా, ప్రజలపై పన్నులు విధించినా చెల్లిపోతుంది. అధికారపార్టి అధికారాన్నే దృష్టిలో పెట్టుకొన్నప్పుడు యీ దుస్థితి సంప్రాప్తిస్తుంది. మనము గమనించవలసిందేమిటంటే అధికారంలో ఉన్నాము కదా అని గర్వించకూడదు. మొన్నటి రోజున ఇందిరా గాంధీగారు కొన్ని నీతి వాక్యాలు అతి సుళువుగా చెప్పినారు. దీనిని బట్టి చూసినట్లయితే అధికారం మా చేతులలో కేంద్రీకరించిపోయిందనే గర్వంతో యీనాడు ఇక్కడ పాలించే వర్గము యొక్క నాయకురాలు ఉన్నదేమోనని భావిస్తున్నాను. ఈనాడు మా దయాదాక్షిణ్యాలమీద ఆపొజిషన్ బతుకుతోంది అనేటటువంటి దోరణి ఉన్నట్లయితే

విజంగా ఆఫ్రికాలో ఉన్నటువంటి నూతన స్వతంత్ర దేశం కూడా యిటువంటి వాక్కు సిగ్గుపడుతుందని నేను భావిస్తున్నాను. అపొజిషన్ పార్టి ప్రభుత్వం అధికారంలో ఉన్నవారి యొక్క దయాదాక్షిణ్యాలమీద జీవించేదికాదు. ఎవరూ కూడా ఒక్కొక్కరి ఒక నాయకుని యొక్క పార్టి యొక్క దయాదాక్షిణ్యాల మీద జీవించే వారు కాదు. ప్రజలయొక్క దయాదాక్షిణ్యం పైన ఆధారపడి వారియొక్క జీవిత పరిస్థితి బాగుచేసిన నాడే యీనాడు తమ బాధ్యతను నిర్వర్తిస్తారనే విషయాన్ని గమనించవలసి ఉంటుంది. కనుక ప్రతి ఒకరు యే పార్టికి, యే వర్గానికి చెందినప్పటికి యీ శాసనసభకు నేను పదేపదే హెచ్చరిస్తున్నాము. ఏది నీతి మార్గం. ఏది ప్రజాస్వామిక మార్గం, ఏది ప్రజలను రక్షించే మార్గం, ఏది దోపిడికి వ్యతిరేకమార్గం. ఏది పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకమార్గం అనేది మనం మరచిపోకూడదని హెచ్చరిస్తున్నాను. నిజంగా చూచినట్లయితే ఒక విధమైనటువంటి గొప్పలు చాటుకునేటటువంటి విధానం క్రింద అయిపోయింది. మొన్న ఇందిరాగాంధీగారు వచ్చినప్పుడు యీ పాలకవర్గం చేసిన హడావిడి చూసినట్లయితే యిది స్పష్టం అవుతున్నది. ఈ దేశంలో ప్రజలు తిండికి బాధపడకుండా ధరలు తగ్గించి అమ్మించి చేస్తానన్నమాట చెప్పలేదు. నిజంగా హంగామాను తయారుచేస్తున్నది. తన వెనకాల జండాలు ఎగర వేసే వారిని తన వెనకాల తన గురించి పొగిడేవాళ్ళను, తనను శ్లాఘించేవారిని తయారుచేస్తున్నది ప్రజాస్వామ్యంలో ప్రజల యెడల బ్రహ్మాండమైనట్టి విశ్వాసమే కాకుండా మహత్తర త్యాగంతో ప్రజల ఎడల పని చేయవలసివుంటుంది. ఇది పూర్తిగా ఆలోచించండి. మనం యీనాడు 640 కోట్ల రూపాయలకు పైగా వెచ్చించడానికి ఇప్పుడు 50 డిమాండ్లను పాస్ చేసినాము. ఈ 640 కోట్ల రూ.లు అధికారపార్టీ మంచి రావడంకాని, ఆకాశంనుండి రావడంకాని ఇందిరాగాంధి వర్గంనుండి రావడంకాని కానేకాదు. ఇది ప్రజలమీద కష్టార్జితంనుంచి వచ్చినటువంటి డబ్బు కనుక ప్రతీ పైసాకూడా ఖర్చు చేసేటప్పుడు బహుళ బాధ్యతతో వ్యవహరించవలసి ఉంటుందని మనవిచేస్తున్నాము. కనుక ప్రప్రథమంగా మనం చూడవలసింది యీ శాసనసభ అయిన తర్వాత శాసన సభలోని ప్రతి సభ్యుడు తన బాధ్యతను ప్రజలయెడల నిర్వర్తించే విధంగా వ్యవహరించాలి. ప్రతిపక్షాల అందరిని మనజేబులో పెట్టుకుండామని, ఏ పార్టీకి, ఏ కులానికి యెక్కువబలము ఉన్నదో వారినందరిని మనజేబులో పెట్టుకుండామనే ధోరణి పెట్టుకోకూడదని హెచ్చరిస్తున్నాము. నాన్ పార్టీ రాహితమైనటువంటి సమాజం ఉద్భవించాలంటే వర్గ బేధాలు లేనటువంటి ఉత్తమసమాజము ఉద్భవించాలంటే దోపిడీవిధానాన్ని నిర్మూలించే విధానం అవలంబించాలి. అందుకు కంకణం కట్టుకోమని సభ్యుని హెచ్చరిస్తున్నాను. అయితే యిప్పుడు పరిపాలన విధానము అంతా 3 కాళ్ల మీద నడుస్తున్నది. ఒకటి కరప్షన్, ఇన్‌ఎఫిషియన్సీ, ఎక్స్‌ప్లాయిటేషన్, ఇది ప్రతిదశలో మనలను ఎదుర్కొంటున్నది. దానిని నిర్మూలించండి. ఈనాడు రూలింగ్‌పార్టీలో విపరీతమైనటువంటి కరప్షన్ ఉన్నది. వర్క్‌టెన్‌లో కరెప్షన్ జయలుదేరింది. ఎందుచేతనంటే నాయకత్వం వహిస్తున్నటువంటి రూలింగ్ పార్టీ పరిపాలనటువంటి విధానంలో పెట్టిక పోయినట్లయితే వర్క్‌టెన్‌కూడా పాడైపోతుంది. వర్క్‌టెన్ పాడయిపోయినట్లయితే ప్రజలకుకూడా అపకారం పంప్రాప్తిస్తుంది. కనుక ప్రధానమైన బాధ్యత నాయకత్వంపైన ఉన్నదని చెప్పి

హెచ్చరిస్తున్నాను. ఇప్పుడు నేను తమముందు ఒక ముఖ్యమైన విషయం పెడుతున్నాను. అది ఈ శాసనసభలో పనిచేసే సిబ్బందియొక్క కోరికలనుగురించి. ఇక్కడ పనిచేసే వారు నిజానికి అతి సన్నిహితంగా ఉండడమేకాకుండా యీ కార్యక్రమానికి దోహదంగా ఉన్నారు. నేను మొన్ననే కోరాను. ప్రజాప్రతినిధులుగా, శాసనసభ్యులుగా మనం ప్రజాస్వామిక విధానాన్ని నడుపుతున్నాము. ఇక్కడ పనిచేసే వారు స్వీపర్ దగ్గరనుంచి సెక్రటరీవరకు తమతమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ప్రత్యేకంగా ఈ సమయంలో ఒక్క నెలరోజుల జీతం వారికి ఇవ్వమని నేనుకోరాను. దానిపైన తక్షణమే ఒక ప్రకటన ముఖ్యమంత్రిగారిని చేయమని నేను కోరుతున్నాను. అనుకూలంగా చేయమని నేను కోరుతున్నాను. ఇది చాలా అవసరమైనటువంటిది. నేను ఒక ఉదాహరణ చేస్తూ ఉన్నాను. ఎమ్.ఎల్.ఏ లకు ఎక్కువ ఇవ్వవలసిన అవసరంలేదు. మెంబర్లు కోరితే ఇవ్వవచ్చునుగాని నా ఉద్దేశంలో ఇంత త్యాగంచేసి ప్రజలకు సేవచేయడానికి వచ్చాముగాని మనం సౌఖ్యంగురించి రాలేదు. ఈనాడు పని సౌంభ్యము సదుపాయాలు కావాలి. అవిలేవు. పని సౌలభ్యానికి సదుపాయాలు కల్పచేయమని నేను కోరుతున్నాను. ఎమ్. ఎల్. ఏ. లు చాలా డబ్బు ఉన్నవాళ్లు లేకపోతే ఇప్పుడు డబ్బులేనివాళ్ళు వచ్చారంటే వాళ్లు ఇందిరాగాంధీ పుణ్యమంటూ వచ్చి ఉండవచ్చు. ఏమైనప్పటికీకూడా ఈనాడు మనం ప్రధానంగా చూడవలసింది స్వీపర్ దగ్గరనుంచి, ఎల్.డి.సి. దగ్గరనుంచి, యు.డి.సి. దగ్గరనుంచి, సూపర్‌వైజర్ దగ్గరనుంచి, రెండు హాస్టల్స్‌లో ఉన్నటువంటి వారు, ఇక్కడ ఉన్నటువంటి వాళ్లు, వీళ్ళందరకు ఒక్క నెల రోజులజీతం ఖచ్చితంగా ఇచ్చేసేయమని నేను కోరుతూ ఉన్నాను. అది స్పీకర్‌గారుకూడా అనుకూలంగానే చూశారు. అది ఆర్థిక శాఖామంత్రిగారి చేతులోఉంది. ఆయన యీ విషయంలో సానుభూతితో పరిశీలిస్తారని ఆశిస్తున్నాను ఇక 4, 5 డిమాండ్స్ ఉన్నాయి. కొద్దికొద్ది మాటలు చెప్పి నేను ముగిస్తాను. ఇక్కడ యీ సర్వీసెస్ విషయంలో, చాల కంపెంపెడ్ సర్వీసెస్ ఇక్కడ అవసరం. శాసనసభలో నేను కూర్చోవచ్చు బయటికి వెళ్ళవచ్చు కాని ఇక్కడ పనిచేసే స్టెనోగ్రాఫర్‌లు, గుమాస్తాలు మొదలైనవారు ఇక్కడ అన్ని గంటలూ పనిచేయవలసి ఉంటుంది. వారు కంపెంపెడ్‌గా ఉండాలి అనేట్లయితే No rules should be introduced that go against their interest without their consent. Include the Legislature Department in the common pool. Drafting of the employees from outside and thus depriving the interests of the service personnel; many vacant posts are not filled up though efficient service is needed for the legislature to function effectively అని నేను కోరుతూవున్నాను.

With regard to the Selection Grade posts also promotions to selection Grade Posts in certain categories of services such as Assistant Secretaries are pending since two years while their counterparts in other departments are enjoying the fruits thereof since two years We found the services of the Sectetary essential and it has been extended to 3 years. I felt one year is good enough. Why did you not look at small posts? Non-fixation of seniority, non-confirmation of certain categories of employees is hanging in the air. Anamolies in the pay scales of Asst. Telugu Translators and gazetting the posts of Translators and Asst. Editor of Debates is also to be effected.

Mr. Deputy Speaker : Please pass it on to the Finance Minister

శ్రీ సి.వి కె. రావు :- ఇక్కడ ఇంకొకటి ఏమిటిలంటే, ఇక్కడి హాస్టల్స్‌లో చౌకీదార్లు, స్వీపర్లు చెంపరీగా ఉన్నారు. వాళ్లని పర్మనెంటు చేయమని నేను కోరుతూ ఉన్నాను. కంటెంటెడ్ సర్వీసెస్ లెజిస్లేచర్‌లో చాలఅవసరం. ఆర్థిక మంత్రిగారికి యీ డిమాండ్స్ నేను పంపిస్తాను. Preparation of panel for making appointments and promotions from among the service personnel, equal benefits to all the employees గురించి ఆలోచించాలి.

శ్రీ ఎమ్. నాగదాస్ (సర్వేపల్లి) :- అధ్యక్ష, మనం ఇప్పటికి నెలరోజులుగా యీ బడ్జెట్ చర్చిస్తున్నాము. ఈ డిమాండ్స్ అన్నీ చూస్తూఉంటే మనం ఏమి ప్రజలదగ్గ నుంచి డబ్బువసూలుచేసి ఇక్కడ ఆఫీసర్లకు కంట్రాక్టర్లకు కొంతమంది పొలిటికల్ పార్టీలవాళ్లకి యీ ప్రజలడబ్బును అంతా కూడా పంచేవానికి మనం ఇక్కడ కూర్చున్నట్లుగా కనబడుతూఉంది గాని ప్రజాసేవ చేసేదానికి మనం ఈ డబ్బుని ఖర్చుపెట్టుగా లేక దేశానికి అభివృద్ధి చేసేదానికి ఈ డబ్బును ఖర్చుపెడుతున్నట్లుగా కనబడడంలేదు. ముఖ్యంగా ఆఫీసర్స్ చాల జీతాలేగాక లంచాలు వేల రూపాయలలో సంపాదిస్తున్నారు. ఆ కరప్షన్‌ను ఆపుచేసేదానికి ఎలాంటి ఆలోచన ఈ ప్రభుత్వం చేయడం లేదు. కొంతమంది కష్టపడి లక్షలర్లు వాళ్ల విలాసాలకోసం ఈ దేశంలో ఉండే సంపదను అంతా ప్రభుత్వం ధారపోసి వాళ్ల చేతులకి ఇస్తున్నట్లుగా కనబడుతుంది. కాబట్టి కరప్షన్ తీసేదానికి తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం ఇంకా ఎట్లా కనబడుతుంది అంటే It is a Government of officers, by the officers and for the officers గా కనబడుతుందిగాని Government of the people, by the people for people గా కనబడడం లేదు. దీంట్లో తగినటువంటి విప్లవాత్మకమైనటువంటి మార్పులు తీసుకు రావాలని చెప్పి నేను ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను. ముఖ్యంగా ఆర్థిక మంత్రిగారు వీకర్ సెక్షన్‌లోనుంచి వచ్చినవారు కాబట్టి కొంత మార్పు ఈ బడ్జెట్‌లో తీసుకు వచ్చినారు వారికి నేను ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ముఖ్యంగా హరిజన డెవలప్‌మెంటు కార్పొరేషన్ అనేదానిని ఒక దాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా బ్యాక్‌వర్డు క్లాస్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ కూడా ఒకి దానిని ఏర్పాటు చేస్తామన్నారు వారికి నా ధన్యవాదాలు. కని కార్పొరేషన్ ఏర్పాటు చేసినంత మాత్రాన ప్రయోజనం లేదు. దానికి తగినటువంటి డబ్బుసుకూడా సమకూర్చి ఎక్కువ డబ్బును వీకర్ సెక్షన్స్‌కు అప్పు పెట్టేటటువంటి మార్గాలు వెతకాలని నేను వారికి మనవి చేస్తున్నాను. వీకర్ సెక్షన్స్‌కి పెద్ద, పెద్ద ప్రాజెక్టులు కట్టినందువల్ల లేకుంటే పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ పెట్టినందువల్ల ఎలాంటి లాభం లేదు. వీకర్ సెక్షన్స్‌కి కాటేజ్ ఇండస్ట్రీస్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, మైనర్ ఇరిగేషన్, ట్యూబ్ వెల్స్ డగ్ వెల్స్ చిన్న చిన్న టాంక్స్ ఇటువంటివి పెట్టి వారి ఆర్థికాభివృద్ధికి వారి సాంఘిక వృద్ధికి తోడ్పడాలని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ముఖ్యంగా వీకర్ సెక్షన్స్ వాళ్లు గవర్నమెంటులో ఉంటేగాని వారికి న్యాయం కలగదని చెప్పి వీకర్ సెక్షన్స్‌కి

ఇక్కడ కాంగ్రెస్ పార్టీ స్థానాలు ఇవ్వడం జరిగింది. కాని ఆ గవర్నమెంటు పారిపోవటంలో ఉద్యోగాలు ఇచ్చేప్పుడు గాని లేక స్టేట్యుటరీ బాడీస్ చైర్మన్ డైరక్టర్ ఇటువంటి పదవులు ఇచ్చేప్పుడు గాని వారికి రావడం లేదు. పబ్లిక్ అండర్ టేకింగులు పెట్టినా లేకుంటే స్టేట్యుటరీ ఆర్గనైజేషన్ పెట్టినా చైర్మన్, డైరక్టర్ అందరినీ ఈ సెక్రటరీలనే తీసుకువచ్చి, ఈ గవర్నమెంటు ఆఫీసర్లను ఒక్కొక్క ఆఫీసరని 12, 14 సంవత్సరాలలో డైరక్టర్లుగా చైర్మన్లుగా చేస్తున్నారు. ఈ విధానాన్ని మార్పుచేయాలని చెప్పి గవర్నమెంటుకి నేను మనవి చేస్తున్నాను. అధ్యక్ష స్పీకర్ సెక్షన్స్‌కి 60 శాతము స్థానాలు అన్ని ఆర్గనైజేషన్స్‌లో whetner they are gov rn ental o.ganisations or quasi-govermental o.ganisations వీటిల్లో ఇవ్వాలని చెప్పి మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఇప్పుడు కోఆపరేటివ్ డిపార్టుమెంటు తీసుకుంటే అక్కడ డిస్ట్రిక్టుకు మార్కెటింగు సొసైటీలను చేతిలో పెట్టుకున్నాము. గత్తా ధిపత్యాన్ని చెలాయిస్తూ కొన్ని కొన్ని రాజకీయ కుటుంబాలు లక్షలకొలది ప్రజల డబ్బు దిగమ్రింగేస్తున్నారు. వారిమీద చర్య తీసుకునేది లేదు. ఇప్పుడు మున్సిపాలిటీలను తీసుకుంటే దాదాపు 6½ కోట్ల రూపాయల వివిధ రకాల ఆడిట్ అబ్జక్షన్స్ వచ్చినాయి. అంటే ఈ మున్సిపల్ కమిషనర్, ఈ మున్సిపల్ చైర్మన్ వారి అనుయాయులు 6 కోట్ల రూపాయలు తినేసినారని గవర్నమెంటు అరగలేకుండా ఉంది. మున్సిపల్ సంస్థలు పంచాయతీరాజ్ సంస్థలు, కోఆపరేటివ్ ఆర్గనైజేషన్స్ కొన్ని కొన్ని పొలిటికల్ పార్టీలు చేతుల్లో పట్టుకొని వాళ్ళ ప్రయోజనానికి ప్రజల డబ్బు లంతా దుర్వినియోగం చేస్తూ దిగమ్రింగేస్తున్నారు. ఇటువంటి దాన్ని అరికట్టాలి. ఇటువంటి కరప్షన్ తీసేసే దానికి ప్రయత్నం చేయాలి అని చెప్పి మనవి చేస్తున్నాను. హరిజనులకు గవర్నమెంటు చేసే ఒక మంచి కార్యం ఏమిటి అంటే అది ఎడ్యుకేషన్. వాళ్ళకి ఫ్రీ ఎడ్యుకేషన్ హాస్టల్ ఫెసిలిటీస్ స్కాలర్‌షిప్స్ విరివిగా ఇవ్వాలి. దాదాపు 12 లక్షల హరిజన కుటుంబాలు ఉన్నాయి. ఒక్కొక్క కుటుంబంలో ఒకరైనా చదువుకునే దానికి హాస్టల్ ఫెసిలిటీస్, అవీ అన్నీ కలుగ చేయాలని చెప్పి మనవి చేస్తున్నాను. ఇటువంటి హాస్టల్ ఫెసిలిటీస్ కలుగచేసే దానికి బదులుగా ఉన్నవాటిని తీసేయడానికి ఇప్పుడు వచ్చిన మంత్రిగారు ఇప్పుడు ఉన్న ఆఫీసర్లు curtailment of their opportunities దాన్ని ఎట్లా చేయడమా అనేదే కంటిఱగా కట్టుకున్నట్టుగా కనబడుతుందిగాని హరిజన అభివృద్ధి చేయాలని వాళ్ళు ఏమాత్రం కూడ ఆలోచన చేయడం లేదు. కనుక ఈ పంచాయతీరాజ్యం ఈ హెడ్‌డిటరీ విలేజ్ ఆఫీసర్స్ సిస్టమ్ ఉన్నంతకాలం మనం సోషలిజాన్ని ఎస్టాబ్లిష్ చేయలేము. కనుక ఈ పంచాయతీ రాజ్యాన్ని వెంటనే రద్దు చేయాలని నేను కోరుతున్నాను. హెడ్‌డిటరీ విలేజ్ ఆఫీసర్స్‌ని కూడా వెంటనే రద్దు చేసి రిగ్యులర్ ఆఫీసర్స్‌ని వేయాలని కోరుతున్నాము. అదే మాదిరిగా మున్సిపల్ సెటప్‌లో చైర్మన్‌ను వాళ్ళను డైరెక్టుగా ఎన్నిక చేసుకునేటు ఒక టరమ్ ఉన్నవారిని మళ్ళీ రెండో టరమ్‌కు ఉండకుండా ఉండేట్లు చేయాలని కూడా మనవి చేస్తున్నాను. ఈ రకంగా చేయకపోయినట్లయితే భవిష్యత్తులో సోషలిజాన్ని ఏ మాత్రం కూడా అమలు జరపలేము, ఎస్టాబ్లిష్ చేయలేము.

అక్షరాలా ఒక మాట. ఈ పేద ప్రజానీకము మీద ఆర్థిక మంత్రిగారు ఎక్కువ పన్నులు వేస్తున్నారు. ఈ కమోడిటీస్ మీద, సర్వీసస్ మీద మనకు 95 ఎర్నింగ్సు ఇన్కం వస్తుంది గనుక ఈ పేద ప్రజానీకానికి కనీసం వారి నెసిసిటీస్ ఆఫ్ లైఫ్ మీద టాక్సు వేయకుండా ఉంటే బాగుంటుంది. సోషలిస్టిక్ సమాజము నిర్మిస్తాము అని చెప్పేటటువంటి ప్రభుత్వము కనీసం ఈ పేద ప్రజానీకానికి వారి నెసిసిటీస్ ఆఫ్ లైఫ్ మీదనైనా టాక్సెస్ లేకుండా చేయాలని ప్రభుత్వమునకు మనవి చేసుకొంటూ నెళవు తీసుకొంటున్నాను.

శ్రీ జి సోమశేఖర్ (హిందూపురం):—అధ్యక్ష ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టినటువంటి ఈ అప్రోప్రియేషన్ బిల్లును సమర్థిస్తున్నాను. సుమారు 640 కోట్లు 56 వన్దలు క్రింద మేము ఆమోదించడం అయింది. మన ఎలెక్షన్సు అయి సుమారు ఆయిదు నెలలు అవుతుంది. ఈ 5 నెలలనుంచి రెండు సార్లు అసెంబ్లీ సమావేశము అయినాము. కాని ఈనాటికి కూడ మా ప్రాంతంలో పల్లెలలో గాని పట్టణాలలోగాని నీటి వసతి వీ మాత్రము లేదు. కనీసం దానికొరకు ప్రయత్నం చేయడానికి కూడ ఇది వరకు పూనుకోలేదు. మా రాయలసీమ ప్రాంతములో అడుగుతున్నారు. ఎలెక్షన్సు జరిగి 5 నెలలు అయినా కూడ, మాకు నీటి వసతి కల్పించలేదు, మీరు ఎందుకు పోతున్నారు అసెంబ్లీకి అని ఆడవాళ్లు బజార్లలో అడుగుతున్నారు. మరి మన ప్రభుత్వము ఎంత బలహీనంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు దీన్నిబట్టి. రాయలసీమలో క్షామ పరిస్థితి చూస్తామా, అక్కడ క్షామ దేవత ఎప్పుడూ తాండవమాడుతూ ఉంటుంది. చాలా తరచుగా క్షామానికి గురి అవుతున్నాము. రెండేళ్లు వర్షము పస్తే, నాలుగేళ్లు రావడంలేదు. నిన్న చీఫ్ మినిస్టరు కూడ 5 సంవత్సరములకొకసారి. రెండుసార్లు క్షామము వస్తూనే ఉంటుందని చెప్పినారు. ఏదో అంతో ఇంతో వర్షము వచ్చి చెరువులు నిండినప్పుడు అక్కడ సేద్యము చేసుకోడానికి, పంటలు పెట్టుకోడానికి రైతులకు ఏమీ సౌకర్యాలు కలుగ జేయడంలేదు. మా హిందూపురము తాలూకాలో 15 వదునులు వర్షము వచ్చి చెరువు నిండితే, అక్కడ రైతులు పంటు పెట్టుకోడానికి కావలసిన మాన్యూర్ లభించడం లేదు. ఈ విషయం గురించి మన వ్యవసాయ శాఖా మంత్రిగారికి నేను ప్రత్యేకంగా ఒక లెటర్ వ్రాసాను. ఇప్పుడు అక్కడ బ్లాక్ మార్కెట్‌లో పది రూపాయలకు ఒక సంచి అమ్ముతున్నారు. పబ్లిక్‌గా పేపర్లు వేసి పాంప్లెట్సు వేసి అమ్ముతున్నారు. మొదలే వారికి లిండి లేకుండా బాధపడుతూ ఉంటే మరి ఈ మాన్యూర్‌ను బ్లాక్ మార్కెట్‌లో ఎట్లకొనగలుగుతారో ఆలోచించాలి. మరి ఏదో వర్షము వచ్చింది, చెరువుకు నీళ్ళు వచ్చినాయి, పంట పెట్టుకొందామనుకొంటే, ఎరువులు కూడ ఇచ్చే స్థితిలో లేదు ప్రభుత్వము ఈ విధంగా బ్లాక్‌లో కొనడం ద్వారా ఇప్పటికి కనీసం 3.4 లక్షలవరకు అదనంగా ఇచ్చి ఉంటారు.

శ్రీ కాకాని వెంకటరత్నం.—3500 బస్తాలు అక్కడికి పంపించవలసిందని చెప్పితే పంపించామని వాళ్లు చెప్పుతున్నారు. మీరేమో రాలేదని చెప్పుతున్నారు. మేము ఫోనులో కూడ చెప్పాము.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—అవన్నీ త్రిశంక స్వర్గములో ఉన్నాయేమో చూడండి.

శ్రీ కాకాని వెంకటరత్నం :—పంపించామని చెప్పితే నమ్మకము లేకపోతే ఎట్లా ?

శ్రీ వి. సత్యనారాయణ :—మినిస్టరుగారు చెప్పింది వాస్తవము, మొందరు చెప్పింది కూడ ఆంరకంటే వాస్తవము.

శ్రీ జి సోమశేఖరం :—నేను రేపోజు రుజువు చేస్తాను ఒబ్లిక్‌గా పోయి చూపిస్తాను. బ్లాక్ మార్కెట్ రేటుకు పబ్లిక్‌గా అమ్ముతున్నారు. 10 రూపాయలకు ఒక సంచి ఎక్కువగా అమ్మలేదంటే నేను రాజీనామా పెట్టడానికి సిద్ధంగా ఉన్నాను.

రడువాత ఒక కోటి, 60 లక్షల రూపాయలు అనంతపురము జిల్లాలో శాశ్వత క్షమ నివారణ కొరకు ఇచ్చారు. సాయిల్ కన్‌సర్వేషన్ క్రింద ఆ డబ్బు నాశనమై పోయింది ఆ రకంగా అనంతపురము తీరని నష్టము జరిగింది. కనుక మళ్ళీ గవర్నమెంటు అక్కడ శాశ్వత కరువు నివారణ కొరకు ఇచ్చినటువంటి కోటి, 60 లక్షల రూపాయలను మళ్ళీ ఇప్పి చవలసినటువంటి దార్యత ప్రభుత్వానికి ఉన్నదని చెప్పతున్నాను ఎందుకంటే ఆ డబ్బు సర్వనాశనమైపోయి ది. ఆమన్నటికీ గవర్నమెంటు ఇంతవరకు ఏమి చేస్తున్నది అంటే ఏమీ చేయిడంలేదు రడువాత ఎడ్యుకేషన్ విషయంలో, మా హిందూపురంలో ఒక ప్రయివేటు కాలేజి ఉన్నది అక్కడ రెండువేల మంది ఉన్నారు అక్కడ పేదవాళ్ళ దగ్గర కూడ హెచ్చు ఫీజు వసూలుచేస్తున్నారు మన గవర్నమెంటు దానికి గ్రాంటు ఇస్తున్నారు నేను అడుగుతున్నాను అక్కడ అటువంటి ప్రయివేటు కాలేజి ఎందుకు నడవాలి, గవర్నమెంటు ఎందుకు దానిని టేక్ ఓవర్ చేసుకోదని ? చీఫ్ మినిస్టరుగారికి రెండు మూడు రాంచాలు ఇచ్చుకొన్నాము, టెలిగ్రామ్సు ఇచ్చినారు. మన డబ్బుతో గవర్నమెంటు ఎందుకు నడపకూడదని ? తరువాత అక్కడ లెక్చరర్సుకు నాలుగు నెలలనుంచి జీతాలు సరిగా ముట్టడం లేదు విద్యార్థులకు విద్య సరిగా నేర్పడం లేదు.

ఇక రిగ్గు విషయంలో ఆంధ్ర రాయలసీమ డబ్బుతో రిగ్గు కొన్నారు. కాని మా అనంతపురం జిల్లా రిగ్గు ఇక్కడ డైవర్టు చేసినారు మాకు రిగ్గు లేకుండా, సీళ్ళు లేకుండా చేస్తున్నారు. కావాలంటే ఇది మేము రుజువు చేస్తాము. లేదంటే నేను దేనికైనా సిద్ధంగా ఉన్నాను. ఇక అనెంప్లాయిమెంటు విషయంలో అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్సు 1400 మంది ఉన్నారు, ముప్ఫైరు, నలభైరు మంది వెటర్నరీ గ్రాడ్యుయేట్సు ఉన్నారు. State Bank నుంచి సెంట్రల్ గవర్నమెంటు కొన్ని డెవలప్‌మెంటు ఆఫీసులు ఓపన్ చేయాలని చెప్పింది. ఇప్పటికి మూడు ఓపన్ చేశారు. కనీసం మనకు 20 అయినా వస్తాయి. 20 ఆఫీసులు ఓపన్ చేస్తే, 240 బ్రాంచీలు ఓపన్ చేయవచ్చు, ఒక్కొక్కదానికి ఇద్దరిద్దరిని వేసుకొంటే కూడ 500 మందికి ఉద్యోగాలు కల్పించవచ్చు. ఈ విషయం గురించి అరిక మంత్రిగారికి ఇదివరకు నేను 2, మూడ్లు చెప్పినాను. మీరు స్టేట్ బ్యాంకును కన్‌సల్ట్ చేయండి కొందరిని ఎం.ఎల్.ఏలను కన్‌సల్ట్ చేయండి. ఎందుకంటే 294 కోట్ల రూపాయలు యు పి లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున, ఇతర కమెర్షియల్ బ్యాంకుల తరపున

ఇచ్చారు. మరుసు 20 కోట్లు మాత్రమే ఇచ్చారు. మన దగ్గర డబ్బు లేదు కాబట్టి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇతర కమర్షియల్ బ్యాంక్సు దగ్గర షార్టు లోన్సు గాని, మిడ్‌టరం లోన్సు గాని రైతులకు కల్పించి, ఆ విధంగా వారికి ఉద్యోగాలు కల్పించడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. అవి ఇంతవరకు చేయలేదు. అయిదు నెలల నుంచి ఇది చెప్పుతున్నప్పటికీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఎవరూ కన్‌సల్ట్ చేయడంలేదు. ఎవరూ కన్‌సల్ట్ చేయకపోతే, వాళ్లంతకు వాళ్లు ఏమీ చేయరు. ఈ విషయం గురించి నేను ఆర్థిక మంత్రిగారికి 2. 3 సార్లు చెప్పాను.

కరువార బస్సు రూట్సు విషయంలో చూస్తే, జనరల్ మేనేజరు రాయలసీమలోనే కొత్త రూట్సు తీసుకొచ్చారు. బస్సు రూట్సు నేషనలైజ్ చేయడానికి నాకేమీ అభ్యంతరం లేదుగాని. రెండు వేల చిల్లర బస్సులు కొనాలంటే ఇప్పుడు డబ్బు లేదు. ఇచ్చిన నాలుగు కోట్లలో ఒక కోటి, 50 లక్షలు ఉద్యోగులకు బాకీ పడినాము. ఇంకా రెండున్నర కోట్లతో బస్సులు కొనాలి. అసలు ఉన్నవే సరిచేసుకోలేని పరిస్థితిలో, కొత్తవాటికి మనము డబ్బు ఖర్చు పెట్టలేము మన దగ్గర డబ్బు లేదు ఉన్నవన్నీ సంచేసిన కరువార, మళ్ళీ కావలసి ఉంటే కొత్తవి తీసుకోవచ్చు అసలు రాయలసీమ మొదలే వెనుకబడిన ప్రాంతము. అటువంటప్పుడు ఇప్పుడు ఉండేటటువంటి జనరల్ మేనేజర్ అదే పనిగా రాయలసీమను తీసుకొన్నారు ఆయన కానడ మనిషి కాబట్టి ఆంధ్రలో పొటెన్షియల్ ఎవర్ ఉన్నప్పటికీ, రాయలసీమను టేకప్ చేసినారు. ఇది మాకు మరొక అన్యాయము. లీజుకు ఇవ్వండి, లీజుకు ఇస్తే అన్ని బస్సులు, తప్పకుండా వేలము వేస్తే కొనుక్కొంటారు దాని ఎందుకంటే క్వార్టరుకు 110 రూపాయలు ఇస్తున్నారు ఒక్కొక్క సీటుకు. మరి 50 సీటుకు రూ. 5500 ఇస్తున్నారు. ఆ విధంగా ఒక సంవత్సరానికి 22 వేల రూపాయలు టాక్సు చెల్లిస్తున్నపుడు గవర్నమెంటుకు ఒక బస్సు మీద, కాబట్టి లీజుకు ఇస్తే ఎవరైనా కొనుక్కొని సక్రమంగా నడుపుతారు కదా అక్కడ 15,900 ఎకరాల చెరకు తోటలు ఉన్నవి. అక్కడ ఒక సుగర్ ఫ్యాక్టరీ పెట్టమంటే ఇంతవరకు పెట్టలేదు ఇంతవరకు దానిని గురించి పర్యవేక్షణ జరపకుండా ఉన్నారు. 15,900 ఎకరాలతో చెరకు తోట ఉన్నట్లు కలెక్టర్ నుంచి రిపోర్టు వచ్చింది. అక్కడ సుగర్ ఫ్యాక్టరీ పెడితే 800 మందికి ఉద్యోగం దొరుకుతుంది. ఇవాళ చక్కెర ధర చాలా ఎక్కువగా ఉంది అక్కడ సుగర్ ఫ్యాక్టరీ పెడితే ప్రజలకు చక్కెర కొరత కూడ తీరుతుంది. ఎలక్షన్సు టైమ్‌లో మనం చెప్పిన మాటలు అమలు జరపకపోతే పెద్ద విప్లవం జరిగి అందరం సర్వనాశనము అవుతామని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డా. వి. చక్రధరరావు (నిజాంబాద్) : — అధ్యక్ష, ఈ రోజు ఆర్థిక మంత్రిగారు 620 కోట్లకు సంబంధించి అప్రోప్రియేషను బిల్లు ప్రవేశపెట్టారు. దానిపు 55 డిమాండ్స్‌పైన చర్చలు జరిగినవి. అందులో 40 కోట్లు మాత్రమే లోటు చూపించారు. ఆ కొరత ఎట్లా తీరుస్తారో ఇంకా తెలియదు. ఇవాళ ఎక్కడ చూసినా వర్షాలు లేవు. క్షామ పరిస్థితి ఉంది. మళ్ళీ ఫేమిను కండిషన్సు ప్రచారమవుతుంది. ఈ 40 కోట్లు

రూపాయలుకొరత తీర్చటానికి ప్రజలపైన అవసరంగా టాక్సెస్ భారం వేయకుండా మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకువచ్చి యీ లోటు పూర్తి చేయటానికి ప్రయత్నం చేయాలని కోరుకున్నాను. ఈ రోజు అందరు కరప్షను, కరప్షను అని అంటున్నారు. అది న్యాయమైన మాట. నిజమైన పరిస్థితి. కరప్షను పెరిగిపోతున్నది. కరప్షను పెరిగిపోవటానికి కారణం ఏమిటి అన్నది ఆలోచించవలసిన విషయము. ఈ రోజు ధాన్యం పరిస్థితి చాలా అవకతవకలుగా ఉంది. ఎక్కడ చూసినా ధరలు పెరిగిపోతున్నవి. ఇవాళ సామాన్య మానవుడు బ్రతికే పరిస్థితి ఉన్నదా అన్నది గమనించవలసిన విషయము మన ప్రభుత్వ ఉద్యోగులకు సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులకు–మన స్టేటులో పనిచేస్తున్న సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులకు ఉన్న జీతభత్యాలలో చాలా వ్యత్యాసము ఉన్నది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒకే వేతనాలు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మన ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చినా, ప్రభుత్వం ఆలోచించటలేదు. కరప్షను తగ్గాలంటే ఇది కూడ ఆలోచించవలసిన విషయము. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు పెంచటానికి ప్రభుత్వం దీర్ఘంగా ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. అందరు రైల్వేల విషయం మాట్లాడినారు. రామగుండంనుంచి నిజామాబాదుకు రైల్వే లైను వేయాలనేది–20 సంవత్సరాల క్రిందట సర్వే అయి ఉంది. ఆది ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురాలేదు. ఈ రోజు రామగుండం ప్రాంతంలో ఎన్నో ఫ్యాక్టరీలు ఉత్పన్నం అయినవి. లేబరర్స్ ఎంతోమంది పోయేవారు ఉన్నారు బొంబాయి నుంచి వచ్చేవారికి నిజామాబాదు ఒక్కటే దారి. కాబట్టి రామగుండం నుంచి జగత్యాల ద్వారా నిజామాబాదుకు ఒక రైల్వే లైను వేయటానికి ఇదివరకు వీదైతే సర్వే జరిగిందో, దాని విషయం మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి అక్కడ రైల్వే లైను ప్రారంభించాలని కోరుతున్నాను. నిజామాబాదులో నీటికొరత చాలా ఎక్కువగా ఉంది. ప్రజలకు చాలా కష్టంగా ఉంది. అక్కడ వర్షాలు లేవు. సింగూర్ రిజర్వాయర్ కడితే నిజామ్‌సాగర్ పరిస్థితి కొంతవరకు మెరుగుపడే అవకాశాలు ఉన్నవి. నిజామ్‌సాగరులో నీరు తక్కువ అయితే యీ సింగూర్ రిజర్వాయరునుంచి నీరు తీసుకువెళ్లే అవకాశాలు ఎస్తాయి. అని ఇదివరకు రాష్ట్రప్రభుత్వం అన్నది. సింగూర్ రిజర్వాయరునుంచి హైదరాబాద్ పట్టణానికి కూడ త్రాగేదానికి నీరు తెచ్చుకొనే అవకాశం ఉంది. కాని ఇపుడు ఆ ప్రాజెక్టు తీసుకోకుండా–నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులంటున్నారు. ఆ సింగూర్ ప్రాజెక్టు తీసుకొండే మెదక్, నిజామాబాద్‌జిల్లా ప్రజలకు, హైదరాబాద్ పట్టణానికి చాలా అక్కరకు వస్తుందని మనవిచేస్తున్నాను.

ఈరోజు ప్రతి గ్రామానికి ఎలక్ట్రిసిటీ కావాలి. విద్యుత్ దీపాలు కావాలి. తెలంగాణాలో ఏ గ్రామాలకు ఎలక్ట్రిసిటీ లేదో, ఆ గ్రామాలకు వెంటనే ఎలక్ట్రిసిటీ తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేయాలి. ఎన్నో పాత చెరువులు కుంటకడిపున్నవి. వాటిని సర్వే చేసి రీపేరింగ్ చేయాలి. బుల్‌డోజర్స్‌వెట్టి డీపెనింగ్‌చేసి వాటి కెపాసిటీ పెంచాలని కోరుతున్నాను. రెమ్యూనరేటివ్ స్కీమ్సు కావనిచెప్పి, ప్రభుత్వం

ఆలోచించటంలేదు. కొన్నిచోట్ల రెమ్యూనరేటివ్ స్కీమ్ను గురించికూడ ప్రభుత్వం ఆలోచించటంలేదు. పబ్లిక్ సెక్టార్లో ఉన్న ఇండస్ట్రీస్ నష్టంతో నడుస్తున్నవి. రోడ్ ట్రాన్స్పోర్టు కార్పోరేషనుకు ఒక్క పట్టణంలోనే కోటి 13 లక్షల నష్టంఉంది. జిల్లాలో 4 వీల్, 3 వీల్ కంపోస్ ప్రభుత్వ బస్సులు బయలుదేరడానికి ముందుగా నడుస్తున్నవి. పోలీస్వారే పాసింజర్స్ను ఆ కంపోస్లో కూర్చోబెతతారు. బస్సువాటికి, పోలీసువారికి, గవర్నమెంటుకు సంబంధం లేకపోతే ఆ కంపోస్ నడవవు. ఈ కంపోస్ నడవడంవల్ల ఆర్. టి. సి. రావలసిన రాబడి తగ్గుతున్నది. కాబట్టి ఈ కంపోస్ నడవటమును ఆరిటి ట్రాన్స్పోర్టు ఆదాయం పెరిగేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. హెల్తు డిపార్టుమెంటులో హాస్పటల్కు కావలసిన మందులు కొనటానికి లోకల్ పర్చేజెస్ అంటున్నారు. లోకల్ పర్చేజెస్లో ఎంత ధర అయినా పెట్టి కొంటున్నారు. పెద్దపెద్ద కన్సర్న్స్, పెద్దపెద్ద డిస్ట్రిబ్యూటర్సునుంచి మందులు కొనేటట్లు గట్టి చర్యలు తీసుకోవాలి. చిల్లరగా మందులు అమ్మేవారిదగ్గర కొంచేవారు 100 రు. ల మందులకు 200 రూ. బిల్లు చేస్తున్నారు. కాబట్టి పిలవటమేకాకుండా, డిస్ట్రిబ్యూటర్స్దగ్గరనుంచి మందులు తీసుకోవాలి. మేము ఎంతోకాలంనుంచి నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాలకు అక్కరకువచ్చేది పోస్టుగ్రాడ్యుయేట్ సెంటర్ కావాలని అంటున్నాము. ప్రభుత్వం దబ్బు లేదని అంటున్నారు. ఈ సంవత్సరం రావలసినది ఈ సంవత్సరం తీసుకోలేదు. ఆ జిలాలనుంచి స్టూడెంట్సు హైదరాబాద్వచ్చి చదువుకోవాలంటే చాలా కష్టంగా వుంది. కాబట్టి అక్కడ వెంటనే పోస్టుగ్రాడ్యుయేట్ సెంటర్ పెట్టి అక్కడ ఎకామడేషన్ పెంచాలని మనవిచేస్తున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ వి. పాలవెల్లి :— అధ్యక్ష, గౌ॥ ఆర్థికకార్యమాత్యులు భగవంతరావుగారు ప్రవేశపెట్టిన అప్రోప్రియేషను బిల్లును హృదయపూర్వకంగా, సంపూర్ణంగా బలపరుస్తున్నాను రాష్ట్ర శ్రేయస్సుకోసం, ప్రగతి సాధించటానికి వివిన్నరంగంలో అభివృద్ధి సాధించడానికి బడ్జెటులో ఈ మొత్తములు చాలా అవసరము. ఇంకా అది చాలా తక్కువ అని అనుకొంటున్నాను. కాని వనరులు పెంపొందింపజేసుకొని, ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఇతోధికమైన కార్యక్రమాలు చేపట్టటానికి చర్యలు తీసుకోవాలని ఆర్థిక మంత్రిగారిని కోరుతున్నాను. తరచుగా ఉద్యోగులలో అవినీతి లంచగొండితనం పెరిగిపోతున్నదని వింటున్నాము. ఈవిధంగా ఒక పొసింగ్ రిమార్క్ చేయడం జరుగుతున్నది. ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడినట్లయితే వారు ఎంత పదవిలో ఉన్నప్పటికీ మన ప్రభుత్వం బాధ్యత తీసుకొని వారిపైన కఠినచర్యలు తీసుకోవటం జరుగుతున్నది. కాని గౌరవసభ్యులు దానిని ఆసరాగా తీసుకొని వ్యక్తిగత ఆవేశకావేశాలను దృష్టిలో పెట్టుకొని దాడిచేయటం మంచికాదు.

Sri Ch. Parasurama Naidu:-Sir, I take objection. He is casting aspersions on the Members of the House. I take strong objection. What is this, Sir?

శ్రీ వి. పాలవెల్లి :— గౌ॥ బాధ్యతగలిగిన మంత్రివైనవారు పత్రలో లేనివ్వడి ఎన్నో ఆరోపణలు చేశారు. వారి దృష్టిలో అలా కనుపించవచ్చును. కాని యీ

సభలో మేము మాకు తెలిసిన యదార్థ విషయాలు చెప్పవలసిన పని ఉంది. సభను వక్రీమార్గాన్ని పట్టించి, యదార్థాన్ని కప్పిపుచ్చి వాక్ చాతుర్యంతో మాటలో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తే అది కాదని చెప్పే అవకాశం మాకు లేదా అని తమరిని అడుగుతున్నాను. మాటిమాటికి జడ్జిమెంట్ జడ్జిమెంట్ అంటున్నారు ఏమిటి ఆ జడ్జిమెంట్ జడ్జిమెంట్‌లో ఏమి చేశారు. ఏమి జరిగింది? అది పూర్తిగా చదవను కూడా లేదా? అది సభవారికి చెప్పనక్కరలేదా? హౌసింగ్ బోర్డులో జరిగిన వ్యవహారం మనం యిక్కడ సంపూర్ణంగా చర్చించాము. తప్పు కూడ ఉన్నారు. 400 యిళ్ళు హౌసింగ్‌బోర్డు వారు అలాట్ చేస్తే ఇళ్ళు రానివారు కోర్టుకు పోతే కోర్టువారు అది పరిశీలన చేసి 18 యిళ్ళ దగ్గర మాత్రమే అక్రమాయభేదాలు వ్యక్తం చేశారు. 400 యిళ్ల అలాట్ చేస్తే -Only with regard to 18 houses they have expressed their opinion otherwise. In what way the present Minister is responsible for it? Simply he is presiding over it. (Interruption from Sri Ch Prasurama Naidu) He has regarded the opinion of the Members because he happened to preside over the meetings. మెజారిటీ సభ్యుల ఓపీనియన్ తిరస్కరించేశారు. అది నేరమా? ఈ రకంగా గౌరవసభ్యులు వ్యక్తిగతమైన ద్వేషాన్ని రాజకీయాన్ని పురస్కరించుకొని ఈ విధంగా హౌస్‌లో చెప్పడం అసందర్భం అని మనవిచేస్తున్నాను.

Sri Ch. Parasurama Naidu :—There was the judgment of the High Court If the member wants to read, let him come and read it.

శ్రీ వి. సత్యనారాయణ :— పాయింట్ ఆఫ్ ఆర్డర్, మెంబర్ ఎక్స్‌ప్రెస్ చేయవచ్చు. వారు చేయవచ్చు, మేము చేయవచ్చు. దానిలో అందరికి ఆ స్వాతంత్ర్యం సమానంగా ఉన్నది. వ్యాఖ్యానం వారు యిక్కడ ఉన్నప్పుడు ఒక రకంగా చేసి అక్కడ ఉన్నప్పుడు ఒకరకంగా చేస్తేనే సమస్య వస్తున్నది. హైకోర్టు దానిమీద ఫైండింగ్ యిచ్చినది. ఆ ఫైండింగ్స్‌కు సభ్యుడు తన విధంగా వ్యాఖ్యానం చేస్తూ ఉన్నారు. హైకోర్టు యొక్క ఫైండింగ్స్‌ను యాజ్‌యిటీజ్‌గా చెప్పవలసిందేగాని ఆయన వ్యాఖ్యానంతో హైకోర్టు ఫైండింగ్స్‌ను వ్యాఖ్యానించడానికి సభ్యుడికి హక్కులేదని తమ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ వి. పాలవెల్లి :—హైకోర్టు ఫైండింగుమీద నేను వ్యాఖ్యానం చేయడం లేదు. నేను యదార్థాన్ని సభవారి ముందు ఉంచమన్నాను తప్పుచెప్పారా రైట్ చెప్పారా అని అనడంలేదు. హైకోర్టుమీద నాకు సంపూర్ణంగా గౌరవం యున్నది

Sri Ch. Parasurama Naidu :—High Court judgment is there and he cannot make a commentary on it.

Mr Deputy Speaker:—(To Sri Ch. Parasurama Naidu) You had your turn. Let him say whatever he likes.

Sri Ch. Parasurama Naidu:—I raise a point of Order, because it is falsehood.

Mr. Deputy Speaker:—No. I have not allowed anybody.

శ్రీ వి. పాలవెల్లి :—ఎవరిమీదనైనా ఆరోపణ చేసేటప్పుడు గౌరవసభ్యుడు తననుతాను ఆత్మపరిశోధన చేసుకోవలసి యున్నది. కృష్ణమూర్తినాయుడుగారు తన్నించలేదే, బి.డి.ఓ.లు కొట్టలేదే? ఆవినీతి, ఆక్రమచర్యలకు పాల్పడలేదే; చిత్తశుద్ధితో నిజాయితీతో, నిష్కర్షగా నిర్మోహమాటగా నిరంతరం ఆహోరాత్రులు కృషిచేస్తున్న మంత్రులలో పేరొక్కనతగినవారు కృష్ణమూర్తినాయుడుగారు ఒకరు. వారిమీద వ్యక్తిగతమైన ద్వేషంమీద వారికి ఉన్న స్థానికమైన అభిప్రాయభేదంవల్ల యిటువంటి ఆరోపణలు చేయడం మంచిపనికాదు. ఆంధ్రపత్రికలో ఉన్నది చదవమని కోరుతున్నాను. అతనిమీద చాల చార్జిలు నేను పెట్టగలను.

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నారులకు నవి నేయకునికి
పరాయణము పరమధర్మ పథములకెల్లన్.

ఇది ఎంత గ్రహిస్తే అంతమంచిది. ఇటువంటిది అనవసరంగా లేవదీయడం మర్యాదకరమైన పనికాదు. సాంప్రదాయకమైన పనికాదు. నేను ఈ సందర్భంలో తాలూకు నివేదిక చేసుకోవలసియున్నది. చోడవరం తాలూకాలో సబ్‌కోర్టు స్థాపించాలని కోరుతున్నాను. రైవాడ, శోణావతి రెండు రిజర్వాయర్‌లు కావాలని కోరుతున్నాను. గ్రామాలలో చావడిపోలు విస్తృతంగా ఏర్పాటుచేయాలని జూనియర్ కాలేజీలలో సెక్షన్స్‌లేక చాలబాధగా యున్నది. ఆడిషనల్‌గా సెక్షన్స్ కావాలని కోరుతున్నాను. విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలు, సర్కార్ జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలకు డెవలప్‌మెంట్ బోర్డు కావాలని చిరకాలంనుంచి కోరుతున్నాము. ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది. అది అమలుజరగలేదు. వెంటనే డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. చోడవరం తాలూకాలో మామిడిపల్లి గ్రామంలో వెటరినరి సబ్‌సెంటర్ కావాలని, దానిని కాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.వి.ఆర్.ఎస్. పద్మనాభరాజు :—అధ్యక్షా, ఆర్థికశాఖమాత్యులు ప్రవేశపెట్టిన ఆప్రొప్రియేషన్ బిల్లును బలపరుస్తూ రెండు విషయాలు ఆర్థికశాఖామాత్యుల దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మనవిచేస్తున్నాను కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీస్, ఖాదీబోర్డు గురించి తీసుకువచ్చిన లోన్స్ విషయంలో చెప్పుతాను. ఆర్థికశాఖామాత్యులు దానిని నోట్ చేసుకుంటారని ఆశిస్తున్నాను. విశాఖపట్టణంజిల్లా లక్కవరపుకోట కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటిని 6సంవత్సరాలై స్థాపించడం జరిగింది ఆ సొసైటీలో నేనుకూడ సభ్యుడిని. షుమారు 50 వేల రూపాయలు షేర్ కాపిటల్ వసూలుచేసి, అఖి 50 వేలు ప్రభుత్వం దగ్గరనుంచి కోఆపరేటివ్ సంస్థల దగ్గరనుంచి లోన్స్ తీసుకువచ్చి వ్యాపారం నడిపారు. వ్యాపారం మొదలై 3 సంవత్సరాలు అయింది. అక్కడ అది దివాళా ఎత్తిపోయింది. బ్యాంక్ అక్కౌంట్ లేక, గోడౌన్ లేక అక్కడ కోఆపరేటివ్ సొసైటి ఛంక్షన్ చేయలేదు వంటి పరిస్థితిలో ఉండి యీ నాటికి రెండు మూడు సంవత్సరాలు అయినప్పటికి దానిమీద ఎంక్వయిరిగాని, రిపోర్టుగాని ఏ ఒక్కటి చేయలేనివంటి పరిస్థితిలో

ప్రభుత్వం యీనాడు యున్నది. ప్రజల తాలూకు డబ్బు, ప్రభుత్వం తాలుకు ఫైనాన్సెస్ యింతవరకు దుర్వినియోగం అవుతున్నాయనేది తమద్వారా మనవి చేస్తున్నాను. ఇది ఆర్థికమంత్రిగారు బాగా ఆలోచించవలసిన విషయం ఖాదీబోర్డు విషయంలో ఉదహరణకు ఒ టి చెపుతాను. దానిని బట్టి రాష్ట్రం మొ తంమీద ఏవిధంగా పరిస్థితి యున్నదో అర్థం చేసుకోండి. అనే లక్ష్మీవరపు కోటలో ఖాదీబోర్డు పేరుతో ఖండసారి షుగర్ ఫాక్టరి అని లక్షల రూపాయలు తీసుకువచ్చారు. ఆక్కడ అగ్గిపెట్టెల ఫాక్టరీ అని 22 వేల రూపాయలు తీసుకువచ్చారు. షుమారు రెండు సంవత్సరాలు అయింది ఆక్కడ అగ్గిపెట్టెల ఫాక్టరీ లేదు. ఖండసారి ఫాక్టరీలేదు. పునాదికూడ లేనటువంటి పరిస్థితులలో ఉన్నది. 3 సొసైటీలకు ఒకే వ్యక్తి అధ్యక్షుడు. అతను మాజీ శాసనసభ్యుడు అతని పేరు చెప్పచలచుకోలేదు. సుమారు 2 లక్షల 20 వేల రూపాయలు గత 4 సంవత్సరాలనుంచి మిస్ అప్రాప్రియేషన్ జరిగిపోయిందనే సంగతి తెలిసిపోయిన తరువాత యిప్పటివరకు కూడ ఆక్కడ ఎంక్వయిరీ చేయలేదు. వీటన్నిటిమీద జిల్లాకలెక్టరుకూడ ఆధిపత్యం యున్నది ప్రధానమంత్రివరకు కూడ కాగితాలుపోతే, ప్రధానమంత్రినుంచి దిగువకువచ్చిన పరిస్థితులలో గత 6 మాసాలనుంచి ఆక్కడ ఉన్న విశాఖపట్టణం జిల్లాకలెక్టరు ఆ కాగితాలు చూసినపాపాన పోలేదు. ఈ విధంగా దానిని ఎంక్వయిరి చేయనందున ప్రభుత్వం తాలూకు డబ్బు ఎంత దుర్వినియోగం అవుతున్నదో తమరే ఆలోచించండి. శాసనసభలోకూర్చుని పంచాయితీరాజ్ రద్దుచేయమని అంటూ ఉంటారు. రేపుశాసనసభనే రద్దుచేయమనేవారుకూడ ఉంటారు. కాని ఏవిధంగా పరిపాలనజరుగుతున్నదిా ప్రభుత్వ పరిపాలనసక్రమంగానడుస్తున్నదాఅనేది ప్రభుత్వందృష్టిలోపెట్టుకొని బాగాఆలోచించాలని ఆర్థికశాఖామాత్యులను కోరుతున్నాను నేను చెప్పిన సొసైటి విషయంలో కలెక్టరు గారు చేయలేకపోయినప్పటికి, ఆక్కడ ఉన్న డిస్ట్రిక్టు ఆఫిషియల్స్ చేయలేకపోయినప్పటికి ప్రజలతాలూకు డబ్బు, ప్రభుత్వం తాలూకు డబ్బు 2 లక్షల రూపాయలు ఉన్నది కాబట్టి యీ సొసైటీని గురించి తప్పనిసరిగా ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను. కాలవలు, చెరువులు మరమ్మతులు నా నియోజకవర్గంలో చాల ఉన్నాయి. నాన్-ఆఫిషియల్స్ మీద ప్రభుత్వానికి నమ్మకంలేదు. గవర్నమెంట్ నుంచి ఒక ఆర్డర్ వస్తే దిగువనఉన్న నాన్-ఆఫిషియల్స్ యింప్లిమెంట్ చేయరని ఒకసాకు ఏర్పడింది. విశాఖపట్టణం జిల్లాలో స్పెషల్ సెక్రటరి, పంచాయితీరాజ్, శివరామ్‌గారు ఒక బిడి ఓ.ను ఒక చోటనుంచి యింకోచోటకు ట్రాన్స్‌ఫర్ చేస్తే ఆక్కడ ఉన్న ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ కలెక్టరు ఆ ఆర్డర్‌కు వ్యతిరేకంగా యింప్లిమెంట్ చేస్తున్నారు. ఈ దేశాన్ని న్యాయంగా పరిపాలించేది ఎవరు ? నాన్-ఆఫిషియల్స్‌ా, లేక ఐ.ఎ ఎస్. ఆఫీసర్స్‌గా ఉన్నటువంటి కలెక్టర్సా ? ఎవరికి చెప్పుకోడానికి దిక్కు-ఉన్నదని తమరిని అడుగుతున్నాము. శాసనసభ్యులు యిక్కడకు వచ్చినప్పుడు మాట్లాడుతాము. మళ్ళీ జనరల్ డిస్కషన్ వచ్చినప్పుడు ఎప్పుడో ఒక ఛాన్స్ యిస్తుండి. మాట్లాడి వెళ్ళిపోతున్నాముగాని దీనిమీద ప్రభుత్వందృష్టి యున్నదా : జనరల్ అడ్మినిస్ట్రేషన్‌లోనే స్పెషల్ సెక్రటరి యిచ్చిన ఆర్డర్ దిగువన ఉన్న కలెక్టర్ యింప్లిమెంట్ చేయనప్పుడు కలెక్టరు ఆర్డర్ చైర్మన్ యింప్లిమెంట్ చేయరేమో, మునిసిపాలిటీలో యింప్లిమెంట్ చేయలేదు. వీళ్ళ పరిపాలన విధానం

బాగాలేదు అనే ధోరణిలో పోతుంచే యీ దేశం ఎప్పుడు ముందుకు వెడుతుందో నాకు విశ్వాసంలేదు. ఈ విషయాలన్నిటిని తమరు బాగా పరిశీలించాలి. ముఖ్యమైనది విశాఖపట్టణం జిల్లాలో శారదానదిమీదకల కొండదగ్గర ఒక ప్రాజెక్టుకట్టాలని పూర్వం నుంచి 7, 8 సంవత్సరాలనుంచి యున్నది. అనేక చీఫ్‌మినిస్టర్స్ ఆక్కడికిపోయి ప్రజలకు మాటయివ్వడం జరుగుతున్నది. తప్పితే యివ్వాళ్టికి ఆ ప్రాజెక్టు కట్టే పరిస్థితులు లేనేలేవు. శారదానదికి కలకొండ దగ్గర కట్టాలని, అడంగల్ దగ్గర కట్టాలని యున్నది. మా వాదన ఏమంటే— కలకొండ దగ్గర కట్టినప్పుడు రెండు తాలూకాలకు ఉపయోగపడుతుందని. ఆర్థికమంత్రిగారు యీ విషయాన్ని ఆలోచించి, కాబినెట్ లెవెల్‌లో ఆలోచనచేసి కట్టాలి. ప్రకాశంపంతులుగారు, సంజీవయ్యగారు సంజీవరెడ్డిగారు చాలమంది చీఫ్‌మినిస్టర్స్ ఆ ప్రాంతంపోయి చూశారు. ప్రజలకు ఆశపెట్టారు. అది ఎకనామికల్ కాదని, కలకొండదగ్గర కట్టే పరిస్థితి లేదని కొంతమంది చెపుతున్నారు. ఈ విషయాన్ని తగువిధంగా పరిశీలనచేసి ఆ ప్రాజెక్టు కట్టేందుకు ప్రయత్నంచేస్తారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు :—అధ్యక్ష, పదిహేనుగురు గౌరవ సభ్యులు యీ ఎప్రోప్రియేషను బిల్లుపై మాట్లాడారు. వారు మాట్లాడిన, ప్రస్తావించిన సమస్యల గూర్చి, వారు చెప్పిన విషయాల గూర్చి చాలా బాగా అవగాహన చేసుకుందామని ప్రయత్నం చేశాను. ఎంత దూరం ప్రయత్నం చేసినా—సభ్యుల దగ్గరనుంచి—ఒక ప్రాథమికమైన సూత్రంపై, తగిన సలహాలు నాకు దొరకలేదు.

శ్రీ వై. వెంకట్రావు :—వారికి దొరకవు. ఎన్ని సూచనలు, వాల్యుబుల్ సజెషన్సు యిచ్చినా వారికి మాత్రం దొరకవు.....

శ్రీ ఎ. భగవంతరావు :—అదేమంచే—సభ్యులలో ఎక్కువ మంది అని చెప్పలేనుగాని, చాలామంది వారియొక్క నీడ్స్‌ను గురించి—వారి కాన్‌స్టిట్యూయెన్సీకి సంబంధించిగాని, రాష్ట్రంలో వున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, నీడ్స్ గురించి చెప్పడం జరిగింది. నేను చెప్పేదేమంచే—ఇప్పుడు మన థింకింగ్ అంతా నీడ్స్‌ను ఎంఫసైజ్ చేయడంలోనే, మన ఎనర్జీస్ కాన్‌సెన్‌ట్రేట్ చేయడం చేత, మనం శాసన సభ్యులుగా చేయవలసిన విద్యుక్త ధర్మాన్ని కొంత మరచిపోవడానికి యిది దోహదం చేస్తున్నదేమోననే భయం నాకు కలుగుతున్నది. అందుచేత, గౌరవ సభ్యులకు నేను వినయపూర్వకంగా చెప్పేదేమంచే—నీడ్స్‌తోబాటుగా రిసోర్‌సెస్ అనే పదాన్ని కూడా కలుపుకుని 'యీ విధంగా రిసోర్‌సెస్ డెవలప్ చేయగలిగినట్లయితే, యీ రకమైన రిసోర్‌సెస్ మనం డెవలప్ చేసుకునే ప్రయత్నం గనుక చేస్తే మన కార్యక్రమాన్ని చక్కగా చేసుకుంటాము' అనే ఆలోచన వారు అందజేస్తారని నేను ఆశించాను. కాని అది జరగలేదు.

శ్రీ వై. వెంకట్రావు :—అది కరెక్టు కాదు. ఇప్పుడు ఎలక్ట్రిసిటీ బోర్డులో లూప్‌హోల్స్ ఎన్ని వున్నాయో చెప్పడం జరిగింది, పిల్‌ఫరేజ్ గురించి చెప్పడం జరిగింది.....

శ్రీ ఎ. భగవంతరావు :—ఇక్కడే కాదు, అసలు, జనరల్‌గా మన దేశంలో థింకింగ్‌లో మార్పు రావాలని చెబుతున్నాను. ప్లానింగ్ విషయంలో—మన ప్లానింగుకు సంబంధించిన కార్యక్రమాలు అమలు జరపడంలో మన థింకింగులో రిసోర్ సెన్‌ను ఆలోచించి, నూతనమైన సలహాలు ఆలోచన చేయకపోతే, యిక ముందు ముందు మనం ఏ డైరెక్షన్ వైపు పోవాలి; మనం అనుకున్న సోషలిజాన్ని స్థాపించుకుని, సమాజంలో మార్పు తీసుకురావడానికి, లేక సోషియో ఎకనమిక్ ట్రాన్స్‌ఫార్మేషనుకు ఉపయోగపడే విధంగా మనం ఆలోచిస్తున్నామా, లేదా? అనేది ఆలోచన నాకు కలుగుతున్నది. నేను వినయపూర్వకంగా మనవిజేసేదేమంటే — ఇకముందు ఎప్పుడు చెప్పినా సరే, నీడ్స్‌ను చెప్పేదానితోబాటుగా రిసోర్‌సెస్ కూడ చెప్పే ప్రయత్నం చేయవలసినదిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎ. వీరప్ప :—అసలు సూచనలు యివ్వలేవనడం సరికాదు. ట్రాన్స్‌పోర్టు డిపార్టమెంటులో—మొత్తం రూట్సు లీజుకు యిస్తే ఆదాయం రాదా? దానికి మనం ఖర్చు పెట్టవలసినది ఏమి వుంది. ఆది రిసోర్స్ క్రిందకు వస్తుందా రాదా? దానిని ఎందుకు పట్టించుకోరు?

శ్రీ ఎ. భగవంతరావు :—దుకాణాలు జరుగుతున్నది; ఎలక్ట్రిసిటీ బోర్డులో లాపెస్ జరుగుతున్నవి, వాటిని ప్లగ్ చేస్తే కొంత డబ్బు వస్తుందన్నారు. అటువంటి సలహాలు యివ్వలేదని కాదు. మా వీరప్పగారు చెప్పారు—ఆర్.టి.సి. బస్‌రూట్స్ లీజుకు యివ్వమని. ఇది మనం చెప్పే సిద్ధాంతానికి విరుద్ధం. నేషనలైజ్ చేయాలనేది ప్రభుత్వ పాలసీ. ఆ నిర్దుష్టమైన, ఖచ్చితమైన అడ్జెక్టివ్‌ను మనం ముందు పెట్టుకుని వెడుతున్నప్పుడు బస్సు రూట్సును లీజుకు యివ్వమని సలహా, అది డబ్బుకు సంబంధించినప్పటికి, అది చేయడానికి వీల్లేదు. సభ్యులందరూ నాతో ఏకీభవిస్తారనుకుంటాను. (ఇంటరప్షను) ఈ నీరాసొసైటీస్ గాని, సారాసొసైటీస్‌గాని వేలంనుంచి తప్పించాలి; కోఆపరేటివ్స్ ద్వారా వాటిని అమలులోకి తీసుకురావాలనే విధానానికి మనం ఇప్పుడు పిల్పు అవుతున్నాం. ఈ సారా పాటలు కూడా—ఆక్షన్ లేకుండా చేస్తే బాగుంటుందనే వాదన దేశం మొత్తంమీద ప్రబలి వున్నది. దీనికి కూడ లైసెన్సు సిస్టమా, కోఆపరేటివ్స్ ద్వారా నిర్వహించడమో చేస్తే బాగుంటుందని యిది సోషలిస్టిక్ అజెక్టివ్‌కు దగ్గరగా వున్నదనే ఆలోచన వున్నప్పుడు తిరిగి వేలం వెయ్యాలనే ధోరణిలోకి వెళ్లడం మన పాలసీకి మంచిది కాదనే మాట చెబుతున్నాము.

ఈ సందర్భంలోనే పన్నులు వెయ్యవద్దనే ఒక పెద్ద సలహా శ్రీకృష్ణగారు చెప్పారు. బహుశా ఆయన రాజకీయమైన ప్రయోజనం కొరకు చెప్పిన సలహాగా కనబడుతున్నది గాని, యిది సిద్ధాంత పూర్వకంగాను, మనం అనుసరించవలసిన విధానాలకు పరిపూర్ణ చలనం కలిగించే సలహాగా మాత్రం లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :—భరించలేని వారిపై వెయ్యవద్దు; భరించే వారిపై తప్పకుండా వెయ్యండి.

శ్రీ యం. నాగిరెడ్డి :—మంత్రిగారు మాకు థియరీ బోధిస్తున్నారా; లేక యీ వనరుల పరిష్కారానికి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదో చెబుతారా?

శ్రీ ఎ. భగవంతరావు :—మీకు తెలుసు—సి.పి.ఐ. సభ్యులు—శ్రీకృష్ణగారు గాని, నాగిరెడ్డిగారు గాని సోషలిజం అంటే వారి ఉద్దేశం ఒక రకంగా వుండవచ్చు; నా పార్టీ యొక్క అబ్జెక్టివ్స్, సోషలిజం అంటే ఏమిటో నేను అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. మా అబ్జెక్టివ్స్‌కు అనుగుణంగా వుండే సోషలిస్టిక్ ట్రాన్స్‌ఫార్మేషను యొక్క విధానాలను అమలు జరపడానికి మేము స్థిర సంకల్పంతో వున్నామని ధైర్యంగా మీకు చెప్పడానికి సంతోషిస్తున్నాను.

అందుచేత, వారు చెప్పిన సలహాలు ఈ సమస్యలకు సొల్యూషన్స్ అనుకోవడం మంచిది కాదని అనుకుంటున్నాను. ప్రాజెక్టులలో చాలా డబ్బు దుబారా అవుతున్నదని చెప్పారు. ప్రభుత్వం విధానం దుబారా చేయడం కాదని, ఎక్కడ దుబారా జరుగుతున్నదని ప్రభుత్వ దృష్టికి వచ్చినా, దానిపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని మనవిజేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ విషయంలో పిల్ ఫరేజ్, బకాయిల విషయం శ్రీకృష్ణగారు చెప్పారు. ఇందులో ఏ విధమైన నష్టం రాకుండా, యీ బకాయిలన్నీ వారికి ఏ విధమైన చనువు చూపకుండా వసూలు చేసేటట్లు మంత్రిగారు చూడబోతున్నారు. ఆ మాట మా మినిస్టర్‌గారికి కూడ చెప్పబోతున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—కోటి ఎనిమిది లక్షలు బాకీ వుంటే, మొన్ననే 22 లక్షలు అని మంత్రిగారు చెప్పారు. మిగిలిన 86 లక్షలు ఏమైనాయి? అని శ్రీకృష్ణగారు ప్రశ్న వేశారు. దానికి చెప్పండి.

శ్రీ ఎ. భగవంతరావు :—వారు ఎంక్వయిరీ చేస్తారు. ఏది నిజం? అనేది. దాని గురించి వెంగళరావుగారు కూడా జవాబు చెప్పిన సంగతి మీకు తెలుసు. అది వెరిఫై చేస్తాం.

శ్రీ జె. వెంగళరావు :—అసలు సంగతి తెలుసుకోకుండా వారు మాట్లాడుతున్నారు. మేము జవాబు చెప్పినది కాకుండా, యింకొకటి వారు చెబుతున్నారు. వారు చెబుతున్న దానికీ దీనికి సంబంధం లేదు. విషయం తెలుసుకుని మాట్లాడడం మంచిది.

శ్రీ వంకా సత్యనారాయణ :—రేపు ప్రొద్దున్న హైకోర్టువారి డైరెక్షన్, తమరు తయారు చేసిన ఎక్కౌంట్ ఆ మొత్తం అంతా కూడా చూడబోతున్నాం.

శ్రీ జె. వెంగళరావు :—మేమూ తయారుగానే వున్నాం.

శ్రీ యం. నాగిరెడ్డి :—ఫైనాన్స్ మినిస్టర్‌గారేమంటారు దానికి?

శ్రీ ఎ. భగవంతరావు :—ఏమైనప్పటికీ, పరిస్థితులను గమనించడం జరుగుతున్నది. ధరలు కొంత పెరిగిన మాట నిజమే.

శ్రీ వి. వెంకటరెడ్డి (నంద్యాల) :—రాయలసీమ జిల్లాలు కరువు ప్రాంతాలు. పది పర్సెంట్ గిట్టుబాటు సూత్రం అక్కడ విఫలమయిపోతోంది? అలాగే యీ చార్జెస్ రేట్లు కూడ అన్యాయంగా వున్నాయి. ఎలక్ట్రిసిటీ బోర్డును రద్దుచేసే ఆలోచన చేసి యీ పరిస్థితి మెరుగుపరుస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు :—ఎలక్ట్రిసిటీ బోర్డును రద్దు చేయడం, రెవిన్యూ బోర్డును రద్దు చేయడం ఈ ప్రస్తావన యిదివరకే వచ్చింది. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడం కూడ అయిపోయింది. అందుచేత, దీనిపై పదిపదే మాట్లాడు కోవడం అనవసరం. సి. వి. కె. రావుగారు—ఆర్మినిస్ట్రేషన్‌లో కంటెండెడ్ సర్వీస్ కావాలి అన్నారు. సివిల్ సర్వీస్ కూడ కమిటెడ్ సర్వీసుగా ఉండాలనే ధోరణి వుంది. కంటెండెడ్ అండ్ కమిటెడ్ సివిల్ సర్వీసుగా ఉండాలి. కమిటెడ్ అంటే ఒక పొలిటికల్ థీరీకి కమిట్ అయి వుండాలని కాదు కాపీ చేస్తున్న పనులలో వున్న విధానాలకు కమిట్ అయిన సివిల్ సర్వీసు కావాలి, కంటెండెడ్ సివిల్ సర్వీసు కావాలి, సర్వీసులో కరప్షను ఉండకూడదు అనే దాంట్లో సందేహం లేదు. ఆ విధంగా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. ఆ విధంగా చేయాలనే ఆలోచన ఉన్నది. ఒబైసీగారూ, విజయలక్ష్మిగారూ—వీరంతా తమ తమ నియోజకవర్గాలకు సంబంధించిన చిన్నచిన్న సమస్యల గురించి చెప్పారు. వాటిని గురించి హూర్తిగా విచారించడానికి ప్రయత్నం చేస్తామనేమాట చెబుతున్నాను. వెంకటరావుగారూ ఆ విధంగానే కొన్ని సలహాలిచ్చారు. అవి కూడా చూస్తాము. మంగతాయారమ్మగారు ప్రజలకూ, భరలకూ సంబంధించిన సూచనలు చేసినందుకు ధన్యవాదాలర్పిస్తున్నాను ఈనాటి ఒక ముఖ్యమైన సంఘటన ఏమంటే—పరశురామనాయుడుగారు అంతకుముందే మాకు ఒక రిజెన్ కాపీ కూడా యిచ్చారు. జడ్జిమెంటు కాపీ కూడా ఇచ్చారు. వారు మా కొలీగ్ అయిన కృష్ణమూర్తినాయుడుగారి మీద అనవసరమైన ఆరోపణలు చేయడం జరిగిందనడంలో సందేహం లేదు. జడ్జిమెంటులో ఒక ఆబ్జర్వేషను ఉన్నది. The Housing Board in its collective capacity is responsible for the allotment of houses. They have taken a particular line of action ... ఆ లైన్ ఆఫ్ యాక్షను రూల్సును ఆబ్జర్వ్ చేయకుండా చేశారు కాబట్టి—బోర్డును ఒక కలెక్టివ్ యూనిట్ అన్నారు. ఆ పర్టిక్యులర్ డ్యూటీ వారు చేసినది న్యాయానికి దూరంగా ఉన్నదని, అందులో నాసఫీషియల్స్ ఒక ప్రత్యేకమైన పాత్ర వహించారని ఆబ్జర్వ్ చేశారనేది నిజమే. ఆది జడ్జిమెంటులో కనబడుతున్నది. It does not reflect on the individual character of an individual Minister. ఆయన మెంబరుగా అప్పటికి తనకున్న అధికారాన్ని వినియోగించుకొని అన్యాయం చేశారని చెప్పడానికి ఆధారాలు ఎక్కడా కూడా లేవు. మొత్తం జడ్జిమెంటు చూచినా అటువంటిదేమీ లేదు. నాకు గుర్తు వున్నంతవరకూ ఈ జడ్జిమెంటు గురించి రెండుసార్లు చర్చించడం జరిగింది. దానిమీద ప్రత్యేకంగా స్పీకరుగారు రూలింగు యివ్వడం జరిగింది. తిరిగి ఆ జడ్జిమెంటులో వున్న ఒక రిఫరెన్సు—కలెక్టివ్‌గా చేసిన యాక్షను, రూల్సుకు భిన్నంగా వుందని చెప్పిన ఆబ్జర్వేషను తీసుకొని ఒక పర్టిక్యులర్ ఇండివిడ్యువల్ మినిస్టరు మీద రిఫ్లెక్టు చేయడం.....

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు :—ఆన్ ఎ పాయింటాఫ్ ఆర్డర్, సర్,

కలెక్టివుగా ముగ్గురు తప్పచేస్తే ముగ్గురూ తప్పు చేసినట్లవుతుందా లేకపోతే ముగ్గురూ కలిసి చేశారు కాబట్టి ఒకరిది తప్పుకాదా? వారి లాజిక్ చూస్తే నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. I am really surprised at this logic,

శ్రీ ఎ. భగవంతరావు :—హౌసింగు బోర్డు చేసిన యాక్షను మంచిది కాదని అబ్జర్వు చేసినమాట నిజమేనని నేనూ చెబుతున్నాను. అది జడ్జిమెంటులోనే ఉన్నది. కానీ ఇండివిడ్యువల్ మినిస్టరుకు యిస్ ది కెపాసిటీ ఆఫ్ హోం మీనిస్టర్—ఆయన మీద పర్సనల్ రఫ్లెక్షను ఉండేటట్లుగా దీనిని ముడిపెట్టి మాట్లాడడం సత్సాంప్రదాయం కాదు. అది లాజికల్‌గా కూడ సరిగాదు, అందులో న్యాయంకూడా లేదు.

Sri Ch. Parasurama Naidu :-'Satsampradayams' have already been set up in the various democratic countries. Recently, the home Secretary in Britain Sir Reginald Maulding has sent up a precedent.

శ్రీ ఎ. భగవంతరావు :—జడ్జిమెంటులో వున్న ఒక అబ్జర్వేషను తీసుకొని ఆ మంత్రిగారు చేశారనేమాట యిప్పుడు వారు చెప్పడం ఏమి సబబు?

Sri Ch. Parasurama Naidu :—I never said that the Minister has done it. It is an individual, Mr. Krishnamurthy, that has done it.

శ్రీ ఎ. భగవంతరావు :—అక్కడ వారు రాజీనామా పెట్టినమాట విజం. అబ్జర్వు చేసిన మాట నిజమనే సంగతి యిప్పుడు మనకు అనవసరం. కానీ యీ ప్రత్యేకమైన విషయంమీద ఏ మంత్రికీ ఎటువంటి సంబంధంలేదనీ, మంత్రిగారిని రాజీనామా పెట్టమనడంగానీ, మంత్రి ఫలానావిధంగా అతని పదవి దుర్వినియోగం చేశాడనీ ఎలిగేషను చేయడంగానీ, నేరారోపణ చేయడం గానీ—ఏమీ ఆధారాలు లేనప్పుడు మంత్రిగారిమీద అవిధంగా వేయడం గౌరవసభ్యులకు మంచిది కాదు.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు :—ఆయన ఫాల్స్ స్టేటుమెంటు చేస్తున్నారు, వారు రుజువు లేదంటున్నారు. The judgment of the High Court is the great piece of evidence.

Sri A. Bhagwanth Rao :—The observation in the judgment is a reflection on the allocation made of the House. అంతేగానీ, యిది ఆయనకు సంబంధించినది కాదు. పరశురామనాయుడుగారివంటి సీనియరు లెజిస్లేటరు సలహాలు యివ్వడం మంచిది కానీ, యీ విధంగా పర్సనల్ ఎటాక్స్ చేయడం మంచిది కాదు.

Sri Ch. Parasurama Naidu :-It is a mis-statement. Mr. Krishnamurthy Naidu has made it. It is clearly mentioned by name.

శ్రీ ఎ. భగవంతరావు :—పద్మనాభరాజుగారు కొన్ని విషయాలు చెప్పారు. వారు ఒక లెటరువ్రాసి ఈ విధంగా జరుగుతోంది అంటే నేను ఎగ్జామిన్ చేయిస్తాను. మిగతా సలహాలు బాగానే ఉన్నాయి. ఒక మాట మాత్రం మనసులో పెట్టుకోవాలని చెబుతూ నేను యీ ఉపన్యాసాన్ని ముగించాలనుకొంటున్నాను. దేశంలో పేదరికం ఎక్కువగా ఉన్నది. పేదలకు సహాయం చేస్తాము. చేయవలసిన అవసరమున్నదనడంలో సందేహం లేదు. ఈ విషయంతో మంత్రులూ. సభ్యులూ అంతా ఒప్పుకున్నారు, అందువల్ల పేదవారి ముఖాన కనబడే చిరునవ్వులో భగవంతుని చూస్తూ పేదవారి భవిష్యత్తుకై ఆలోచించవలసినదిగా నేను గౌరవసభ్యులను కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Deputy Speaker:—The question is:

"The Andhra Pradesh Appropriation (No. 3) Bill be taken into consideration."

The motion was adopted.

Mr. Deputy Speaker:—I shall now put the Clauses to vote.

Clause 2

Mr. Deputy Speaker:—The question is:

"Clause 2 do stand part of the Bill.

The motion was adopted. Clause 2 was added to the Bill.

SCHEDULE

Mr. Deputy Speaker:

"Schedule do stand part of the Bill."

The motion was adopted. Schedule was added to the Bill.

CLAUSE 1. PREAMBLE AND LONG TIME

Mr. Deputy Speaker:—The question is:

"That Clause 1, Preamble and Long Time do stand part of the Bill"

The motion was adopted. Clause 1, Preamble and Long Title were added to the Bill.

Sri A. Bhagvantha Rao:—I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill be passed."

Mr. Deputy Speaker:—Motion moved. (Pause) The question is:

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill be passed."

The motion was adopted.

ANNOUNCEMENT.

re: Time limit for the receipt of amendments.

Mr. Deputy Speaker:—I am to announce to the House that amendments to the Andhra Pradesh Agricultural University (Amendment) Bill, 1972, will be received upto 10 a.m. on 29-7-72.

(The House then adjourned till Half-Past Eight of the Clock on Saturday, the 29th July 1972.)